AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com
www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

AKNR'S Technologies
Software Training with Placement
✆ 9493408587
# 109 1st Floor
Annapurna Block, Adithya Enclave, Ameerpet, Hyderabad.
Mulesoft | Python Fullstack
Power-Bi | SQL DBA
Service Now | SAP FI/CO
Devops/Aws/Azure

aashithanews | akshithateluguday
సోమవారం, సెప్టెంబర్ 01, 2025 | సంపుటి : 15 సంచిక : 294 | పేజీలు : 10+8, వెల: రూ.5.00 | Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : ఎం.దాస్

# కర్త, క్రియ... సారే



కాళేశ్వరం... కమీషన్ల కోసమే కట్టారని, కర్త, క్రియ అంతా కేసీఆరేనని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై చర్చ అసెంబ్లీ అట్టుడికిపోయింది. రూ.1. 47 లక్షల కోట్లు నీటి పాలయ్యాయి.కాళేశ్వరానికి గుండెకాయ లాంటి మేడిగడ్డ కుంగిపోయింది. కృష్ణా, గోదావరి నదులపై దశాబ్దాల క్రితం కట్టిన ప్రాజెక్టులు చెక్కు చెదరకుండా లక్షలాది ఎకరాలకు నీరందిస్తుంటే .. కట్టిన రెండేళ్లకే కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రస్తావించారు. ఘోష్ రిపోర్టును పొలిటికల్ సర్కస్ అనడం సహేతుకం కాదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో డ్యామ్‌కు, బ్యారేజీకి మధ్య తేడా పాటించకుండా ఘోరమైన తప్పిదాలకు పాల్పడ్డారని, దాని పర్యవసానమే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడానికి కారణమని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు.

## కమీషన్ల... కాళేశ్వరం

### కేసీఆర్ చెప్పారు.. హరీష్ కట్టారు
### అట్టుడికిన చర్చ
### రూ.1.47 లక్షల కోట్ల ఖర్చు
### లక్ష ఎకరాలకు కూడా నీరందలే
### సీఎం రేవంత్ రెడ్డి, భట్టి, ఉత్తమ్





హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : కాళేశ్వరం... కమీషన్ల కోసమే కట్టారని, కర్త, క్రియ అంతా కేసీఆరేనని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై చర్చ అసెంబ్లీ అట్టుడికిపోయింది. రూ.1. 47 లక్షల కోట్లు నీటి పాలయ్యాయి.కాళేశ్వరానికి మిగతా 2లో..

## పోటీదారులం కాదు భాగస్వాములం...

### ఎస్‌సీవో వేదికగా మోదీ, జిన్‌పింగ్
### ఎస్‌సీవో సదస్సు వేదికగా ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ భేటీ



చైనా: భారత్, చైనా మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత ముందుకు తీసుకెళ్లే దిశగా ఒక కీలక పరిణామం చోటు చేసుకుంది. షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సదస్సు సందర్భంగా చైనాలోని తియాంజిన్‌లో ఆదివారం భారత ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మధ్య ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఈ భేటీలో ఇరు దేశాల మధ్య నెలకొన్న పలు కీలక అంశాలపై ఫలప్రదమైన చర్చలు జరిగాయి. భారత్, చైనాలు పరస్పరం పోటీదారులు కావని, అభివృద్ధిలో భాగస్వాములని ఇరువురు నేతలు పునరుద్ఘాటించారు. ఇరు దేశాల మధ్య ఉన్న అభిప్రాయ భేదాలు ఎట్టి పరిస్థితుల్లోనూ వివాదాలుగా మారకూడదని వారు బలమైన ఏకాభిప్రాయానికి వచ్చారు. గత ఏడాది (2024) రష్యాలోని కజన్‌లో జరిగిన సమావేశం తర్వాత ద్వైపాక్షిక సంబంధాలలో సాధించిన పురోగతిని మోదీ, జిన్‌పింగ్ ఈ సందర్భంగా మిగతా 2లో..

## యువతే మా బ్రాండ్ అంబాసిడర్లు

### ఎమ్మెల్యేగా పోటీకి 21 ఏళ్లు చాలు..
### 2029లో రాహుల్‌ను ప్రధానిని చేయాలి
### విద్యా, ఆర్థిక, ప్రగతిలో తెలంగాణ బెస్ట్
### కేరళలో సీఎం రేవంత్ రెడ్డి



కేరళ, అక్షిత ప్రతినిధి : దేశంలో ప్రతి ఒక్కరి ఓటు హక్కును, రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు జరుగుతున్న పోరాటంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. 2029లో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని ప్రధానిని చేసేందుకు యువత సంకల్పం మిగతా 2లో..

## పీసీ ఘోష్ నివేదిక ఓ డొల్ల

### అరగంటలో 660 పేజీల నివేదికపై చర్చా
### ఇది రాజకీయ ప్రేరేపితమే
### ప్రశ్నించే గొంతు నొక్కే కుట్ర
### సభ నుంచి బీఆర్ఎస్ వాకౌట్
### ఎమ్మెల్యే హరీశ్ రావు



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమర్పించిన నివేదిక రాజకీయ ప్రేరేపితమని, అదొక డొల్ల రిపోర్ట్ అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్రస్థాయిలో విమర్శించారు. ఈ నివేదిక న్యాయస్థానంలో నిలబడదని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం అసెంబ్లీలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిగతా 2లో..

## చైనాతో స్నేహమా?..

### మోదీ సర్కార్‌పై కాంగ్రెస్ ఫైర్
### టియాంజిన్‌లో ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భేటీ



న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి : ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మధ్య ఆదివారం టియాంజిన్‌లో ద్వైపాక్షిక చర్చలు జరిగిన నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. చైనా పట్ల మోదీ సర్కార్ అనుసరిస్తున్న మెతక వైఖరిని ఎండగడుతూ, దేశ భద్రత విషయంలో రాజీ పడుతున్నారంటూ తీవ్ర ఆరోపణలు చేసింది. చైనా దూకుడుకు మిగతా 2లో..

## బీసీలకు 42 శాతం కోటా

### కేసీఆర్ చట్టాలే అడ్డంకి
### స్థానిక సంస్థల్లో 42 శాతం
### అసెంబ్లీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య తీవ్ర వాగ్వాదం
### సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : తెలంగాణ స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతులకు (బీసీ) 42 శాతం రిజర్వేషన్లు కల్పించే కీలక సవరణ బిల్లులకు రాష్ట్ర అసెంబ్లీ ఆదివారం ఆమోదం లభించింది. తీవ్ర వాదోపవాదాల నడుమ తెలంగాణ మున్సిపాలిటీల (మూడవ సవరణ) బిల్లు-2025, తెలంగాణ మిగతా 2లో..

## ప్రేమ ఉంటే దీక్షకు దిగు

### 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుకై పోరాడాలి
### సీఎం రేవంత్ రెడ్డికి కేసీఆర్ తరహా పట్టుదల ఉండాలి
### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఓ కీలక సవాల్ విసిరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులకు కేంద్రం ఆమోదం పొందేందుకు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరాహార దీక్ష చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం శాసనసభలో పంచాయతీ రాజ్ సవరణ బిల్లుపై జరిగిన చర్చలో కేటీఆర్ మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. "ప్రధానికి ఐదుసార్లు లేఖ రాశానని ముఖ్యమంత్రి మిగతా 2లో..

## ఉక్రెయిన్‌కు చమురు భారత్ నుంచే

### రష్యా నుంచి కొన్న ముడి చమురునే శుద్ధి చేసి సరఫరా
### చమురు సరఫరాలో భారత్ అగ్రస్థానం
### జులైలో 15.5 శాతం ఇంధనం భారత్ నుంచే దిగుమతి



న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి : ఉక్రెయిన్-రష్యా యుద్ధం నేపథ్యంలో భారత్ వైఖరిని అమెరికా నిందిస్తున్న సంగతి తెలిసిందే. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తూ, ఉక్రెయిన్ పై పోరాడేందుకు అవసరమైన డబ్బును ఆ దేశానికి అందిస్తోందని అమెరికా కన్నెర్ర చేస్తోంది. అగ్రరాజ్యం ఇప్పటికే అదనపు సుంకంతో కలిపి భారత్ పై 50 శాతం సుంకాలు విధించింది. ఈ నేపథ్యంలో, అత్యంత ఆసక్తి కరమైన అంశం వెల్లడైంది. భారత్ ఒకవైపు రష్యా నుంచి భారీగా ముడి చమురును కొనుగోలు చేస్తూనే, మరోవైపు అదే చమురును శుద్ధి చేసి యుద్ధంతో సతమతమవుతున్న ఉక్రెయిన్‌కు అతిపెద్ద డీజిల్ మిగతా 2లో..

## వీరులందరిని స్మరించుకుందాం

### హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తాం
### 'మన్ కీ బాత్'లో ఆపరేషన్ పోలోను గుర్తు చేసుకున్న ప్రధాని మోదీ
### ప్రధాని వ్యాఖ్యలపై బండి సంజయ్, కిషన్ రెడ్డిల హర్షం



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : సెప్టెంబర్ 17న హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని ఈసారి అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ తన 'మన్ కీ బాత్' కార్యక్రమంలో చారిత్రక 'ఆపరేషన్ పోలో'ను గుర్తుచేసుకోవడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. నిజాం నిరంకుశ పాలనలో మగ్గిపోయిన హైదరాబాద్ సంస్థానాన్ని ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అతి తక్కువ సమయంలోనే 'ఆపరేషన్ పోలో' ద్వారా భారతదేశంలో మిగతా 2లో..



## మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌కు మంత్రి పదవి?

### ఎమ్మెల్సీగా టీమిండియా మాజీ కెప్టెన్ అజారుద్దీన్
### గవర్నర్ కోటాలో నామినేట్ చేస్తూ తెలంగాణ కేబినెట్ నిర్ణయం
### కేబినెట్‌లో ముస్లింలకు చోటు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ అజారుద్దీన్‌కు రాష్ట్ర రాజకీయాల్లో కీలకమైన అవకాశం దక్కబోతోంది. ఆయన్ను గవర్నర్ కోటాలో శాసనమండలి సభ్యుడిగా (ఎమ్మెల్సీ) నామినేట్ చేస్తూ రాష్ట్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పరిణామంతో, త్వరలో జరగనున్న మిగతా 2లో..

## భద్రాచలం వద్ద గోదారి ఉగ్రరూపం

### 48 అడుగులు దాటిన నీటిమట్టం
### రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేసిన అధికారులు
### కల్యాణ కట్ట వరకు చేరిన వరద నీరు
### జలదిగ్బంధంలో వీఆర్ పురం, కూనవరం, చింతూరు



భద్రాచలం, అక్షిత ప్రతినిధి : భద్రాచలం వద్ద గోదావరి నది ఉగ్ర రూపం దాల్చింది. ఎగువ నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండటంతో నీటిమట్టం వేగంగా పెరుగుతోంది. ఈ ఉదయం 9 గంటల సమయానికి నీటి మట్టం 48 అడుగులు దాటడంతో అధికారులు రెండో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. దీంతో ఏజెన్సీ ప్రాంత ప్రజలు తీవ్ర ఆందోళన మిగతా 2లో..

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY


## వీరులందరిని స్మరించుకుందాం

(మొదటిపేజీ తరువాయి)

విలీనం చేశారని సంజయ్ గుర్తుచేశారు.ఆదివారం ప్రధాని మోదీ 'మన్ కీ బాత్' ప్రసంగం అనంతరం కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' ద్వారా స్పందించారు. "సెప్టెంబర్‌లో వచ్చే హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటాం. ఆపరేషన్ పోలోలో పాలుపంచుకున్న వీరులందరినీ స్మరించుకుందాం" అని బండి సంజయ్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. అంతకుముందు, తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్'లో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. హైదరాబాద్ ప్రజల స్వేచ్ఛ కోసం సర్దార్ పటేల్ నేతృత్వంలో జరిగిన ఆపరేషన్ పోలోను, సాయుధ బలగాల ధైర్యసాహసాలను కొనియాడారు. "1947 ఆగస్టులో దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, హైదరాబాద్ ప్రజలు మాత్రం 1948 సెప్టెంబర్ 17 వరకు వేచి చూడాల్సి వచ్చింది. నిజాం, రజాకార్ల అరాచకాలు రోజురోజుకు పెరిగిపోయాయి. త్రివర్ణ పతాకం ఎగరేయడం, 'వందేమాతరం' పలకడం కూడా ప్రాణాల మీదకు తెచ్చేది. పేదలు, మహిళలు తీవ్ర అణచివేతకు గురయ్యారు," అని ప్రధాని నాటి పరిస్థితులను వివరించారు. పరిస్థితి చేయిదాటిపోతోందని గ్రహించిన సర్దార్ పటేల్, ఈ విషయాన్ని తన చేతుల్లోకి తీసుకుని 'ఆపరేషన్ పోలో'కు రూపకల్పన చేశారని మోదీ తెలిపారు. రికార్డు సమయంలో మన సాయుధ దళాలు హైదరాబాద్‌ను నిజాం చెర నుంచి విడిపించి, భారతదేశంలో విలీనం చేశాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సర్దార్ పటేల్ ప్రసంగానికి సంబంధించిన వాయిస్ రికార్డును కూడా ప్రధాని వినిపించారు. హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర ప్రజలు ఎంతగానో అభినందిస్తున్నారని ప్రధాని మోదీ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. కాగా, సెప్టెంబర్ 17వ తేదీని ఏటా 'హైదరాబాద్ విమోచన దినోత్సవం'గా జరపాలని కేంద్ర ప్రభుత్వం గత ఏడాదే నిర్ణయం తీసుకుని, గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే.

## చైనాతో స్నేహమా?..

(మొదటిపేజీ తరువాయి)

బెదిరింపులకు తలొగ్గడమే భారత కొత్త భద్రతా విధానమా అని సూటిగా ప్రశ్నించింది. కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్ 'ఎక్స్' వేదికగా ప్రభుత్వ విధానాలను తప్పుబట్టారు. 2020 జూన్‌లో గల్వాన్ లోయలో 20 మంది భారత సైనికులు ప్రాణత్యాగం చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ, ఆ త్యాగాలను విస్మరించి చైనాతో రాజీకి ప్రయత్నించడం దారుణమని విమర్శించారు. "చైనా దురాక్రమణను గుర్తించడానికి బదులుగా, ప్రధాని మోదీ వారికి క్లీన్ చిట్ ఇచ్చారు" అని ఆయన ఆరోపించారు. సరిహద్దుల్లో యథాతథ స్థితిని పూర్తిగా పునరుద్ధరించాలని ఆర్మీ చీఫ్ కోరుతున్నప్పటికీ, ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోకుండా చైనాతో సయోధ్యకు మొగ్గుచూపడం వారి దురాక్రమణను చట్టబద్ధం చేయడమేనని అన్నారు.

ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌తో చైనా కుమ్మక్కైన తీరును మన ఆర్మీ డిప్యూటీ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ సింగ్ జూలై 4న స్పష్టంగా వివరించారని జైరాం రమేశ్ గుర్తుచేశారు. "ఈ అపవిత్ర పొత్తుపై స్పందించాల్సింది పోయి, మోదీ ప్రభుత్వం దానిని మౌనంగా అంగీకరించి ఇప్పుడు చైనాకు రాచమర్యాదలు చేస్తోంది" అని ఆయన ఆక్షేపించారు. దేశీయంగా చైనా ఉత్పత్తుల డంపింగ్ విపరీతంగా పెరిగిపోయిందని, దీనివల్ల దేశంలోని చిన్న, మధ్య తరహా పరిశ్రమలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యార్లంగ్ త్సాంగ్పో (బ్రహ్మపుత్ర) నదిపై చైనా నిర్మిస్తున్న భారీ హైడల్ ప్రాజెక్టు వల్ల ఈశాన్య రాష్ట్రాలకు తీవ్ర ముప్పు ఉన్నప్పటికీ, ప్రభుత్వం ఆ విషయంపై ఒక్క మాట కూడా మాట్లాడకపోవడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. కాగా, ఇరు దేశాల మధ్య ఆర్థిక పురోగతి కోసం స్థిరమైన, స్నేహపూర్వక సంబంధాలను నిర్మించుకోవాలని మోదీ, జిన్‌పింగ్ తమ భేటీలో నిర్ణయించుకున్నట్లు అధికారిక వర్గాలు తెలిపాయి.

## ఉక్రెయిన్‌కు చమురు భారత్ నుంచే

(మొదటిపేజీ తరువాయి)

సరఫరాదారుగా నిలిచింది. అమెరికాలోని కొందరు విమర్శిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ఉక్రెయిన్ ఆర్థిక వ్యవస్థకు, సైనిక అవసరాలకు భారత ఇంధనమే కీలకంగా మారింది. ఉక్రెయిన్‌కు చెందిన చమురు మార్కెట్ విశ్లేషణ సంస్థ 'నాఫ్టోరైనోక్' విడుదల చేసిన గణాంకాల ప్రకారం, 2025 జూలై నెలలో ఉక్రెయిన్‌కు అత్యధికంగా డీజిల్ సరఫరా చేసిన దేశంగా భారత్ మొదటి స్థానంలో నిలిచింది. ఆ నెలలో ఉక్రెయిన్ వినియోగించిన మొత్తం డీజిల్‌లో 15.5 శాతం వాటా భారత్‌దే కావడం గమనార్హం. సగటున రోజుకు 2,700 టన్నుల డీజిల్‌ను భారత్ నుంచి ఉక్రెయిన్ దిగుమతి చేసుకుంది. ఈ ఏడాది జనవరి నుంచి జులై వరకు ఉక్రెయిన్‌కు భారత డీజిల్ ఎగుమతులు 10.2 శాతానికి పెరిగాయి. 2024లో ఇదే కాలంలో ఇది కేవలం 1.9 శాతంగా మాత్రమే ఉంది. భారత్ నుంచి శుద్ధి చేసిన ఈ డీజిల్ రొమానియా, తుర్కియే దేశాల ద్వారా ఉక్రెయిన్‌కు చేరుతోంది. యుద్ధం కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న ఉక్రెయిన్ నగరాలు, రవాణా వ్యవస్థ, యుద్ధ క్షేత్రాలు నడవడానికి ఈ ఇంధన సరఫరా అత్యంత కీలకంగా మారింది. భారత్‌తో పాటు స్లొవాకియా, గ్రీస్, తుర్కియే, లిథువేనియా వంటి దేశాలు కూడా ఉక్రెయిన్‌కు ఇంధనాన్ని అందిస్తున్నాయి. అయితే, అమెరికాలోని ట్రంప్ కార్యవర్గానికి చెందిన పీటర్ నవారో వంటి కొందరు, రష్యా నుంచి చమురు కొనడం ద్వారా భారత్ యుద్ధాన్ని పరోక్షంగా ప్రోత్సహిస్తోందని ఆరోపణలు చేస్తున్నారు. కానీ, అదే రష్యా చమురుతో నడుస్తున్న ఉక్రెయిన్ ఆర్థిక వ్యవస్థ వాస్తవ పరిస్థితిని స్పష్టం చేస్తోంది. గతంలో అమెరికా ఆంక్షల వల్ల ఇరాన్, వెనుజువెలా నుంచి చమురు కొనుగోళ్లను నిలిపివేసిన భారత్, ఇప్పుడు రష్యా విషయంలో కూడా అదే పనిచేస్తే తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## యువతే మా బ్రాండ్ అంబాసిడర్లు

(మొదటిపేజీ తరువాయి)

తీసుకోవాలని ఆయన కోరారు. ఆదివారం కేరళలోని అలప్పుజలో కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ నిర్వహించిన 'ఎంపీ మెరిట్ అవార్డ్స్-2025' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసే కనీస వయసును 21 ఏళ్లకు తగ్గించాలని కీలక డిమాండ్ చేశారు. "21 ఏళ్లకే ఐఏఎస్ అధికారులు జిల్లాలను సమర్థంగా పరిపాలిస్తున్నప్పుడు, అదే వయసున్న యువకులు ఎమ్మెల్యేలుగా ఎందుకు పోటీ చేయకూడదు?" అని ప్రశ్నించారు. దీని కోసం రాజ్యాంగ సవరణ చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. గతంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయసును 18 ఏళ్లకు తగ్గించారని గుర్తుచేశారు.2026లో జరగబోయే కేరళ అసెంబ్లీ ఎన్నికలు, 2029లో దేశ భవిష్యత్తును నిర్దేశిస్తాయని రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీకి డబ్బు, అధికారం, మీడియా మద్దతు లేకపోయినా.. ప్రజల మద్దతు పుష్కలంగా ఉందని తెలిపారు. గత లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను తెలంగాణ నుంచి పోటీ చేయమని ఆహ్వానించామని, కానీ వారు కేరళను తమ కర్మభూమిగా ఎంచుకున్నారని చెప్పారు.బీజేపీ యువత రాజ్యాంగ హక్కులను కాలరాస్తోందని, వారి హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతోందని అన్నారు. "దేశంలో మార్పు తీసుకురాగల శక్తి యువతకు ఉంది. యువతే మా బ్రాండ్ అంబాసిడర్లు. వారి భవిష్యత్తు కోసం వారు చేసే పోరాటం కచ్చితంగా విజయం సాధిస్తుంది" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దేశంలో ఓట్ల దొంగతనానికి వ్యతిరేకంగా లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నాయకత్వంలో పెద్ద ఉద్యమం నడుస్తోందని, అందులో అందరూ చేరాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ అభివృద్ధి నమూనా గురించి మాట్లాడుతూ, 'తెలంగాణ రైజింగ్-2047' లక్ష్యంతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. 2035 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. రాష్ట్రంలో కేవలం 55 రోజుల్లో 11,055 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశామని, 100 నియోజకవర్గాల్లో రూ. 200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నామని తెలిపారు. యువతలో నైపుణ్యాలను పెంచేందుకు ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా ఛైర్మన్‌గా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

## ప్రేమ ఉంటే దీక్షకు దిగు

(మొదటిపేజీ తరువాయి)

చెబుతున్నారు. అపాయింట్‌మెంట్లు అడగడం కాదు, చిత్తశుద్ధిని చాటుకోవాలి. నిజంగా బీసీలపై ప్రేమ ఉంటే, రేవంత్ రెడ్డి ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ బిల్లు పాసయ్యే వరకు నిరవధిక నిరాహార దీక్షకు దిగాలి" అని కేటీఆర్ స్పష్టం చేశారు. గతంలో తెలంగాణ సాధన కోసం కేసీఆర్ ఢిల్లీ వెళ్లి, లక్ష్యం నెరవేరే వరకు తిరిగి రానని ప్రకటించిన విషయాన్ని కేటీఆర్ గుర్తుచేశారు. "అదే తరహా పట్టుదలను రేవంత్ రెడ్డి కూడా ప్రదర్శించాలి. బీసీ బిల్లు సాధించే వరకు ఢిల్లీలోనే ఉండాలి" అని అన్నారు. 2004లోనే దేశంలో తొలిసారిగా ప్రత్యేక ఓబీసీ సంక్షేమ మంత్రిత్వ శాఖ కావాలని కేసీఆర్ డిమాండ్ చేశారని తెలిపారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కులగణన, చట్టసభల్లో ఓబీసీ రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో తీర్మానాలు చేసి కేంద్రానికి పంపామని వివరించారు. బీసీ రిజర్వేషన్లపై ఐదుసార్లు మాట మార్చిన కాంగ్రెస్‌ను ప్రజలు ఎలా నమ్ముతారని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీలకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే, పార్లమెంటులో రాజ్యాంగ సవరణ తీసుకురావాలని డిమాండ్ చేశారు. "42 శాతం బీసీ రిజర్వేషన్ల డిమాండ్‌కు మేము పూర్తిగా మద్దతు ఇస్తున్నాం. కానీ చట్టాలు లొసుగులు లేకుండా ఉండాలి. లేదంటే న్యాయ సమీక్షలో అవి నిలబడవు. కేవలం ప్రకటనలు కాదు, నిబద్ధత ముఖ్యం" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# కర్త, క్రియ... సారే

(మొదటిపేజీ తరువాయి)



గుండెకాయ లాంటి మేడిగడ్డ కుంగిపోయింది. కృష్ణా, గోదావరి నదులపై దశాబ్దాల క్రితం కట్టిన ప్రాజెక్టులు చెక్కు చెదరకుండా లక్షలాది ఎకరాలకు నీరందిస్తుంటే .. కట్టిన రెండేళ్లకే కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రస్తావించారు. ఘోష్ రిపోర్టును పొలిటికల్ సర్కస్ అనడం సహేతుకం కాదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో డ్యామ్‌కు, బ్యారేజీకి మధ్య తేడా పాటించకుండా ఘోరమైన తప్పిదాలకు పాల్పడ్డారని, దాని పర్యవసానమే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడానికి కారణమని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై అసెంబ్లీలో జరిగిన చర్చ సందర్భంగా ఆయన ఈ సంచలన విషయాలను వెల్లడించారు. జాతీయ డ్యామ్ భద్రతా అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) ఇచ్చిన నివేదికలోని అంశాలను ఆయన ప్రస్తావించారు. ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన లోపాల వల్ల మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలు గత 20 నెలలుగా పూర్తిగా నిరుపయోగంగా మారాయని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఇది రాష్ట్ర ఖజానాపై తీవ్రమైన ఆర్థిక భారాన్ని మోపిందని తెలిపారు. తెలంగాణ ఏర్పడినప్పుడు రూ.87,449 కోట్లతో ప్రారంభమైన కాళేశ్వరం ప్రాజెక్టు వ్యయం, చివరికి రూ.1.47 లక్షల కోట్లకు చేరిందని విమర్శించారు. ఇంత భారీగా ఖర్చు చేసినప్పటికీ, కనీసం లక్ష ఎకరాలకు కూడా సాగునీరు అందించ లేకపోయారని ఆయన అన్నారు. వాస్తవానికి, వ్యాప్కోస్ నిపుణుల సూచన మేరకు ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును కేవలం రూ.38 వేల కోట్లతో పూర్తిచేసే అవకాశం ఉన్నప్పటికీ, గత ప్రభుత్వం దాన్ని పక్కనపెట్టిందని ఉత్తమ్ గుర్తుచేశారు. 2019 నుంచి 2023 మధ్య కాలంలో కాళేశ్వరం నుంచి కేవలం 162 టీఎంసీల నీటిని మాత్రమే లిఫ్ట్ చేశారని, అంటే సగటున ఏడాదికి 20.2 టీఎంసీలు మాత్రమే వినియోగించారని గణాంకాలతో సహా వివరించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో ఏ రాష్ట్రంలోనూ జరగని విధంగా మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడం ఒక పెను విపత్తు అని మంత్రి అభివర్ణించారు. ఈ దుస్థితికి కారణమైన బీఆర్ఎస్ పార్టీ, ఇప్పుడు ఎన్‌డీఎస్ఏ నివేదికను విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. గతంలో ఇదే బిల్లుకు ఆ పార్టీ మద్దతు తెలిపిందన్న విషయాన్ని ఆయన సభ దృష్టికి తీసుకొచ్చారు. కాళేశ్వరం కట్టుడు...కూలుడు అంతా కేసీఆర్ పనేనని బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు.కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంలా ఉందన్నారు. నేరం జరిగిందని చెప్తున్నా కేసులు ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు.

## బీసీలకు 42 శాతం కోటా

(మొదటిపేజీ తరువాయి)



పంచాయతీరాజ్ (మూడవ సవరణ) బిల్లు-2025లను సభ వాయిస్ ఓటు ద్వారా ఆమోదించింది. ఈ సందర్భంగా అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య మాటల యుద్ధం నడిచింది. అసెంబ్లీ సమావేశాల రెండో రోజున ప్రభుత్వం ఈ రెండు బిల్లులను సభ ముందుకు తెచ్చింది. స్థానిక సంస్థల్లో మొత్తం రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని తొలగించి, బీసీలకు 42 శాతం కోటా కల్పించడమే ఈ బిల్లుల ముఖ్య ఉద్దేశం. చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వమే బీసీ రిజర్వేషన్ల పెంపునకు ప్రధాన అడ్డంకిగా మారిందని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన పంచాయతీరాజ్ చట్టం-2018, మున్సిపాలిటీల చట్టం-2019 వల్లే రిజర్వేషన్లు 50 శాతానికి మించలేని పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. బీసీల సాధికారతకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు.

మరోవైపు బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వ చిత్తశుద్ధిని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వానికి నిజాయతీ లేదని ఆరోపించారు. 42 శాతం రిజర్వేషన్ల కోసం మార్చిలో ఆమోదించిన బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం పొందడానికి ఢిల్లీకి అఖిలపక్షాన్ని ఎందుకు తీసుకెళ్లలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేత కేటీఆర్ మాట్లాడుతూ.. ఈ అంశంపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పార్లమెంటులో ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు. ఈ ఆరోపణలపై సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ.. తమ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల కోసం నిరంతరం కృషి చేస్తోందన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేసి, కులగణన సర్వే నిర్వహించామని తెలిపారు. ఆ నివేదిక ఆధారంగానే మార్చిలో రెండు బిల్లులను ఆమోదించి గవర్నర్‌కు పంపామని, అవి గత ఐదు నెలలుగా రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. ఈలోగా ఆర్డినెన్స్ తీసుకురావాలని ప్రయత్నిస్తే, ప్రతిపక్షం గవర్నర్‌ను ప్రభావితం చేసి అడ్డుకుందని ఆరోపించారు. ప్రధాని మోదీ అపాయింట్‌మెంట్ కోసం ఐదుసార్లు లేఖలు రాసినా స్పందన లేదని, అపాయింట్‌మెంట్ ఇప్పించేందుకు సాయం చేయాలని బీజేపీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్‌ను కోరారు.

బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కచ్చితంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

## మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌కు మంత్రి పదవి?



(మొదటిపేజీ తరువాయి)

మంత్రివర్గ విస్తరణలో అజారుద్దీన్‌కు చోటు కల్పించడం దాదాపు ఖాయమని రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది.

జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి జరగనున్న ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా తానే బరిలో ఉంటానని కొద్ది వారాల క్రితం అజారుద్దీన్ ప్రకటించిన నేపథ్యంలో, తాజా కేబినెట్ నిర్ణయం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. అయితే, పార్టీ నాయకత్వం ఆయన్ను ఒప్పించి ఎమ్మెల్సీ పదవికి అంగీకరింపజేసినట్లు తెలుస్తోంది. కేబినెట్ నిర్ణయంపై అజారుద్దీన్ కూడా స్పందించారు. "గవర్నర్ కోటాలో నన్ను ఎమ్మెల్సీగా నామినేట్ చేయాలని కేబినెట్ నిర్ణయించడం చాలా గౌరవంగా భావిస్తున్నాను. రాష్ట్రానికి చిత్తశుద్ధితో సేవ చేసేందుకు నేను కట్టుబడి ఉన్నాను" అని ఆయన 'ఎక్స్' వేదికగా కాంగ్రెస్ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు.

### ముస్లిం ప్రాతినిధ్యం కోసమేనా?

రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు కావస్తున్నా మంత్రివర్గంలో ముస్లింలకు ప్రాతినిధ్యం కల్పించకపోవడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఎన్నికల్లో మద్దతు పలికిన తమను కాంగ్రెస్ విస్మరించిందని పలు ముస్లిం సంఘాలు అసంతృప్తి వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలో, అజారుద్దీన్‌ను ఎమ్మెల్సీ చేసి, మంత్రి పదవి ఇవ్వడం ద్వారా ఈ లోటును భర్తీ చేయాలని కాంగ్రెస్ అధిష్ఠానం వ్యూహాత్మకంగా అడుగు వేసినట్లు స్పష్టమవుతోంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ముగ్గురు ముస్లిం అభ్యర్థులను నిలబెట్టగా, ఎవరూ గెలవలేదు. అజారుద్దీన్ సైతం జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపినాథ్ చేతిలో 16,337 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు.

అనూహ్యంగా దక్కిన అవకాశం...వాస్తవానికి ఈ ఎమ్మెల్సీ స్థానాల భర్తీ వెనుక పెద్ద న్యాయపోరాటమే నడిచింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం దాసోజు శ్రావణ్, కుర్ర సత్యనారాయణలను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేయగా, అప్పటి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తిరస్కరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రొఫెసర్ కోదండరాం, 'సియాసత్' పత్రిక సంపాదకుడు అమీర్ అలీ ఖాన్‌లను నామినేట్ చేసింది. అయితే, వీరి నియామకాన్ని సవాలు చేస్తూ బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం ఆగస్టు 13న అమెర్ అలీ ఖాన్ నియామకంపై స్టే విధించింది. ఈ అనూహ్య పరిణామంతో ఖాళీ అయిన స్థానంలో ఇప్పుడు అజారుద్దీన్‌ను నామినేట్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కోదండరాం నామినేషన్‌ను యథాతథంగా కొనసాగించింది.

కాంగ్రెస్‌లో చేరిన తర్వాత అజారుద్దీన్ 2009లో ఉత్తరప్రదేశ్‌లోని మొరాదాబాద్ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. 2014లో రాజస్థాన్‌లో పోటీ చేసి ఓడిపోయారు. 2018 నుంచి తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొనసాగుతున్నారు. రాష్ట్ర కేబినెట్‌లో ముఖ్యమంత్రితో కలిపి గరిష్ఠంగా 18 మందికి అవకాశం ఉండగా, ప్రస్తుతం మూడు బెర్తులు ఖాళీగా ఉన్నాయి. వాటిలో ఒకదానిని అజారుద్దీన్‌తో భర్తీ చేయనున్నట్లు సమాచారం.

## పీసీ ఘోష్ నివేదిక ఓ డొల్ల

(మొదటిపేజీ తరువాయి)

660 పేజీల నివేదికపై చర్చించేందుకు కేవలం అరగంట సమయం ఇవ్వడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. "ఇంత పెద్ద నివేదికపై అరగంటలో ఏం మాట్లాడగలం? ప్రజలకు వాస్తవాలు తెలియకుండా చేసే కుట్ర ఇది" అని ఆయన అన్నారు. ఇంత కీలకమైన అంశంపై మాట్లాడేందుకు కనీసం రెండు గంటల సమయం ఇవ్వాలని, ఎలాంటి అంతరాయం కలిగించవద్దని ఆయన డిమాండ్ చేశారు. అవసరమైతే రాబోయే రెండు రోజులు కూడా చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ నిష్పాక్షికంగా సాగలేదని హరీశ్‌రావు ఆరోపించారు. విచారణ కమీషన్ల చట్టంలోని సెక్షన్ 8బి, 8సి ప్రకారం సంబంధిత వ్యక్తులకు నోటీసులు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ, కమిషన్ ఆ నిబంధన పాటించలేదని గుర్తుచేశారు. గతంలో ఇలాంటి సందర్భాల్లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను ప్రస్తావిస్తూ, ఈ నివేదిక చట్టబద్ధంగా చెల్లదని పేర్కొన్నారు. ఇది కేవలం రాజకీయ కుట్రలో భాగమేనని, తమ రాజ్యాంగ హక్కును వినియోగించుకుని ఇప్పటికే ఈ నివేదికను రద్దు చేయాలని కోర్టును ఆశ్రయించినట్లు హరీశ్‌రావు వెల్లడించారు. ఆరోపణలు చేసి, మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడం సరికాదని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు.

ఈ నివేదిక చట్టబద్ధం కాదు

కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమర్పించిన నివేదిక చట్టబద్ధం కాదని, అది కేవలం రాజకీయ కక్ష సాధింపులో భాగమేనని హరీశ్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. విచారణ కమిషన్ల చట్టం, 1952లోని సెక్షన్ 8బీ ప్రకారం తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా, తమ వాదన వినే అవకాశం కల్పించకుండా ఏకపక్షంగా నివేదిక రూపొందించారని ఆయన ఆరోపించారు. ఈ ప్రక్రియ రాజ్యాంగ ఉల్లంఘన కిందకే వస్తుందని, ఈ నివేదిక చెత్త కాగితంతో సమానమని ఆయన అభివర్ణించారు.

విచారణ కమిషన్ తన నివేదికలో ఎవరిపైనైనా ఆరోపణలు చేయాలనుకుంటే, ముందుగా వారికి సెక్షన్ 8బీ కింద నోటీసులు జారీ చేసి, వారి వివరణ తీసుకోవడంతో పాటు, క్రాస్ ఎగ్జామినేషన్ చేసుకునే అవకాశం కల్పించాలన్నది చట్టంలోని కీలక నిబంధన అని హరీశ్ రావు గుర్తుచేశారు. కానీ, జస్టిస్ ఘోష్ కమిటీ ఈ ప్రాథమిక సూత్రాన్ని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు గానీ, తనకు గానీ, విచారణకు పిలిచిన ఇతర నేతలు, అధికారులకు గానీ ఈ నోటీసులు ఇవ్వలేదని, అందువల్ల ఈ విచారణ నిష్పక్షపాతంగా జరగలేదని ఆయన స్పష్టం చేశారు.

## పోటీదారులం కాదు భాగస్వాములం...

(మొదటిపేజీ తరువాయి)



సమీక్షించారు. ఇరు దేశాల మధ్య స్థిరమైన, స్నేహపూర్వక సంబంధాలు కొనసాగడం ఆర్థిక వృద్ధికి, ప్రపంచంలో బహుళ ధ్రువ వ్యవస్థకు ఎంతో ముఖ్యమని వారు అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా, ద్వైపాక్షిక సంబంధాలు నిరంతరం అభివృద్ధి చెందాలంటే సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, ప్రశాంతత అత్యంత కీలకమని ప్రధాని మోదీ నొక్కిచెప్పారు. గత ఏడాది సరిహద్దుల నుంచి ఇరు దేశాల సైన్యాలు విజయవంతంగా వైదొలగడం, అప్పటి నుంచి శాంతియుత వాతావరణం కొనసాగుతుండటంపై నేతలిద్దరూ సంతృప్తి వ్యక్తం చేశారు. సరిహద్దు వివాదానికి సంబంధించి ఇరు దేశాల ప్రజల దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, రాజకీయ కోణంలో న్యాయమైన, సహేతుకమైన, పరస్పర ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొనేందుకు కట్టుబడి ఉన్నామని వారు స్పష్టం చేశారు. ప్రజల మధ్య సంబంధాలను మరింత పెంపొందించుకోవాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ఇందులో భాగంగా, నిలిచిపోయిన ప్రత్యక్ష విమాన సర్వీసులను పునరుద్ధరించడం, వీసా విధానాలను సులభతరం చేయడం వంటి చర్యలు చేపట్టాలని అంగీకరించారు. ఇటీవల కైలాస మానస సరోవర యాత్ర, పర్యాటక వీసాలు తిరిగి ప్రారంభమైన నేపథ్యంలో ఈ నిర్ణయం ప్రాధాన్యత సంతరించుకుంది.

ఆర్థిక, వాణిజ్య సంబంధాలపై కూడా లోతైన చర్చ జరిగింది. ప్రపంచ వాణిజ్యాన్ని స్థిరీకరించడంలో భారత్, చైనా ఆర్థిక వ్యవస్థలు పోషించగల కీలక పాత్రను ఇరువురు నేతలు గుర్తించారు. ద్వైపాక్షిక వాణిజ్యాన్ని, పెట్టుబడులను విస్తరించుకోవడంతో పాటు, వాణిజ్య లోటును తగ్గించే దిశగా రాజకీయ, వ్యూహాత్మక మార్గనిర్దేశంతో ముందుకు సాగాల్సిన అవసరాన్ని వారు ప్రస్తావించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ఒక ముఖ్యమైన విషయాన్ని స్పష్టం చేశారు. "భారత్, చైనా రెండూ వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తిని అనుసరిస్తాయి. మన సంబంధాలను మూడో దేశం కోణంలోంచి చూడకూడదు" అని ఆయన అన్నారు. ఉగ్రవాదం, న్యాయమైన వాణిజ్యం వంటి ప్రాంతీయ, ప్రపంచ సవాళ్లపై బహుళపక్ష వేదికల మీద ఉమ్మడి వైఖరిని అవలంబించాల్సిన ఆవశ్యకత ఉందని నేతలు అభిప్రాయపడ్డారు.

## భద్రాచలం వద్ద గోదారి ఉగ్రరూపం



(మొదటిపేజీ తరువాయి)

చెందుతున్నారు. వరద ప్రభావంతో స్నాన ఘట్టాల ప్రాంతంలోని మెట్లు, విద్యుత్ స్తంభాలు నీట మునిగాయి. పవిత్ర స్నానాలు ఆచరించే కల్యాణ కట్ట వరకు వరద నీరు చేరడంతో ఆ ప్రాంతమంతా జలమయమైంది. ఈ నేపథ్యంలో భక్తులు ఎవరూ నదిలోకి స్నానాలకు వెళ్లవద్దని అధికారులు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. గోదావరి ఉద్ధృతి కారణంగా తూరుబాక వద్ద ప్రధాన రహదారిపైకి వరద నీరు చేరింది. దీంతో దుమ్ముగూడెం, చర్ల, వాజేడు, వెంకటాపురం వంటి నాలుగు మండలాలకు పూర్తిగా రాకపోకలు స్తంభించిపోయాయి. మరోవైపు, గోదావరి వరద పలు ఏజెన్సీ మండలాలను ముంచెత్తింది. వీఆర్ పురం, కూనవరం, చింతూరు మండలాలు బాహ్య ప్రపంచంతో సంబంధాలు కోల్పోయి జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. అధికారులు సహాయక చర్యలను పర్యవేక్షిస్తూ, లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

# పేదలందరికి ఇళ్లు ఇవ్వాలి

**అవినీతి అధికారుల భరతం పట్టండి**

**జాగృతి సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు సూరారపు కృష్ణవేణి**

**నూతనకల్ , అక్షిత న్యూస్ :**



తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామని ఊదరగొట్టిన తెలంగాణ ప్రభుత్వం లబ్ధిదారులకు నిధులు విడుదల చేయకుండా చుక్కలు చూపిస్తున్నదని ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు కట్టిస్తామని చెప్పి ఒక్కొక్క ఇంటికి 5 లక్షల రూపాయలు ఇస్తామని పేదలను ఆశపెట్టిన ప్రభుత్వం లబ్దిదారుల ఎంపిక మొదలు బిల్లుల చెల్లింపు దాకా అవినీతికి ఆలవాలంగా మారిందని తెలంగాణ జాగృతి సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు సూరారపు కృష్ణవేణి ఆరోపించారు. సొంత స్థలమున్న వాళ్లు ఇండ్లు నిర్మించుకుంటే దశల వారిగా నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ అప్పులు తెచ్చుకుని ఇండ్ల నిర్మాణం మొదలు పెట్టినప్పటి నుంచి లబ్ది దారులను ఎన్నో కొర్రీలు పెడుతోంది అని,అధికారులు లబ్ధిదారులు నిర్మాణం మొదలు పెట్టాక నిబంధనలకు అనుగుణంగా లేవంటూ అధికారులు పేదలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వెంటనే ఈ చర్యలు ఆపాలని డిమాండు చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాకలో మొదటి విడతలో లక్ష రూపాయలు ఇవ్వాల్సి ఉండగా లబ్ధి దారులకు ఒక్క రూపాయి మాత్రమే ఖాతాలో జమ చేశారు. అదేమంటే టెక్నికల్ ప్రాబ్లమ్ అంటూ సాగదీస్తున్నారు. ఇలాంటి ఎన్నో సాకులు చెబుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులను ప్రభుత్వం వేధిస్తున్నదిఅని ఆమె ప్రభుత్వ వైఖరిని తప్పు బట్టారు జిల్లా లో ఇందిరమ్మ ఇండ్లు కట్టుకునే వారు లంచాలు ఇవ్వలేక, కాంగ్రెస్ నాయకులను ప్రసన్నం చేసుకోలేక అవస్థ పడుతున్నారు.

పేదప్రజల సొంత ఇంటి కలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైతే తెలంగాణ జాగృతి తరపున ఆందోళన చేస్తాం అని ఆమె హెచ్చరించారు. అధికారుల అవినీతిని, కాంగ్రెస్ నాయకుల దౌర్జన్యాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడతాం. పేదలను ఇబ్బంది పెట్టకుండా వారి ఇంటి నిర్మాణం త్వరితగతిన పూర్తయ్యేందుకు ప్రభుత్వం సహకరించాలి. లేకుంటే నిరసన తప్పదని వెల్లడించారు.ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి వెంటవెంటనే నిధులు విడుదల చేయాలి. అర్హులైన వారందరికీ ఇళ్ళు ఇవ్వాలని, అవినీతి అరికట్టి పేదలకు సొంత ఇంటి కలను నెరవేర్చక పోతే ప్రభుత్వం ప్రజా ఆగ్రహాన్ని చవి చూడాల్సి వస్తుందని కృష్ణ వేణి తీవ్రంగా హెచ్చరించారు

## పలు గణేశుని మండపాలను సందర్శించి, ప్రత్యేక పూజలలో పాల్గొన్న హమీద్ పటేల్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**



వినాయక చవితి నవరాత్రుల పండుగ సందర్భంగా కొండాపూర్ డివిజన్ పరిధిలోనీ పలు కాలనీలలో ఏర్పాటుచేసిన వినాయక మండపాలకు కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ హాజరై, ప్రత్యేక పూజలు చేసి, అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ ఏ బ్లాక్, గచ్చిబౌలి ఓల్డ్ పీజేఆర్ నగర్, రాఘవేంద్ర కాలనీ సీ బ్లాక్, గోల్డెన్ తులిప్ కాలనీలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలకు హాజరై స్థానిక కాలనీవాసులు, పలువురు నాయకులు, భక్తులతో కలసి ఆ విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి ఆశీస్సులను అందుకున్నారు. విఘ్నాలు తొలగించే ఆ విఘ్నేశ్వర స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి కలగాలన్నారు. మీరు కోరుకునే పనులు విజయవంతం కావాలని, మీరు తలపెట్టిన ప్రతి కార్యం ఘనవిజయం సాధించాలని మనస్ఫూర్తిగా ఆ విఘ్నేశ్వరుడుని కోరుకుంటున్నాని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జూపల్లి శ్రీనివాస్ రావు, బాల్ రెడ్డి, విజయలక్ష్మి, విద్యా సాగర్ రెడ్డి ఎస్వియన్ రాజు, బిక్షపతి, పుల్లారెడ్డి, సురేందర్ రెడ్డి, కచ్చావ దీపక్, శివ కుమార్ రాజు, కృష్ణ, గిరిధర్, రాకేష్, విజయ్ శర్మ, శ్రీనివాస్, ప్రకాష్, కార్తీక్, పగిడి శివ, ఈరన్న, హేమంత్, సాయి, బాల, వెంకటేష్, రమణ, విరాట్, మధు, సందీప్, రాజు, జున్ను, సుధీర్, చందు, బాబీ, అస్మిత్, తిరుపతి, బాబు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలపై నేడు ధర్నాలు

**10 నుంచి తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు**

**మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి**

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



స్థానిక సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 1, 2న ఉమ్మడి జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో ధర్నాలు నిర్వహించనున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పట్టణాల్లో ప్రజాప్రతినిధులు లేకపోవడంతో అభివృద్ధి కుంటుపడిందని ప్రధానంగా సమస్యలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో అనేక గ్రామాలలో పట్టణాలలో అధ్యయన యాత్రలు నిర్వహించామని యాత్రలో వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు అధికారులపై ఒత్తిడి తెచ్చేందుకు ధర్నాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రాలలో జరిగే ధర్నాలకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని సూచించారు. పీడిత ప్రజల కోసం నాడు జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించి బిజెపి రాజకీయ ప్రయోజనాలు పొందేందుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు. నాడు జరిగిన పోరాటం వాస్తవాలు ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. దీనికోసం ఈనెల 10 నుంచి 17 వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆనాడు పోరాటంలో పాల్గొన్న పోరాట యోధులను కుటుంబ సభ్యులను సానుభూతిపరులను గుర్తించి వారిని సన్మానించనున్నట్లు చెప్పారు. ఆ పోరాట చరిత్రను ప్రజలకు వివరించి చైతన్యపరిచేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కార్యకర్తలు నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధం కావాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలన్నారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, ఒన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, మండల కార్యదర్శులు రవి నాయక్, వినోద్ నాయక్, జిల్లా కమిటీ సభ్యులు రెవిడాల పరశురాములు, అయూబ్, నాయకులు పాల్వాయి రామ్ రెడ్డి, కరిమున్నిసా, దయానంద్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బక్క శ్రీనివాస్ చారి, రమణా రెడ్డి, లక్ష్మీనారాయణ, రామారావు పాల్గొన్నారు.

## గాయపడిన వాహన దారున్ని హాస్పిటల్‌కు చేర్చిన ఎస్సై



**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఆదివారం ములుగు లాదెళ్ళ మార్గంలో కోతి అడ్డురావడంతో వాహనం మీద నుండి కిందపడి తీవ్ర గాయాలతో రోడ్డుపై పడి ఉన్న వ్యక్తిని గమనించిన దామెర ఎస్సై అశోక్ తక్షణమే స్పందించి స్థానికులతో కలిసి గాయపడి వ్యక్తిని ఎస్.ఐ అంబులెన్సు ఎక్కించి చికిత్స కోసం హాస్పిటల్ కి తరలించడం జరిగింది. ఈ రోడ్డు ప్రమాదంపై ఎస్. ఐ స్పందించిన తీరును స్థానికులు, ఇతర వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు.

## వివిధ కాలనీలలో విఘ్నేశ్వరుని ప్రత్యేక పూజలు..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మియాపూర్ డివిజన్ పరిధిలో ని జనప్రియ నగర్, ఆర్.బి.ఆర్ కాంప్లెక్స్, దీపు అపార్ట్ మెంట్స్, న్యూ కాలనీ లలో కొలువైన గణనాథుని మండపాలను ఆదివారం రోజున సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారు మోహన్ ముదిరాజ్. మండప నిర్వాహకులు అనంతరం వారి పేరున అర్చక బృందం చే ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులను అందించి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాచమల్ల భాస్కర్ గౌడ్, బండారు వినయ్ రాజ్, బండారు మహేందర్ ముదిరాజ్, మన్నే సురేష్, అశోక్, రవి, స్వామి, శ్రీకాంత్, వంశీ , తాండ్ర రాంచందర్ గౌడ్, అత్తేపల్లి రాంప్రభు, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

## మొలుగూరి నరసింహారావు కుటుంబానికి పలువురు ఆర్థిక సాయం



**నడిగూడెం,అక్షిత న్యూస్:**

మండలం రత్నవరం గ్రామానికి చెందిన మొలుగూరి నరసింహారావు కొద్దీ రోజుల క్రితం విద్యుత్ షాక్ తో చనిపోవడం తో ఆయన కుటుంబాన్ని మాజీ సర్పంచ్ వినయ్ వర్ధన్ బాబు సతీమణి రమాదేవి కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షురాలు 5వేలు యరగాని వీరబాబు 2500, రాంబాబు 2 వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మొలుగూరి ఉపేందర్, దాట్ల నాగేశ్వరరావు, కాంపాటి ఉపేందర్, కలకొండ సైదిబాబు, నందిగామ రామారావ్, మొలుగూరి పెద్ద సైదులు, మొలుగూరి చిన్న సైదులు, దున్నమిన్నయ్య, కలకొండ వివేక్ మొలుగూరి క్రాంతి కుమార్ కలకొండ వీరయ్య కలకొండ గురువయ్య కలకొండ బాబు తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

**బోయ రాములు జిల్లా అధ్యక్షులు**

**ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా.**



**చౌటుప్పల్,అక్షిత ప్రతినిధి:**

1 సెప్టెంబర్ 2004 నుండి అమలు చేస్తున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ రాములు అన్నారు.ఆదివారం చౌటుప్పల్ మండల కేంద్రంలో బోయ రాములు మాట్లాడుతూ ఉద్యోగ,ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ తెలంగాణ ఉద్యోగుల జేఏసీ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం 10 గంటలకు కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది. కావున అధిక సంఖ్యలో ఉద్యోగులు ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని అలాగే మధ్యాహ్నం 3 గంటలకు హైదరాబాదులోని ఆర్ టీ సీ కళాభవన్ లో తెలంగాణ ఉద్యోగుల జే ఏ సీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే పాత పెన్షన్ సాధన పోరాట సభకు కూడా హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## "కాంగ్రెస్‌లో సేవాదళ్ కు ఘనమైన చరిత్ర"

**రాహుల్‌ని ప్రధానిని చేయడమే లక్ష్య**

**మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్**

**భువనగిరి, అక్షిత ప్రతినిధి :**



కాంగ్రెస్ పార్టీలో సేవాదళ్ విభాగానికి ఘనమైన చరిత్ర ఉందని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయ్యేంతవరకు సేవాదళ్ నిరంతరం పోరాడుతుందని భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ అన్నారు. ఆలిండియా సేవాదళ్ అధ్యక్షులు లాల్జీ దేశాయ్ , రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆదేశానుసారం సేవాదళ్ జిల్లా అధ్యక్షులు సామల రవీందర్ అధ్వర్యంలో ఆగష్టు మాసం చివరి ఆదివారం సందర్భంగా భువనగిరి మున్సిపల్ పట్టణంలోని సీతానగర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మున్సిపల్ చైర్మన్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ లీడర్ బర్రె జహంగీర్ హాజరై జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ కాంగ్రెస్ అభివృద్ధికి ముందుండి పని చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి వాడలో జెండా ఆవిష్కరణలు కావిస్తూ,హర్ గావ్, హర్ గల్లీ నినాదంతో సేవాదళ్ ముందుకెళుతుందని అదే స్ఫూర్తితో భారత స్వాతంత్రం కోసం బ్రిటిష్ పై పోరాటం చేసి దేశం కోసం ప్రాణాలర్పించిన ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ దేశ సమగ్రత ఐక్యతను కాపాడడానికి ప్రాణాలు అర్పించినారని, అలాంటి కుటుంబంలో పుట్టిన రాహుల్ గాంధీని దేశ ప్రధాని చేయడానికి దేశంలో ఉన్న సేవాదళ్ ముఖ్య ఉద్దేశ్యమని, దేశంలో ఉన్న సేవాదళ్ సభ్యులందరూ కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. ఓటు చోరీకి బీహార్ లో స్పందన చూసి బిజెపి వాళ్లు దాడి చేయడం అమానుషం. కావున మనమందరం కలిసికట్టుగా ఎదుర్కొనే రోజులు ముందు ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన రూ"500లకే గ్యాస్, ఉచిత బస్, ఇందిరమ్మ ఇల్లు, రైతుల రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, పది లక్షల ఆరోగ్య భీమా, ఆరోగ్య అనేక సంక్షేమ పథకాలు గ్రామ గ్రామాన ఇంటింటికి తెలియజేయుటలో ప్రతి సేవాదళ్ కాంగ్రెస్ కార్యకర్త ముందుండి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు సామల రవీందర్, టౌన్ సేవాదాళ్ అధ్యక్షులు ఠాకూర్ ప్రకాష్, మండల బ్లాక్ సేవల అధ్యక్షులు బత్తిని జితేందర, మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కవిత, ఉడుత రమేష్, గోపే శివ, చేగూరి అమరేందర్, సిరిపంగ ప్రశాంత్, కానుగుంట్ల శశి, సాయి, కార్తీక్ వేషాల ఉమాకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## మంచి పనులతోనే గుర్తింపు

**ఉద్యోగుల జీవితాల్లో పదవీ విరమణ సహజం**

**డిఎస్పి రాజశేఖర్ రాజు**

**ఏఎస్ఐ జాఫర్ పదవీ విరమణ**

**మాడుగులపల్లి, అక్షిత న్యూస్ :**



మాడుగులపల్లి మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ జాఫర్ పదవి విరమణ సన్మానోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మిర్యాలగూడ డిఎస్.పి రాజశేఖర్ రాజు ఆదివారం పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు పదవి విరమణ చేయడం సహజమని మన ఉద్యోగ స్థాన నిర్వహణలో సమయంలో మనం చేసిన మంచి పనులే ప్రజల్లో గుర్తింపునిస్తాయని తెలిపారు అదేవిధంగా ఉద్యోగం అనేది బాధ్యతతో నిర్వహించాలని తెలిపారు పోలీస్ శాఖలో దాదాపుగా 37 సంవత్సరాలు పనిచేస్తూ పదవి విరమణ చేస్తున్న ఏఎస్ఐ జాఫర్ ఘనంగా డి.ఎస్.పి సన్మానం చేశారు ఎస్సై కృష్ణయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు అనంతరం మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన అనంతరం కూడా పోలీస్ కుటుంబ సభ్యులేనని ఎలాంటి ఇబ్బందులు సమస్యలు ఉన్న ఎల్లప్పుడూ అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ రూరల్ సీఐ పిఎన్డి ప్రసాద్ ఎస్సై క్రిష్ణయ్య ఎస్సైలు లక్ష్మణ్ శ్రీకాంత్ రెడ్డి వెంకటేశ్వర్లు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## నీలిమా హైట్స్‌లో గణేశ్ చతుర్థి వేడుకలు పాల్గొన్న యలమంచి ఉదయ్ కిరణ్



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

గణేశ్ చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకొని, మియాపూర్ నీలిమా హైట్స్‌లో గణపతి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఈ వేడుకల్లో మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకఅధ్యక్షులు యలమంచి ఉదయ్ కిరణ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు వినోద్ చౌదరి, రమేష్, శరత్, కృష్ణ తదితరులు కూడా ఉదయ్ కిరణ్‌తో కలిసి గణపతి పూజలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ తరపున ఘనంగా ఆహ్వానించిన నిర్వాహకులు, ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించి, శాలువాతో సత్కరించారు.ఈ వేడుకలో గోకినపల్లి రమేష్, అనుముల రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, సీతారాం, సుబ్బ నాయుడు, ఇనుముల స్మరుణ్ నాయుడు, సాంబశివ రావు, రాహుల్ గౌడ్, కృష్ణమూర్తి, జాహ్నవి , వెంకటరెడ్డి, డి. శ్రీనివాస్, అశ్విన్ కుమార్, భాను, శశికుమార్, ప్రదీప్ రావు, తులసి, సింహాచలం, చిన్న, అభిజీత్, బాలూ తదితరులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ఉత్సాహంగా పాల్గొని గణపతి బప్పా మోరియా నినాదాలతో వాతావరణాన్ని ఆధ్యాత్మిక శోభను తెస్తూ వేడుకను కన్నుల పండుగలా నిర్వహించారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

## సంపాదకీయం...

అదొక పక్కా వ్యూహం. ఉన్న లోక్ పాల్, లోకాయుక్తను తుంగలో తొక్కి కొత్త చట్టంపై కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. నాడు ఆయా అంశాలపై పోరు చేసిన బీజేపీ... ప్రస్తుతం ఆయా చట్టాల అమలుకు చిత్తశుద్ధి లేదు. ప్రతి పక్ష పాలిత రాష్ట్రాలపై ఉక్కుపాదం మోపేందుకు ప్లాన్. ఇప్పటికే ప్రధాని, మంత్రులపై అవినీతి ఆరోపణలు వస్తే.. విచారించేందుకు లోక్ పాల్, లోకాయుక్త ఉన్నప్పటికి...ఉన్నట్టుండి కొత్త చట్టం తెరపైకి తెచ్చింది. ప్రధాని, కేంద్రమంత్రులు, ఎంపీలపై వెల్లువెత్తే అవినీతి ఆరోపణలపై విచారణ జరపడానికి వారిని లోక్‌పాల్, లోకాయుక్త చట్టం పరిధిలోకి తీసుకొచ్చారు.

# కొత్త చట్టానికి కొంగొత్త వ్యూహం



అదొక పక్కా వ్యూహం. ఉన్న లోక్ పాల్, లోకాయుక్తను తుంగలో తొక్కి కొత్త చట్టంపై కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. నాడు ఆయా అంశాలపై పోరు చేసిన బీజేపీ... ప్రస్తుతం ఆయా చట్టాల అమలుకు చిత్తశుద్ధి లేదు. ప్రతి పక్ష పాలిత రాష్ట్రాలపై ఉక్కుపాదం మోపేందుకు ప్లాన్. ఇప్పటికే ప్రధాని, మంత్రులపై అవినీతి ఆరోపణలు వస్తే.. విచారించేందుకు లోక్ పాల్, లోకాయుక్త ఉన్నప్పటికి...ఉన్నట్టుండి కొత్త చట్టం తెరపైకి తెచ్చింది. ప్రధాని, కేంద్రమంత్రులు, ఎంపీలపై వెల్లువెత్తే అవినీతి ఆరోపణలపై విచారణ జరపడానికి వారిని లోక్‌పాల్, లోకాయుక్త చట్టం పరిధిలోకి తీసుకొచ్చారు. 2013 డిసెంబర్ 17న రాజ్యసభలో, డిసెంబర్ 18న లోక్‌సభలో ఈ బిల్లు పాసైంది. 2014 జనవరి 1న రాష్ట్రపతి ఆమోదం తర్వాత, 2014 జనవరి 16 నుంచి ఈ చట్టం అమల్లోకి వచ్చింది. ప్రధానిని జవాబుదారీగా చేయడమే లక్ష్యమైతే, లోక్‌పాల్ చట్టాన్ని అమలు చేయవచ్చు. కానీ, ఈ చట్టం గత 11 ఏండ్లుగా అమలు కాలేదు. ఎందుకంటే, పీఎం కేర్స్ ఫండ్, ఎలక్టోరల్ బాండ్లు, రాఫెల్ ఒప్పందం వంటి వాటిపై వచ్చిన ఆరోపణలు లోక్‌పాల్ పరిధిలోకి వస్తాయి. ఈ నేపథ్యంలో ఆగస్టు 20న లోక్‌సభలో ప్రవేశపెట్టిన 130వ రాజ్యాంగ సవరణ బిల్లు బహుశా కొత్త ప్రచారాన్ని తెరపైకి తెచ్చేందుకు, ఒక దారి మళ్లింపు వ్యూహంగా కనిపిస్తున్నది. ప్రధానిని తొలగించే బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడమనేది పతాక శీర్షికలకు ఎక్కేందుకు పన్నిన చాకచక్యమైన వ్యూహం. పైకి కనిపిస్తున్నట్టు కాకుండా లక్ష్యం వేరే ఉంది. కానీ, ఫోకస్ మాత్రం తప్పుదారి పట్టించేలా ఉంది. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఇప్పుడు బీజేపీ సర్కారుకు లక్ష్యంగా మారారు. వీరిపై గతంలో నమోద్కెన ఏద్కెనా పెండింగ్ కేసును తిరగదోడి బలవంతంగా ఈ చట్టాన్ని అమలు చేసే అవకాశం లేకపోలేదు. 30 రోజులపాటు జ్కెలులో ఉంటే ప్రధాని లేదా కేంద్రమంత్రి లేదా ముఖ్యమంత్రిని ఆ పదవి నుంచి తొలగించాలనే నిబంధన వెనుక ఈ వ్యూహమే ఉన్నట్టు అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. ఉపా, మనీ లాండరింగ్ లాంటి చట్టాల కింద నమోద్కెన కేసుల్లో ఈ నిబంధనను ఉపయోగించి కనీసం ఆరు నెలల పాటు ముఖ్యమంత్రికి బెయిల్ రాకుండా నిరాకరించవచ్చు. ఎన్నికలు లేకుండానే 30 రోజుల్లోనే ప్రభుత్వ మార్పును ఇది సులభతరం చేస్తుంది. పైగా ఎలాంటి ఆదేశాలు అవసరం లేకుండానే ఈ ప్రక్రియ జరిగిపోతుంది. ఒకవేళ ఏద్కెనా కేసులో ప్రధాని జ్కెలులో ఉండి 31వ రోజున ఆ పదవి నుంచి తొలగించబడితే, 130వ రాజ్యాంగ సవరణ బిల్లులో పేర్కొన్నట్టు.. ప్రధాని మాత్రమే కాదు, మొత్తం ప్రభుత్వమే కుప్పకూలిపోతుంది. ఇది మానవ విశ్వాసాన్ని అత్యంత అధమ స్థాయికి లాగేయడమే. వాస్తవానికి ప్రతిపక్ష ప్రభుత్వాలను పడగొట్టడమే ఇలాంటి మార్గాల అసలు లక్ష్యం. ఇది దేశంలో ప్రజాస్వామ్యాన్ని మరింతగా క్షీణింపజేస్తుంది. సంచలనం కోసం మాత్రమే ప్రధాని పేరును కూడా ఈ బిల్లులో చేర్చారని చెప్పవచ్చు. ఇలాంటి పలుచన్కెన బిల్లులో ప్రధానిని కూడా చేర్చడం వెనుక ఈ వ్యూహం కాకపోతే ఇంకేం ఉంటుంది? దేశ ప్రధానిని ఒక ఎఫ్ఐఆర్ ఆధారంగా, దర్యాప్తు లేకుండా, న్యాయపరమైన విచారణ చేయకుండా, కోర్టులో దోషిగా నిర్ధారణ కాకుండా పదవి నుంచి తొలగించడం సాధ్యం కాదు. ఒకవేళ తొలగించాల్సి వస్తే, అది అత్యంత దారుణమైన జంగిల్‌రాజ్ అవుతుంది. కేంద్రం లేదా రాష్ట్రాల్లోన్కెనా అత్యున్నత స్థాయి కార్యనిర్వాహక పదవిలో ఉన్న వ్యక్తిని ఇలాంటి సాధారణ మార్గంలో తొలగించడం పార్లమెంటరీ వ్యవస్థను అపహాస్యం చేస్తుంది. ఆరోపణల ఆధారంగా, వాటిని దర్యాప్తు చేయకముందే, న్యాయపరమైన విచారణ జరగకముందే, కోర్టులో దోషిగా తేలకముందే తొలగింపు జరగాలని చెప్పడం విషాదకరం. ఇప్పటికే ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అరవింద్ కేజ్రీవాల్, జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ జ్కెలుపాల్కెన నేపథ్యంలో ఈ రాజ్యాంగ సవరణ బిల్లు అత్యంత ప్రమాదకరమైనదిగా అనిపిస్తున్నది. ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా, ఢిల్లీ మంత్రి సత్యేందర్ జ్కెన్ కూడా గతంలో జ్కెలుపాల్కెన విషయం విదితమే. ఈ నేపథ్యంలోనే ఈ బిల్లు ముఖ్యంగా ప్రతిపక్ష పార్టీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఆ పదవుల నుంచి తొలగించే వ్యూహంగా కనిపిస్తున్నది.

పార్లమెంటరీయేతర మార్గాల ద్వారా ప్రధానిని, ముఖ్యమంత్రిని తొలగించడం గురించి చాలా కాలంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. లోక్‌పాల్‌పై అన్నాహజారే చేసిన ఉద్యమాన్ని బీజేపీ-ఆప్ నాడు అవినీతికి వ్యతిరేకంగానే నిర్వహించాయి. పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని నీరుగారుస్తూ పార్లమెంటరీయేతర మార్గాల్లో ప్రధానిని తొలగించాలన్న లక్ష్యంతోనే వారు ఉద్యమించారు. కాంగ్రెస్ సర్కారు లోక్‌పాల్‌ను చట్టంగా చేసింది. కానీ, లోక్‌పాల్ కోసం ఉద్యమం చేసిన బీజేపీ దాన్ని మూలన పడేసింది. మరోసారి పార్లమెంటరీ యేతర మార్గాల్లో ప్రధాని, ముఖ్యమంత్రిని తొలగించాలనే లక్ష్యంతో ఇప్పుడు 130వ రాజ్యాంగ సవరణ బిల్లు చుట్టూ మరో ప్రచారం చేస్తున్నారు.

ఇది ఆందోళన కలిగించే ధోరణి. దేశంలో దశాబ్దాలుగా ఎంతో కష్టపడి కాపాడుకుంటూ వస్తున్న పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను ధ్వంసం చేసే సామర్థ్యం ఈ బిల్లుకు ఉంది. గతంలో లోక్‌పాల్ ఉద్యమం కూడా ఇదే రకమైన లక్ష్యంతో జరిగింది. ఇప్పుడు మోదీ ప్రభుత్వం తీసుకొస్తున్న 130వ రాజ్యాంగ సవరణ బిల్లు ఈ లక్ష్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ఉద్దేశించినట్టు కనిపిస్తున్నది. నిజాయితీగా చెప్పాలంటే, దేశంలో ఏ పోలీస్ స్టేషన్‌లోన్కెనా ప్రధానిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి, ఆయనను అరెస్టు చేసి 30 రోజులపాటు జ్కెలులో ఉంచడం సాధ్యపడుతుందా? మన దేశంలో బ్రిటిష్ మోడల్ పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అమల్లో ఉన్నది. ఈ విధానం ప్రకారం కేంద్రంలో ప్రధాని, రాష్ట్రంలో ముఖ్యమంత్రి సభల్లో విశ్వాసాన్ని కలిగి ఉన్నంతకాలం వారు అధికారంలో ఉంటారు. వారిని ఆ పదవి నుంచి తొలగించాలంటే.. వానాకాలం లేదా శీతాకాల సమావేశాల్లో అవిశ్వాస తీర్మానాన్ని సభ ఆమోదించాల్సి ఉంటుంది. లేదా బడ్జెట్ సమావేశాల్లో ఆర్థిక బిల్లు, ఏద్కెనా ద్రవ్య బిల్లు సభలో వీగిపోయేలా చేయాలి. ఇది చట్టబద్ధమైన మార్గం. జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)కి పంపిన ఈ బిల్లు ప్రధాని లేదా కేంద్ర మంత్రిని, రాష్ట్ర ముఖ్యమంత్రి లేదా మంత్రిని తొలగించేందుకు ఉద్దేశించినది. ఒకవేళ బెయిల్ లభించకపోతే 31వ రోజున ఆటోమేటిక్‌గా వారు తమ పదవుల నుంచి తొలగించబడతారు. అందుకోసం రాజ్యాంగంలోని ఆర్టికల్ 75 (కేంద్ర మంత్రి కోసం), 164 (రాష్ట్ర ముఖ్యమంత్రి లేదా మంత్రి కోసం), 239ఏఏ (కేంద్రపాలిత ప్రాంతం ప్రతినిధి కోసం) ఆర్టికల్స్‌ను సవరించాల్సి ఉంటుంది. దోషిగా నిర్ధారణ అయ్యేంత వరకు నిర్దోషిగానే భావించాలనేది న్యాయశాస్త్రంలో మూల సూత్రం. అయితే, ఈ బిల్లు ఈ సూత్రాన్ని నీరు గారుస్తున్నది. అంతేకాదు, తాను నిర్దోషి కాదని నిరూపించుకోవాల్సిన బాధ్యత కూడా విచారణ ఎదుర్కొనేవారిపైనే ఉంటుంది. ఆ నిరూపణ కూడా సందేహాలకు అతీతంగా ఉండాలి. సుదీర్ఘకాల నిర్బంధ కాలానికి ఇలా చట్టపరమైన ఆమోదం ఇవ్వడం సహజ న్యాయ సూత్రాలకు వ్యతిరేకం. విచారణకు ముందు నిర్బంధం ఒక రకమైన శిక్షగా భావిస్తే అది నిర్దోషి, నేరస్థుడికి మధ్య ఉన్న సన్నని గీతను చెరిపివేస్తుంది. ఉపా, మనీ లాండరింగ్ లాంటి భయంకరమైన చట్టాల ద్వారా నిర్బంధ కాలాన్ని పొడిగించడమే లక్ష్యంగా కనిపిస్తున్నది. ఈ చట్టాలను ఉపయోగించి నిర్బంధ కాలాన్ని పొడిగించవచ్చు, పదవి నుంచి తొలగించడానికి ఆధారంగానూ ఉపయోగించుకోవచ్చు. ఇటువంటి చర్యలు, వ్యూహాలు దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్య పునాదులను శాశ్వతంగా దెబ్బతీసేందుకు మాస్టర్ ప్లాన్‌గా చెప్పొచ్చు.

## శేష జీవితం ప్రజాసేవకు అంకితం చేయాలి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడలోని శ్రీమన్నారాయణ ఫంక్షన్ హాల్ నందు బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సర్నాల వెంకన్న యాదవ్ ఉద్యోగ విరమణ సన్మానోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాజ్యసభ సభ్యులు బడుగు లింగయ్యలి యాదవ్, మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు, నోముల భగత్ కుమార్‌లి , రాష్ట్ర గొర్రెలు మేకల పెంపకం దారుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు లు మాట్లాడుతూ 29 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తిలో ఉండి ఎంతోమంది విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్ది వారి ఉన్నతి కోసం కృషిచేసిన వెంకన్న యాదవ్ ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేస్తూ.. సమాజంలో ఉన్న అసమానతలు తొలగించడానికి పీడిత ప్రజల పక్షాన పోరాడుతూ ఉండాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు జూలకంటి రంగారెడ్డి, తిప్పన విజయసింహారెడ్డి, యాదవ ఉద్యోగుల సంఘం మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు గుడిపాటి కోటయ్యలి మిర్యాలగూడ పట్టణ యాదవ సంఘం అధ్యక్షులు కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్ గంగుల బిక్షం, పిఆర్ టీయూ త్రిపురారం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పులిపాటి సత్యనారాయణ, కొదమగుండ్ల రామ నరసయ్య, యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అర్వ అశోక్, నల్గొండ జిల్లా యాదవ సంఘం సాంస్కృతిక కార్యదర్శి దారం మల్లేష్ యాదవ్, పిఆర్ టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల జానారెడ్డి, మండల విద్యాధికారులు రవి నాయక్, లక్ష్మణ్ నాయక్, బాలాజీ, బాలు, వెంకన్న, వరలక్ష్మి, యాదవ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొబ్బల గోపాలకృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు చీర పంకజ్ యాదవ్ ,జవాజి వెంకటేశం, పిసిసి రాష్ట్ర కార్యదర్శి పగిడి రామలింగయ్య, బిసి జె సి నాయకులు మారం శ్రీనివాస్, గిరిజన ఉద్యోగుల సంఘం మాలోతు దశరథ, కృష్ణ కాంత్ ప్రధానోపాధ్యాయులు ధర్మానాయక్, సైదిరెడ్డి, యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల ఏడుకొండలు రాష్ట్ర బాధ్యులు సోమనబోయిన సుధాకర్ బి సి టి యు జిల్లా అధ్యక్షులు పొదిలి బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రాపోలు పరమేష్ , మండలి రవికుమార్, డొంకడోకుల వెంకటేశ్వర్లు, మెండె వెంకట్, చల్లా రవికుమార్, విష్ణు కుమార్, మందుల అశోక్ కుమార్, ధీరావత్ కిషోర్ నాయక్ కట్టెబోయిన సైదులు, నడ్డి బాలరాజు, మన్నెం వెంకటేశ్వర్లు, బెల్లి నాగరాజు, జంగాలక్షణ్, ఉస్మాన్, శ్రీను, నరేందర్, వెంకట్, జానపాటి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుని కృప గ్రామ ప్రజలపై ఉండాలి

### కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సాయికుమార్ గౌడ్

**రామన్నపేట అక్షిత ప్రతినిధి:**



విఘ్నేశ్వరుని కృప గ్రామ ప్రజలపై ఉండాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సాయికుమార్ గౌడ్ కోరారు. మండలంలోని బోగారం గ్రామంలో ప్రతిష్ఠించిన గణపతి విగ్రహ మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో యువజన సంఘాలు నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పలు వినాయక మండపాలకు పలు రకాలుగా చేయూత అందించారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### పెండింగ్ క్లైములన్నీ పూర్తి చేయాలి

**భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వంగూరి రాములు**

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**




భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు చేసే ఉద్యమాలను కార్మికులు సంఘాటీతంగా కలిసి రావాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వంగూరి రాములు పిలుపునిచ్చారు. స్థానిక ఎం.జి గార్డెన్ లో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం రామన్నపేట మండల పదకొండవ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుకు కేటాయించిన 6వేల కోట్ల రూపాయలను వెంటనే వెల్ఫేర్ బోర్డు కు జమ చేయాలని, 11 రకాల సంక్షేమ ఫలాలను కార్మికులకు సక్రమంగా అందించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు రావాల్సిన ప్రమాద బీమా లను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పచెబుతున్నారని దీని మూలంగా ప్రైవేటు దళారీలను పెంచి పోషించడం జరుగుతుందని అన్నారు. సి.ఎస్.సి అనే హెల్త్ కంపెనీకి ఆరోగ్య పరీక్షల బాధ్యత చేపట్టడంతో నాస్తిరకంగా కనీసం ఎలాంటి నిబంధన వలి ముళ్ళు చేయకుండా ఇష్టారీతిగా టెస్టులు నిర్వహిస్తున్నారని దీని పేరుతో ఒక్కరికి 3300 కంపెనీకి వృధాగా పోతున్నామని దీనికోసం కేంద్ర ప్రభుత్వం 464 కోట్ల రూపాయల్ని కేటాయించిందని అన్నారు. సంక్షేమ బోర్డులో గుర్తింపు కార్డును ప్రతి ఒక్క కార్మికుడికి పిల్లల చదువుకు స్కాలర్షిప్లు అందజేసి ఉపాధి భద్రత కల్పించాలని అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు అడ్డాలు ఏర్పాటు చేసి కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని, మహిళా కార్మికుల పై జరిగే లైంగిక వేధింపులు అరికట్టాలని కనీస కూలీకి కనీస వేతనం కల్పించాలని వెల్ఫేర్ బోర్డులో దరఖాస్తు చేసుకున్న 15 రోజుల్లో గుర్తింపు కార్డులు అందించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ చట్టాలకు వ్యతిరేకంగా కార్మికులు సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

**రామన్న పేట ఏఎల్ఓ కార్యాలయంలో పెండింగ్లో ఉన్న క్లైమ్లను వెంటనే పూర్తి చేయాలి: సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం**

రామన్నపేట లేబర్ కార్యాలయంలో గత కొంత కాలంగా పెండింగ్ లో ఉన్న క్లైమేలను వెంటనే పూర్తి చేయాలని, రెన్యువల్ కానీ వందలాది లేబర్ కార్డులను 15 రోజుల్లోగా వెంటనే పూర్తి చేసి ఇవ్వాలని, నూతన కార్మికులకు కార్డులు అందించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గొరిగే సోములు,సీఐటీయూ జిల్లా కమిటి సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం,మాజీ జిల్లా అధ్యక్షుడు రాదారపు మల్లేష్,రాష్ట్ర కమిటి సభ్యురాలు కోట సంధ్యా రాణి, గౌరవాధ్యక్షులు కందుల హనుమంతు, మండల అధ్యక్ష, కార్యదర్శులు వంగాల మారయ్య, జుంపాల రమేష్, మండల నాయకులు గాదెకృష్ణ,బొడ్డు ప్రసాద్, నూనె అంజయ్య, కక్కిరేణి రాము, గొరిగే మల్లేష్, బూడిద ముత్యాలు తదితరులు పాల్గొన్నారు




## స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా సరస్వతి పూజ



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం పట్టణంలోని బ్యాంకు కాలనీ నందు 55వ డివిజన్ కార్పొరేటర్ మోతరపు శ్రావణి సుధాకర్ ఆధ్వర్యంలోని సిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఆదివారం స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ఆధ్వర్యంలో సరస్వతి పూజ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించటం జరిగింది. ఈ పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్మార్ట్ కిడ్జ్ కరెస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య పాల్గొన్నారు. 200 చిన్నారులకి సరస్వతి పూజ సామగ్రి పుస్తకాలు పెన్నులు సరస్వతి దేవి ప్రతిమ అందించారు. చిన్నారులందరికీ సరస్వతి దేవి అనుగ్రహం ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మోతరపు సుధాకర్ భాస్కర్ రావు వేగినాటి మధు నవీన్ ప్రసాద్ నరేష్ తదితర ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు పెద్ద ఎత్తున పూజలో పాల్గొన్నారు.

## మిక్కీ జిహెచ్ఎంసి అధ్యక్షులుగా జానోళ్ళ అనిల్ కుమార్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**





మాదిగ ఇంటిగ్రేటెడ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ రాష్ట్ర కమిటీ సమావేశం లో గ్రేటర్ హైదరాబాద్ కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర కోశాధికారి వి.సత్యేంద్ర కుమార్ నాయకత్వంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులుగా జానోళ్ళ అనిల్ కుమార్, ఉపాధ్యక్షులుగా ఒగ్గు నాగేష్ , గుమ్మడి సతీష్, ప్రధాన కార్యదర్శిగా మామిడి ప్రభుదాస్ , సంయుక్త కార్యదర్శులుగా పీటర్ అనిల్ అడ్వకేట్, కోశాధికారులుగా మల్లికార్జున్, రాజేష్, సలహాదారులుగా వాణి, శాఖ సరళ కార్యవర్గ సభ్యులుగా మాధవి, లావణ్య, సునీత జాన్, మహేష్ లను ఎన్నుకోవడం జరిగింది.



గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ తమకు ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తామని అవకాశం ఇచ్చిన మిక్కీ రాష్ట్ర అధ్యక్షులు సుంచు రాజ్ కుమార్, ప్రధాన కారదర్శి నర్సింహా, కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

# 18 ఏళ్లకే మెరుపు సెంచరీ..

### విధ్వంసక ఆటతో చరిత్ర సృష్టించారిలా..!

**న్యూఢిల్లీ:** పొట్టి క్రికెట్‌లో దంచికొట్టుడే మంత్రగా ఆడుతున్నారు ఈతరం బ్యాటర్లు. ఐపీఎల్ నుంచి కరీబియన్ ప్రీమియర్ లీగ్ వరకూ తమ విధ్వంసక ఆటతో శతకాలు బాదేస్తూ ఫ్యాన్స్‌కు పూనకాలు తెప్పిస్తున్నారు హిట్టర్లు. ఇంగ్లండ్ గడ్డ మీద జరుగుతున్న 'ది హండ్రెడ్ లీగ్'లోనూ సెంచరీల పర్వం లిఖిస్తున్నారు కొందరు. పురుషులకు దీటుగా ఆకాశమే హద్దుగా ఆడుతున్న మహిళా బ్యాటర్లు మూడంకెల స్కోర్‌తో రెచ్చిపోతున్నారు.



వంద బంతుల ఈ లీగ్‌లో 'మేమూ రికార్డులు బ్రేక్ చేయగలం' అని చాటుతూ సెంచరీతో చరిత్ర సృష్టించారు ఈ ఇద్దరు. ఒకరు ఇంగ్లండ్ స్టార్ టమ్మీ బ్యూమంట్ కాగా.. మరొకరు ఆ దేశానికే చెందిన 18 ఏళ్ల డవినా పెర్రిన్. ఈ లీగ్ చరిత్రలో టాప్ -5 వేగవంతమైన శతకం బాదిన బ్యాటర్ల జాబితాలో ఈ ఇద్దరూ చోటు దక్కించుకోవడం విశేషం.

ఈమధ్యే పాపులర్ అవుతున్న ది హండ్రెడ్ లీగ్‌లో సెంచరీల మోత మోగిస్తున్నారు బ్యాటర్లు. ఇంగ్లండ్ పరిమిత ఓవర్ల కెప్టెన్ హ్యారీ బ్రూక్ నార్తర్న్ సూపర్ చార్జర్స్ తరఫున 41 బంతుల్లోనే వంద కొట్టి రికార్డు నెలకొల్పగా.. డవీనా పెర్రిన్ బౌలర్లను ఊచకోత కోస్తూ శతకంతో చెలరేగింది. నార్తర్న్ సూపర్‌చార్జర్స్‌కు ఆడుతున్న ఈ యువ బ్యాటర్ ఎలిమినేటర్ పోరుతో సివంగిలా పంజా విసిరి 42 బంతుల్లోనే సెంచరీకి చేరువైంది. తద్వారా మహిళల ది హండ్రెడ్ లీగ్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ నమోదు చేసిందీ డేరింగ్ హిట్టర్.

పెర్రిన్ కంటే ముందు టమ్మీ బ్యూమంట్ ఈ లీగ్‌లో వంద కొట్టింది. రెండేళ్ల క్రితం 'ది వెల్ష్ ఫైర్' జట్టు తరఫున ఈ రైట్ హ్యాండర్ 52 బంతుల్లో శతక గర్జన చేసి.. తొలి సెంచూరియన్‌గా రికార్డు పుస్తకాల్లో చేరింది. కానీ.. ఐదో సీజన్‌లో పెర్రిన్ ఆమె రికార్డును బద్ధలు కొడుతూ వేగవంతమైన శతకంతో సరికొత్త చరిత్ర లిఖించింది. ఇప్పటివరకైతే మహిళల ది హండ్రెడ్ లీగ్‌లో సెంచరీ బాదింది ఈ ఇద్దరు మాత్రమే.

### టాప్ -5 సెంచరీలు..!

పురుషుల, మహిళల ది హండ్రెడ్ లీగ్ చరిత్రలో ఫాస్టెస్ట్ సెంచరీ కొట్టింది ఎవరంటే..హ్యారీ బ్రూక్ (నార్తర్న్ సూపర్‌ఛార్జర్స్)- 41 బంతుల్లో, డవీనా పెర్రిన్ (నార్తర్న్ సూపర్‌ఛార్జర్స్) - 42 బంతుల్లో, విల్ జాక్స్(ఓవల్ ఇన్విసిబుల్స్) - 47 బంతుల్లో, విల్ స్మీడ్ (బర్మింగ్‌హమ్ ఫీనిక్స్) -49 బంతుల్లో, టమ్మీ బ్యూమంట్(ది వెల్ష్ ఫైర్)- 52 బంతుల్లో వంద కొట్టేశారు.

# 12 బంతుల్లో 11 సిక్సర్లు..

### ఆకాశమే హద్దుగా రెచ్చిపోయిన చిచ్చరపిడుగు..!



**న్యూఢిల్లీ:** ఫార్మాట్ ఏదైనా యువ క్రికెటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగుతూ ప్రకంపనలు సృష్టిస్తున్నారు. బౌలర్లను వణికిస్తూ సిక్సర్ల మోతతో విరుచుకుపడూ ఒంటిచేత్తో మ్యాచ్ స్వరూపాన్నే మార్చేస్తున్నారు. తాజాగా కేరళ క్రికెట్ లీగ్‌లో సల్మాన్ నిజార్ తనదైన విధ్వంసక బ్యాటింగ్‌తో ఔరా అనిపించాడు. ఎదుర్కొన్న 12 బంతుల్లో 11 సిక్సర్లు బాదేశాడు. కాలికట్ గ్లోబ్‌స్టార్స్ కెప్టెన్ అయిన సల్మాన్ తమ జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. ఊచకోతను తలపించిన అతడి బ్యాటింగ్ వీడియో నెట్టింట వైరలవుతోంది.

కాలికట్ గ్లోబ్ స్టార్స్ సారథి అయిన సల్మాన్ నిజార్ శనివారం కెరీర్లోనే అత్యుత్తమ ఇన్నింగ్స్ ఆడాడు. అదానీ త్రివేండ్రం రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఓటమి అంచున నిలిచిన జట్టును గెలిపించాడు. 14వ ఓవర్లో అతడు క్రీజులోకి వచ్చే సరికి కాలికట్ టీమ్ స్కోర్.. 76/4. కీలక వికెట్లు పడిన వేళ సల్మాన్ టాప్ గేర్ ఆటతో చెలరేగాడు. డెత్ ఓవర్లో వీరంగం సృష్టించిన అతడు.. 12 బంతుల్లో 11 సిక్సర్లు బాదాడు.

ఐపీఎల్ పేసర్ బసిల్ థంపి వేసిన 19వ ఓవర్లో అతడు వరుసగా ఐదు బంతుల్ని స్టాండ్‌లోకి పంపాడు. ఇన్నింగ్స్ చివరి ఓవర్లో ఆరు బంతుల్ని సిక్సర్లుగా మలిచిన అతడు.. ఒక నో బాల్, ఒక వైడ్‌తో కలిపి 40 రన్స్ పిండుకున్నాడు. అతడి అసాధారణమైన బ్యాటింగ్‌తో కాలికట్ గ్లోబ్‌స్టర్స్ నిర్ణీత ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 186 రన్స్ చేసింది. అనంతరం బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి తక్కువ స్కోర్‌కే ప్రత్యర్థిని నిలువరించారు. అదానీ జట్టు బౌలర్లపై ఉప్పెనలా విరుచుకుపడిన సల్మాన్ వచ్చే సీజన్ ఐపీఎల్ వేలంలో భారీ ధర పలకడం ఖాయమనిపిస్తోంది.

# ఎన్నికల్లో పోటీ చేస్తున్నా.. అధ్యక్షుడిని అవ్వాలనుకుంటున్నా..!



**ఢాకా:** బంగ్లాదేశ్ మాజీ కెప్టెన్ తమీమ్ ఇక్బాల్ కీలక నిర్ణయం తీసుకున్నాడు. సుదీర్ఘ కాలం ఓపెనర్‌గా జట్టుకు విశేష సేవలందించిన అతడు తమ దేశ క్రికెట్ బోర్డు ఎన్నికల్లో పోటీకి సిద్ధమవుతున్నాడు. అక్టోబర్‌లో జరుగబోయే బోర్డు సభ్యుల ఎన్నికల్లో ఈ మాజీ ఓపెనర్ బరిలోకి దిగుతున్నాడు. ఒకవేళ సభ్యుడిగా గెలిస్తే అధ్యక్ష పదవిని దక్కించుకునేందుకు ప్రయత్నిస్తానిని తమీమ్ తెలిపాడు.

'అక్టోబర్‌లో జరుగబోయే బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు సభ్యుల ఎన్నికల్లో పోటీ చేస్తున్నాను. నాకు రెండు క్లబ్స్ మద్దతు ఉంది. సభ్యుడిగా ఎంపికయ్యాక అధ్యక్ష పదవి గురించి ఆలోచిస్తాను. ఎందుకుంటే.. ఇప్పుడే అధ్యక్షుడిని అవుతానని చెప్పడం అవివేకం అవుతుంది. ప్రస్తుతం బ బోర్డు సభ్యుల మధ్య సఖ్యత లేదు. బోలెడన్ని అబద్ధాలు చెబుతున్నారు. దాంతో.. బంగ్లా క్రికెట్ ప్రతిష్ఠ దెబ్బతింటోంది. అవకాశం వస్తే ఇవన్నీ మార్చాలని అనుకుంటున్నాను' అని తమీమ్ వెల్లడించాడు.

బంగ్లా క్రికెట్ బోర్డులో 25 మంది సభ్యులు ఉంటారు. ఎన్నికలు ముగిసిన తర్వాత బీసీబీ రాజ్యాంగం ప్రకారం.. కేటగిరీ 1లో ఢాకాకు చెందిన క్లబ్స్‌కు చెందిన 76 మంది కౌన్సిలర్లు 12 మంది డైరెక్టర్లను ఎన్నుకుంటారు. రెండో కేటగిరిలో జిల్లా, ప్రాంతీయ క్లబ్స్‌కు చెందిన ప్రతినిధులు పాల్గొంటారు. 10 మంది సభ్యులను 8 డివిజన్లు, 64 జిల్లాల్లోని కౌన్సిలర్లు ఎన్నుకుంటారు. కేటగిరీ 3లో ఒక పోస్ట్ ఉంటుంది. ఇతర ప్రతినిధులు కోటా ప్రకారం ఒక సభ్యుడిని ప్రకటిస్తారు.




## బిజినెస్ Business

# వరుసగా మూడో ఏడాది... డిష్ టీవీకి జరిమానా

### డిష్ టీవీ ఇండియాకు మళ్లీ జరిమానా విధించిన స్టాక్ ఎక్స్ఛేంజీలు

- బోర్డు కూర్పు నిబంధనలు పాటించనందుకే ఈ చర్య
- బీఎస్ఈ, ఎన్ఎస్ఈలు చెరో రూ. 5.69 లక్షల చొప్పున ఫైన్
- వాటాదారుల వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని కంపెనీ వివరణ
- ప్రమోటర్లు, వాటాదారుల మధ్య కొనసాగుతున్న పాత వివాదమే కారణం

**న్యూఢిల్లీ:** ప్రముఖ డైరెక్ట్-టు-హోమ్ (డీటీహెచ్) సేవల సంస్థ డిష్ టీవీ ఇండియాకు మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. కంపెనీ బోర్డు కూర్పునకు సంబంధించిన నిబంధనలను పాటించడంలో విఫలమైనందుకు గాను, దేశంలోని ప్రముఖ స్టాక్ ఎక్స్ఛేంజీలు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ), నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ)లు జరిమానా విధించాయి. ఈ వివాదం కారణంగా కంపెనీ జరిమానా ఎదుర్కోవడం ఇది వరుసగా మూడో ఏడాది.

జూన్ 30తో ముగిసిన త్రైమాసికానికి గాను సెబీ లిస్టింగ్ నిబంధనలు 17(1), 19(1)/(2)లను ఉల్లంఘించినట్లు గుర్తించామని, ఈ మేరకు ఆగస్టు 29న నోటీసులు జారీ చేశామని ఎక్స్ఛేంజీలు తెలిపాయి. బీఎస్ఈ, ఎన్ఎస్ఈలు వేర్వేరుగా రూ. 5.69 లక్షల చొప్పున జరిమానా విధించాయి. 15 రోజుల్లోగా ఈ మొత్తాన్ని చెల్లించాలని ఆదేశించాయి. గతంలో 2023, 2024 సంవత్సరాల్లోనూ డిష్ టీవీ ఇదే కారణంతో జరిమానాలు ఎదుర్కొంది.

ఈ జరిమానా చెల్లిస్తామని డిష్ టీవీ ఒక రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. ఈ ఫైన్ వల్ల కంపెనీ ఆర్థిక, కార్యాచరణ కార్యకలాపాలపై ఎలాంటి ప్రభావం ఉండబోదని స్పష్టం చేసింది. వాటాదారులు డైరెక్టర్ల నియామకాలను ఆమోదించకపోవడం వల్లే బోర్డులో సభ్యుల సంఖ్య తగ్గిందని, ఇది యాజమాన్యం నియంత్రణలో లేని విషయమని కంపెనీ వివరణ ఇచ్చింది.

గత కొన్నేళ్లుగా డిష్ టీవీలో ప్రమోటర్లు, వాటాదారుల మధ్య బోర్డు పునర్వ్యవస్థీకరణ విషయంలో తీవ్ర వివాదం కొనసాగుతోంది. సుభాష్ చంద్ర కుటుంబానికి చెందిన ప్రమోటర్ గ్రూప్‌కు, గతంలో అతిపెద్ద వాటాదారుగా ఉన్న యెస్ బ్యాంక్‌కు మధ్య ఈ విభేదాలు మొదలయ్యాయి. ప్రస్తుతం యెస్ బ్యాంక్ తన వాటాను జేసీ ఫ్లవర్స్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీకి విక్రయించినప్పటికీ, వివాదం సద్దుమణగలేదు. దీని ప్రభావంతోనే 2022లో మేనేజింగ్ డైరెక్టర్ నియామకంతో పాటు, రెండు ఆర్థిక సంవత్సరాల నివేదికలను కూడా వాటాదారులు తిరస్కరించిన విషయం తెలిసిందే.

# యాప్‌లపై కొరడా..

### ప్లే స్టోర్ నుంచి 77 డేంజరెస్ యాప్‌లు తొలగింపు..!




**న్యూఢిల్లీ:** యాప్‌లపై టెక్ దిగ్గజం గూగుల్ కొరడా ఝుళిపించింది. ప్లే స్టోర్ నుంచి గూగుల్ 77 ప్రమాదకరమైన యాప్‌లను తొలగించింది. ఆయా యాప్‌లన్నీ వినియోగదారుల భద్రత, గోప్యతకు ముప్పుగా మారడంతో చర్యలు తీసుకున్నది. ఫోర్బ్స్ నివేదిక ప్రకారం.. గూగుల్ గత సంవత్సరం సుమారు 40 లక్షల యాప్‌లను తొలగించింది. సగటున ప్రతిరోజూ 11వేల యాప్‌లను ప్లే స్టోర్ నుంచి వేటు వేసింది. నివేదిక ప్రకారం.. తొలగించబడిన యాప్‌లలో సగానికి పైగా డేటా భద్రత, గోప్యతా నియమాలను ఉల్లంఘిస్తున్నాయని తేలింది. గూగుల్ గత సంవత్సరం యాప్ ప్లబిషింగ్‌కు సంబంధించి కఠినమైన నియమాలను అమలు చేస్తామని ప్రకటించింది.

ఇప్పుడు దాని ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. 2024 ప్రారంభం నాటికి ప్లే స్టోర్‌లో ఉన్న దాదాపు సగం యాప్‌లను తొలగించారు. గూగుల్ ఈ సంవత్సరం దాదాపు 1.55 లక్షల డెవలపర్ ఖాతాలను కూడా బ్లాక్ చేసింది. కంపెనీ ఇప్పుడు సైడ్‌లోడెడ్ యాప్‌లపై కఠినమైన చర్యలు తీసుకుంటోంది. ఇప్పుడు ధ్రువీకరణ ప్రక్రియ ద్వారా వెళ్లే డెవలపర్స్ మాత్రమే యాప్‌లను ప్రచురించగలరని గూగుల్ చెబుతోంది. ప్లే స్టోర్ నుంచి ఒక యాప్ అదృశ్యమైతే.. దాని అర్థం డెవలపర్ దాన్ని తీసివేసినట్లు కాదని గూగుల్ వినియోగదారులను హెచ్చరించింది. తరచుగా దీనికి కారణం యాప్ నియమాలను ఉల్లంఘించడమే.

అయితే, యాప్ ఇప్పటికే మీ ఫోన్‌లో ఉంటే.. అది రన్ అవుతూనే ఉంటుంది. కానీ, అది మరిన్ని అప్‌డేట్‌లు అందవు. యాప్ ప్రమాదకరమైనదిగా తేలితే.. ప్లే ప్రొటెక్ట్ దాన్ని అన్ఇన్‌స్టాల్ చేయమని హెచ్చరిస్తుంది అని కంపెనీ స్పష్టం చేసింది. కానీ, అలాంటి హెచ్చరిక రాకపోతే యాప్ భద్రతా అప్‌డేట్స్ లేకుండా మీ ఫోన్‌లో రన్ అవుతూనే ఉంటుంది. యూజర్లు సురక్షితంగా డౌన్‌లోడ్ చేసుకునే అలవాటును మార్చుకోవాలని నిపుణులు అంటున్నారు. యాప్‌లను డౌన్‌లోడ్ చేస్తున్నప్పుడు అనుమతులను తనిఖీ చేయాలని.. రివ్యూలను చదవాలని.. విశ్వసనీయ డెవలపర్‌ల నుంచి మాత్రమే యాప్‌లను ఇన్‌స్టాల్ నివేదిక పేర్కొంది. ఆండ్రాయిడ్ అథారిటీ నివేదిక ప్రకారం.. గూగుల్ ప్రస్తుతం ప్లే స్టోర్‌లో కొత్త 'అన్‌ఇన్‌స్టాల్' బటన్‌ను పరీక్షిస్తోంది. ఈ బటన్ యాప్ పేజీలో నేరుగా కనిపిస్తుంది. తద్వారా వినియోగదారులు తమ ఫోన్ నుంచి ఏదైనా యాప్‌ను వెంటనే తీసివేసే అవకాశం ఉంది.

# ఐటీఆర్ నుంచి క్రెడిట్ కార్డుల వరకు..! నేటి నుంచి మారనున్న రూల్స్

**న్యూఢిల్లీ:** ఈ ఆర్థిక సంవత్సరంలో మరో నెల గడిచిపోయింది. రేపటి నుంచి సెప్టెంబర్ మాసం మొదలుకానున్నది. సెప్టెంబర్ నుంచి పలు రూల్స్ మారనున్నాయి. మారనున్న నిబంధనలు రోజువారీ జీవితంపై ప్రత్యక్ష ప్రభావం చూపనున్నాయి. సెప్టెంబర్ నెలలో ఆదాయపు పన్ను రిటర్న్‌లు, యూపీఎస్, క్రెడిట్ కార్డులకు సంబంధించిన నియమాలను మారనున్నాయి. అలాగే, ఎల్‌పీజీ ధరలు సైతం మారే సూచనలున్నాయి.




ఐటీఆర్ దాఖలు చేసేందుకు చివరి తేదీ జులై 30 కాగా.. ఆదాయపు పన్నుశాఖ సెప్టెంబర్ వరకు పొడిగించింది. తప్పనిసరిగా సెప్టెంబర్ 15 లోపు ఐటీఆర్ దాఖలు చేయాల్సి ఉంటుంది. లేకపోతే నోటీసులు జారీ చేసే అవకాశం ఉంది.

యూపీఎస్ఎన్‌పీఎస్ అంటే నేషనల్ పెన్షన్ సిస్టమ్ కిందకు వచ్చే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు సెప్టెంబర్ 30లోగా ఏకీకృత పెన్షన్ స్కీమ్‌ను ఎంచుకోవాల్సి ఉంటుంది. గతంలో జూన్ 30 వరకు గడువు ఉండగా.. సెప్టెంబర్ 30 వరకు గడువు పొడిగించారు.

ప్రభుత్వరంగ బ్యాంక్ ఎస్‌బీఐ ఎంపిక చేసిన క్రెడిట్ కార్డుల రూల్స్‌ను మార్పులు చేసింది. సెప్టెంబర్ ఒకటి నుంచి ఈ మార్పులు అమలులోకి రానున్నాయి. రూల్స్ ప్రకారం కొన్ని కార్డుల రివార్డ్ పాయింట్ల నిబంధనలను సవరించింది. ఇకపై డిజిటల్ గేమింగ్, ప్రభుత్వ వెబ్‌సైట్లలో లావాదేవీలపై రివార్డ్ పాయింట్లు పొందలేరు.

సెప్టెంబర్ ఒకటి నుంచి ఎల్‌పీజీ గ్యాస్ ధరల్లో మార్పులు చేసే అవకాశం ఉంది. ప్రతినెలా ఒకటో తేదీన చమురు కంపెనీలు ఎల్‌పీజీ ధరలను సవరించే విషయం తెలిసిందే. ఈ క్రమంలో రేపు ఎల్‌పీజీ ధరలు మారే అవకాశం ఉంది. అలాగే, సీఎన్‌జీ, పీఎన్‌జీ, జెట్ ఇంధన ధరల్లో కూడా మార్పులు ఉండే అవకాశం ఉంది. చమురు కంపెనీలు ధరలు పెంచడం, తగ్గించడం లేదకపోతే యథావిధిగా కొనసాగించే అవకాశం ఉంటుంది.

# ప్రధాని మోదీ తల్లి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీ క్షమాపణలు చెప్పాలి

**బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ననుబోతు సైదులు యాదవ్**

**అడ్డగూడూరు, అక్షిత ప్రతినిధి :**



బీహార్ లో రాహుల్ గాంధీ చేపట్టిన ఓటర్ అధికార్ యాత్ర సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ తల్లి పై చేసిన అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ బహిరంగ క్షమాపణ చెప్పాలని అడ్డగూడూరు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ననుబోతు సైదులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అడ్డగూడూరు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ననుబోతు సైదులు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ నేతలు గతంలోని పలుసార్లు అనుచిత వ్యాఖ్యలు చేశారన్నారు . మోదీ తల్లిపై కూడా అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలను దేశం మొత్తం చూస్తుందన్నారు. వెంటనే రాహుల్ గాంధీ ప్రధానమంత్రి మోదీ, తల్లికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇలాంటి వాక్యాలు మరోసారి చేస్తే భారతీయ జనతాపార్టీ తరపున తీవ్రంగా పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గం కో కన్వీనర్ కూరాకుల వెంకటేశ్వర్లు, మాజీ కార్యదర్శి లింగాల శ్యాంసుందర్ రెడ్డి, సోమిరెడ్డి నర్సిరెడ్డి, మాజీ అధ్యక్షుడు మేకలు ఇమ్మానుయేల్, కొత్తోజ నవీన్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# చట్టబద్ధమైన సౌకర్యాలు కోసం కాంట్రాక్టు కార్మికుల ఐక్య పోరాటాలు...

**సిఐటియు కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అతిమేల మాణిక్**



**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.**

కాంట్రాక్ట్ కార్మికుల కనీస వేతనం రూ.26 వేలకు పెంచుతూ అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన చేయాలని,కార్మిక శాఖ జిల్లాలోని పరిశ్రమల తనిఖీలు చేసి చట్టబద్ధమైన సౌకర్యాలు అమలు చేయాలని,హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడాలని సిఐటియు కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అతిమేల మాణిక్ అన్నారు.పటాన్‌చెరు పట్టణంలోని శ్రామిక్ భవన్ లో ఆదివారం జరిగిన కాంటాక్ట్ కార్మికుల సమావేశం లో మాణిక్ మాట్లాడుతూ అసెంబ్లీ అంటే తిట్టుకోవడానికే నా...కార్మికుల సమస్యలపై చర్చించరా...పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచాలని రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు ఆందోళన చేస్తుంటే ప్రభుత్వానికి పట్టడం లేదని అన్నారు.గత 15 సంవత్సరాల క్రితం కనీస వేతనాలు పెంచారని, కానీ ఈ కాలంలో ధరలు 200 శాతం పైగా పెరిగినాయని అన్నారు.చాలీచాలని జీతాలతో కార్మికులు కుటుంబాలు గడిచే పరిస్థితి లేదన్నారు.కాంటాక్ట్ కార్మికుల కనీస వేతనం 26లకు పెంచుతూ ఈ అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు..సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి. పాండురంగారెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అనేక పరిశ్రమలు చట్టపరమైన కనీస వేతనాలు ఈఎస్ఐ.పీఎఫ్.బోనస్ వీడిఏ యూనిఫామ్ షూ క్యాంటీన్ ట్రాన్స్పోర్ట్ వంటి సౌకర్యాలు అమలు కావడం లేదని అమలు చేయించవలసిన కార్మిక శాఖ ఏం చేస్తుందని ప్రశ్నించారు.చట్ట ప్రకారం కార్మికులకు రావలసిన సౌకర్యాలు అమలు చేయించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో కాంట్రాక్ట్ కార్మికులను సంఘటితం చేసి పోరాటాలు తీవ్రతరం చేస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.నాగేశ్వరరావు,సిఐటియు నాయకులు రామకృష్ణ,రాజు, విష్ణు,వెంకటేష్,చంద్రయ్య, శ్రీనివాస్,చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రుద్రాక్షేశ్వరుడి వర్ణంలో శ్రీ సిద్ది వినాయక స్వామి...

**భక్తులతో కిటకిటలాడిన గణేష్ దేవాలయం**



**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి .**



పటాన్‌చెరు మండల పరిధిలోని రుద్రారంలో శ్రీ సిద్ధి గణపతి వినాయక చవితి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఐదవ రోజు రుద్రాక్షేశ్వరుడి వర్ణం అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చాడు. ఆదివారం సెలవు రోజు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో శ్రీ సిద్ధి గణపతిని దర్శించుకుని,స్వామివారి దీవెనలు పొందారు.భక్తులు 108 ప్రదక్షిణలు చేసి స్వామివారి కృపకు పాత్రులయ్యారు.ఈ సందర్భంగా దేవాలయంలో స్వామివారికి ఆలయ అర్చకులు జగదీష్ స్వామి,అజయ్ శర్మ, సంతోష్ పంతులు ప్రత్యేక అలంకరణలతో స్వామివారికి పంచామృత అభిషేకం,మహాలక్ష్మి హెూమం,మహా నైవేద్యం,మంగళహారతి,ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎన్.లావణ్య మాట్లా డుతూ...వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా 5వ రోజు గణేష్ గడ్డ దేవాలయంలో ప్రత్యేక అలంకరణ అన్నదాన కార్యక్రమాలను నిర్వహించామన్నారు.భక్తులు పెద్ద ఎత్తున స్వామివారిని దర్శించుకునేందుకు విచ్చేస్తుండడంతో అన్ని సౌకర్యాలు సమకూరుస్తున్నామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది ఈశ్వర్, సోమేశ్వర్,సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

# ఐదు రూపాయల భోజనం వద్ద అవస్థలు



**తినే భోజనం వద్దే మలమూత్ర విసర్జనలు**

**వరంగల్,అక్షిత బ్యూరో:**

వరంగల్ జిల్లా ఉరుసు మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహం పరిసరం ప్రాంతంలో ఉన్న అన్నపూర్ణ భోజనం కేంద్రం వెనుక అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది.ఉరుసు దర్గా ఆటో స్టాండ్ దగ్గర రాష్ట్ర ప్రభుత్వం, హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా మున్సిపల్ సిబ్బందితో కలిసి ఏర్పాటుచేసిన ఐదు రూపాయల భోజనం కార్యక్రమం ఎంతోమంది పేదల కడుపు నింపుతుంటే మరొక పక్కన పని పాట లేకుండా భోజనం చేసి సోమరిపోతులా తయారై, ఆటో కోసం వచ్చిపోయే స్త్రీలను, బాటసారిలను పనులపై వివిధ ప్రాంతాలకు వెళ్లే వాళ్లను బనాయిస్తూ, విచ్చలవిడిగా మద్యం సేవిస్తూ తీవ్రమైన బూతు పురాణాన్ని వినిపిస్తూ, మరి కొంతమంది గంజాయి సేవిస్తూ తలనొప్పిగా మారారు.

మరి కొంతమంది అక్కడే మూత్ర విసర్జన చేస్తూ దుర్వాసన అంటువ్యాధులు ప్రబలడమే కాకుండా కనీసం 10 మంది కడుపు నింపే అన్నపూర్ణ భోజనశాల అని కూడా మరిచిపోయి బరితెగించారు.ఈ సంఘటన పట్ల ఉరుసు పరిసర ప్రాంతాల ప్రజలు కొంతమంది బాధపడుతున్నారు. ఆటో అడ్డ వద్ద ఒకరిద్దరూ చిల్లరగా పనీపాటా లేకుండా అసాంఘిక కార్యకలాపాలు చేస్తూ చాలామందిని మానసికక్షోభకు గురి చేస్తున్నార ని వాపోయారు. ఎన్నిసార్లు వాళ్లపై 100 డయల్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. ఇకనైనా మున్సిపల్ సిబ్బంది స్పందించి పరిశు భ్రతను పాటించాలని, పోలీస్ సిబ్బంది స్పందించి ఇలాంటి తాగుబోతులను అరికట్టాలని వేడుకుంటున్నారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పారిశుధ్య సిబ్బంది అధికారులు స్పందించి ఈ ప్రాంతాన్ని శుభ్రపరిచి బ్లీచింగ్ పౌడర్ చల్లి ఇటువంటి సంఘటనలు జరగకుండా పోలీస్ కమిషనరేట్ పరిధి మిల్స్ కాలనీ పోలీస్ వారు ఈ ప్రాంతంలో గస్తీ నిర్వహించి పెట్రోలింగ్ పెంచి ఇటువంటి అసాంఘిక కార్యకాలాపాల పట్ల కఠినంగా వ్యవహరించి పేదవారికి కడుపు నింపుతున్న అన్నపూర్ణ పథకం సాఫీగా సాగేలా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ఎన్ఎస్పీ ఈఈగా గోపినాథ్



**మిర్యాలగూడ డివిజన్‌లో బాధ్యతలు**

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ నీటిపారుదల శాఖ (ఎన్ఎస్పి)డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా ఎం. గోపినాథ్ ఆదివారం డివిజన్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. మిర్యాలగూడ సబ్ డివిజన్ -4 డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా ఆయనకు రాష్ట్ర నీటిపారుదల శాఖ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 89 మంది ఇంజనీర్లకు పదోన్నత్తులు కల్పిస్తూ ఈ నెల 30న జారీ చేసిన ఉత్తర్వుల ద్వారా గోపినాథ్ పదోన్నతి పొందారు. గోపినాథ్ 15 ఏళ్ల క్రితం మిర్యాలగూడ ఒ అండ్ ఎం సబ్ డివిజన్, అనంతరం కోదాడ సబ్ డివిజన్, మంచిర్యాల, నిజామాబాదు జిల్లాలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పని మళ్లీ మిర్యాలగూడకు వచ్చారు. నేడు ఇక్కడనే ఇఇగా పదోన్నతి పొంది బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నాగార్జుసాగర్ ఎడమ కాల్వ ఆయకట్టు, చెరువులు కింద ఆయకట్టుకు సక్రమంగా నీరందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. బాధ్యతలు చేపట్టిన గోపినాథ్ ను డిఇఇ ఎం.శ్రీనివాస్ నాయక్, ఎఇ నాగరాజు, సీనియర్ అసిస్టెంట్ మధుసూదనచారి, సూపరింటెండెంట్ ఎండి. హనీఫ్, రిటైర్డ్ సూపరింటెండెంట్ ఎండి.హబీబ్, వర్క్ ఇన్స్పెక్టర్లు రవి, టీ.రాములు, ఐఎన్టీయుసి జిల్లా చీఫ్ వైస్ ప్రెసిడెంట్ పరిక వెంకటేశ్వర్లు, నజీర్ ఖాన్, నర్సయ్యలు స్వాగతం పలికి సత్కరించారు.

# విద్యావేత్త వెంకటయ్యకు ఘనంగా ఉద్యోగ విరమణ సన్మానం

**నర్సంపేట అక్షిత ప్రతినిధి:**



విద్యార్థులకు కేవలం పాఠాలు మాత్రమే కాకుండా, జీవిత విలువలు, సామాజిక బాధ్యతలను నేర్పిన గొప్ప గురువు, పొలిటికల్ సైన్స్ లెక్చరర్ వెంకటయ్య సార్‌కు పూర్వ విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. దుగ్గొండిలోని ద్వారకాపేట కన్వెన్షన్ హాలులో జరిగిన ఈ కార్యక్రమం ఉద్వేగ భరిత వాతావరణంలో సాగింది. ఈ సందర్భంగా మాట్లాడిన పూర్వ విద్యార్థులు, వెంకట య్య సార్ బోధనా నైపుణ్యాన్ని, వ్యక్తిత్వాన్ని కొనియాడారు. ఆయన ఇచ్చిన శిక్షణ వల్లే మేము మా వృత్తి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోగలిగాం. ఆయన సేవలు, మార్గదర్శనం ఎప్పటికీ మరువ లేనివి, అని కృతజ్ఞతలు తెలిపారు. విద్యా రంగానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఏ7 న్యూస్ రిపోర్టర్ జన్ను శ్రీనివాస్, సూర్య రిపోర్టర్ రవి, నవభారత్ రిపోర్టర్ ఈదుల కృష్ణ, జన నిర్ణయం రిపోర్టర్ అమరేందర్ తో పాటు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, రాజకీయ నాయకులు, తదితరులు పాల్గొని వెంకటయ్య సార్ సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి పూర్వ విద్యార్థుల కృషి ఎంతో ఉందని నిర్వాహకులు తెలిపారు.

# బీహార్లో కాంగ్రెస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

**బిజెపి రాష్ట్ర నాయకురాలు నూనె సులోచన**



**కోదాడ అక్షిత ప్రతినిధి**

ప్రధాన మంత్రి నరేంద్ర మోడి తల్లి గురించి బీహార్ లో కాంగ్రెస్ నాయకులు చేసిన అనుచితమైన వ్యాఖ్యలు అవమాన కారమైన పదాలను తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి రాష్ట్ర నాయకురాలు నూనె సులోచన అన్నారు రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు పిలుపు మేరకు అదేవిధంగా రాష్ట్ర మహిళ అధ్యక్షులు శిల్పా రెడ్డి నాయకత్వంలో ఈ రోజు నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం ముందుగా నే నిరసన కార్యక్రమాలు నిర్వహించకుండా బిజెపి రాష్ట్ర నాయకురాలు నూనె సులోచన బి జె ఎంఎం నాయకురాలు యం.దేవి డి .లక్ష్మిబీ ఎస్. ఆర్.కృష్ణవేణి లను ముందస్తుగా అరెస్ట్ చేయడం దుర్మార్గమని వారన్నారు ముందస్తు అరెస్టుకు నిరసనగా నూనె సులోచన మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణ పాఠం తప్పదని ఆమె అన్నారు

# జంపాల బంధుమిత్రులతో అన్నదాన కార్యక్రమం



**మునుగోడు, అక్షిత ప్రతినిధి:**

జంపాల బంధుమిత్రులతో మునుగోడు మండల కేంద్రంలోని గణేష్ నవరాత్రులఉత్సవాల్లో భాగంగా ఐదవరోజునా శ్రీ సిద్ధి వినాయక కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంఆదివారం నిర్వహించారు కమిటీ సభ్యులు జంపాల ముత్తయ్య జంపాల మారయ్య,పగిడి శిరీష కృష్ణమూర్తి,ప్రజ్ఞాపూర్ నాగమణి కృష్ణయ్య,కిన్నెర స్వప్న కిషోర్,జంపాల శీను, మునుగోటి శంకర్ పద్మ , దోనపెల్లి నరసింహ, దోనపల్లి శీను, జంపాల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అల్లు ఫ్యామిలీని పరామర్శించిన పవన్ కళ్యాణ్



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రముఖ సినీ నిర్మాత అల్లు అరవింద్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌ను వారి నివాసంలో పరామర్శించారు. అల్లు అరవింద్ మాతృమూర్తి అల్లు కనకరత్నం అనారోగ్యంతో కన్నుమూసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పవన్ కల్యాణ్ వ్యక్తిగతంగా వారి ఇంటికి వెళ్లి అల్లు కుటుంబ సభ్యులను ఓదార్చారు. విషాదంలో ఉన్న అల్లు అరవింద్, అల్లు అర్జున్, ఇతర కుటుంబ సభ్యులతో పవన్ కల్యాణ్ మాట్లాడారు. అల్లు కనకరత్నం గారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులందరూ ధైర్యంగా ఉండాలని సూచించారు. రాజకీయాల్లో అత్యంత కీలక బాధ్యతలు నిర్వర్తిస్తూ బిజీగా ఉన్నప్పటికీ, పవన్ కల్యాణ్ స్వయంగా వచ్చి తమను పరామర్శించడం పట్ల అల్లు అరవింద్, అల్లు అర్జున్ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. సినీ పరిశ్రమకు చెందిన ఈ రెండు ప్రముఖ కుటుంబాల మధ్య ఉన్న అనుబంధం ఈ సందర్భంగా మరోసారి స్పష్టమైంది.

## టాలీవుడ్‌లో దూసుకుపోతున్న 'కొత్త లోక'




ఇటీవల థియేటర్లలో విడుదలైన మలయాళ చిత్రం 'కొత్త లోక' తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాకుండా బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. మలయాళంలో సూపర్ హిట్ అయిన ఈ చిత్రం తెలుగులో కొంత ఆలస్యంగా, పలు సమస్యల మధ్య విడుదలైనప్పటికీ, అద్భుతమైన స్పందన పొందింది. ఈ సినిమాలో కల్యాణి ప్రియదర్శన్ ప్రధాన పాత్రలో నటించగా 'ప్రేమలు' ఫేమ్ నటుడు నస్లెన్ కీలక పాత్రలో మెప్పించారు.

వీకెండ్ రావడంతో 'కొత్త లోక' తెలుగులో మంచి ఓపెనింగ్స్ సాధించినట్లు ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి. మొదటి రోజు, (శనివారం) తెలుగు రాష్ట్రాల నుంచి ఈ చిత్రం ఒక కోటి రూపాయలకు పైగా గ్రాస్ కలెక్షన్స్ సాధించినట్లు సమాచారం. పెద్దగా ప్రచారం, బజ్ లేకుండానే ఈ స్థాయిలో కలెక్షన్స్ రాబట్టడం విశేషం. ఈ సినిమాకు డామినిక్ అరుణ్ దర్శకత్వం వహించగా, తెలుగులో నాగవంశీ సమర్పణలో విడుదలైంది. తెలుగు ప్రేక్షకులు కూడా ఈ సూపర్ హీరో చిత్రానికి మంచి మార్కులు వేయడంతో, రాబోయే రోజుల్లో మరిన్ని కలెక్షన్స్ సాధించే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.

## తరగని వయసుతో కవ్విస్తున్న జెనీలియా



జెనీలియా డిసౌజా.. ఈ బ్యూటీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తెలుగు, హిందీ, తమిళ, కన్నడ చిత్రాలలో నటించి మెప్పించింది జెనీలియా. అమితాబ్ బచ్చన్‌తో కలిసి చేసిన పార్కర్ పెన్ వాణిజ్య ప్రకటన ద్వారా జెనీలియా గుర్తింపు పొందింది. 2003లో హిందీ చిత్రం తుఝే మేరీ కసమ్ ద్వారా సినీ రంగ ప్రవేశం చేసింది ఈ అందాల ముద్దుగుమ్మ. జెనీలియా డిసౌజా.. ఈ బ్యూటీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తెలుగు, హిందీ, తమిళ, కన్నడ చిత్రాలలో నటించి మెప్పించింది జెనీలియా. అమితాబ్ బచ్చన్‌తో కలిసి చేసిన పార్కర్ పెన్ వాణిజ్య ప్రకటన ద్వారా జెనీలియా గుర్తింపు పొందింది. 2003లో హిందీ చిత్రం తుఝే మేరీ కసమ్ ద్వారా సినీ రంగ ప్రవేశం చేసింది ఈ అందాల ముద్దుగుమ్మ. అదే సంవత్సరం తమిళ చిత్రం బాయ్స్‌లో నటించి దక్షిణ భారత సినిమాల్లోకి అడుగుపెట్టింది. ఈ సినిమా తెలుగులోనూ విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. ఇక తెలుగులో సత్యం , సై , బొమ్మరిల్లు , ఢీ, రెడీ , కథ వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయింది. ముఖ్యంగా బొమ్మరిల్లు చిత్రంలో ఆమె నటనకు ఫిల్మ్‌ఫేర్ అవార్డు (ఉత్తమ నటి - తెలుగు) లభించింది. తెలుగు ప్రేక్షకుల మనసులో స్థానం సంపాధించుకుంది. హిందీలో మస్తీ (2004), జానే తు... యా జానే నా (2008), తమిళంలో సంతోష్ సుబ్రమణియం (2008) వంటి చిత్రాల్లో నటించి విజయం సాధించింది. పెళ్లి తర్వాత ఈ ముద్దుగుమ్మ సినిమాలకు బ్రేక్ ఇచ్చింది. ఇక ఇప్పుడు సెకండ్ ఇన్నింగ్స్ మొదలు పెట్టి సినిమాలు చేస్తుంది జెనీలియా. 2012లో బాలీవుడ్ నటుడు రితేష్ దేశ్‌ముఖ్‌ను వివాహం చేసుకుంది. వీరికి ఇద్దరు కుమారులు - రియాన్ (2014), రాహిల్ (2016). సినిమాలతో పాటు సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొం టుంది. అలాగే సోషల్ మీడియా లోనూ యాక్టివ్ గా ఉంటూ అభిమానులను ఆకట్టుకుంటుంది.

## చిత్ర పరిశ్రమలో విషాదం..

### నటి ప్రియా మరాఠే కన్నుమూత..!

భారతీయ చిత్ర పరిశ్రమలో విషాదకర ఘటన చోటు చేసుకున్నది. ప్రముఖ టెలివిజన్ షో 'పవిత్ర రిస్తా' ఫేమ్ నటి ప్రియా మరాఠే (38) తుదిశ్వాస విడిచారు. ముంబయిలని మీరా రోడ్‌లోని తన ఇంట్లో ఆమె కన్నుమూశారు. నటి మరణ వార్త అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. సోషల్ మీడియా వేదికగా ఆమె మృతిపై పలువురు విచారం వ్యక్తం చేశారు. 'ఇది చాలా షాకింగ్ వార్త. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలి' అంటూ ఓ యూజర్ రాశారు. 'పవిత్ర రిస్తా' సీరియల్‌లో ఆమె వర్ష పాత్రను పోషించారు. ప్రియా మాత్రమే పలు మరాఠీ సీరియల్స్‌తో పాటు చిత్రాల్లోనూ నటించారు.



పలు హిందీ టెలివిజన్ షోల్లో కూడా పాల్గొంది. ఇందులో 'పవిత్ర రిస్తా'లో వర్ష పాత్రతో అభిమానులకు దగ్గరైంది. ఈ సీరియల్‌లో నటి అంకితా లోఖండే సోదరి పాత్రను పోషించింది. ఈ సీరియల్‌లో సుశాంత్ రాజ్‌పుత్ సింగ్ కూడా నటించిన విషయం తెలిసిందే. అలాగే, 'చార్ దివాస్ ససుచే, కసమ్ సే, కామెడీ సర్కస్ కే సూపర్ స్టార్స్, ఉత్తరన్, బడే అచ్చే లగ్తే హై, భారత్ కా వీర్ పుత్ర మహారాణా ప్రతాప్, సావధాన్ ఇండియా, భాగే రే మన్ వంటి షోలలో నటించింది. 2012 ఇండస్ట్రీలోకి వచ్చిన ప్రియా.. ఇప్పటి వరకు 20పైగా షోలతో పాటు రెండు చిత్రాల్లో నటించారు. మె చేసిన పాత్రలన్నీ చాలా సహజంగా ఉంటాయి. ఆమె తన నటనతో ఎంతో మంది అభిమానులను ఆకట్టుకున్నారు.

ప్రియా మరాఠే 1987 ఏప్రిల్ 23న ముంబయిలో పుట్టింది. అక్కడే తన విద్యాభ్యాసం పూర్తి చేసుకుంది. మరాఠీ టీవీ షో 'యా సుఖనోయ' ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. బాలీవుడ్‌లో 'పవిత్ర రిస్తా' సీరియల్‌తో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ప్రియా చివరిసారిగా మరాఠీ సీరియల్ 'తుజెచ్ మి గీత్ గాత ఆహే'లో నటించింది. ప్రియా 2012లో నటుడు శంతను మోఘేను వివాహం చేసుకుంది. సోషల్ మీడియాలో ఆమెకు భారీగా ఫాలో అవర్స్ ఉన్నారు. అయితే, ఆగస్టు 11, 2024న పోస్ట్ చేసింది. నటి తన భర్తతో జైపూర్ పర్యటనకు సంబంధించిన ఫోటోలను అభిమానులతో షేర్ చేసింది. అయితే, గత కొంతకాలంగా ఆమె కాన్సర్‌తో పోరాడుతున్నారు. ఈ క్రమంలోనే పరిస్థితి విషమించి తుదిశ్వాస విడిచారు. ఆమె మరణ వార్త విని అభిమానులతో పాటు తోటి నటీనటులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.



## అలా మొదలైంది..

దుబాయ్‌కు చెందిన వ్యాపారవేత్త రజిత్ ఇబ్రాన్ తో రిలేషన్ షిప్ లో ఉన్నానన్న విషయాన్ని సోషల్ మీడియా ద్వారా అధికారికంగా ప్రకటించింది. దీంతో సినీ ప్రముఖులు, అభిమానులు ఈ ముద్దుగుమ్మకు అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అసలు జిబ్రాన్ తో పరిచయం ఎప్పుడు మొదలైంది? ప్రేమ దాకా ఎలా వెళ్లింది? పెళ్లెప్పుడు చేసుకుంటారన్న విషయాలను లేటెస్ట్ గా ఓ ఇంటర్వ్యూలో షేర్ చేసుకుంది నివేద. 'ఐదేళ్ల క్రితం దుబాయిలో ఓ రేసింగ్ సందర్భంగా రజిత్‌తో మొదటి సారి నాకు పరిచయం జరిగింది. మొదట మంచి స్నేహితులుగానే ఉన్నాం. ఆ తరవాత ఇద్దరి అభిప్రాయాలు, మనసులు కలవడంతో ఇద్దరు ప్రేమికులమయ్యాం. మా సర్కిల్ లో చాలా తక్కువ మందికి మాత్రమే మా ప్రేమ విషయం తెలుసు. సినిమా ఇండస్ట్రీలోనూ ఎవరికీ ఈ విషయం తెలియదు. సడెన్ గా మా ప్రేమ విషయం బయట పెట్టడంతో నా మేనేజర్ తో సహా అందరూ షాక్ అ య్యారు.' రజిత్‌తో అక్టోబర్ లో నా ఎంగేజ్ మెంట్ ఉండనుంది. ఆ తర్వాత జనవరిలో పెళ్లి ఉండనుంది. అయితే డేట్ ఇంకా ఫైనలేజ్ చేయలేదు. కానీ ఇప్పటికే పెళ్లి పనులు మొదలు పెట్టేశాం. ప్రస్తుతం మా ఇద్దరి కుటుంబాలు దుబాయ్ లో ఉన్నాయి. కుటుంబ సభ్యులు, అతి కొద్ది మంది సన్నిహితుల సమక్షంలో సింపుల్ గానే మా పెళ్లి వేడుకను చేసుకుంటాం' అని నివేద చెప్పుకొచ్చింది.



మధురైలో పుట్టి పెరిగిన నివేదా పేతురాజ్ .. 'మెంటల్ మదిలో' అనే మూవీతో తెలుగులోకి హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత చిత్రలహరి, బ్రోచేవారెవరా, అల వైకుంఠపురములో, రెడ్, పాగల్, విరాటపర్వం, దాస్ కా దమ్కీ తదితర సినిమాల్లో యాక్ట్ చేసింది. అలాగే కార్ రేసింగ్, బ్యాడ్మింటన్ పోటీల్లోనూ సత్తా చాటింది. అయితే ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ చేతిలో ఎలాంటి సినిమాలు లేవని తెలుస్తోంది.

## జాన్వీ కపూర్ చెప్పిన 'పరమ్ సుందరి' కబుర్లు



తన కొత్త రొమాంటిక్ కామెడీ చిత్రం 'పరమ్ సుందరి' ప్రమోషన్స్‌లో భాగంగా నటి జాన్వీ కపూర్ సోషల్ మీడియాలో చురుగ్గా పాల్గొంటున్నారు. ఈ సినిమాలో ఆమె పోషించిన 'సుందరి' పాత్రకు సంబంధించిన కొన్ని ఇష్టమైన విషయాలను అభిమానులతో పంచుకున్నారు. తన నటనతో మంచి ప్రశంసలు అందుకుంటున్న ఈ బ్యూటీ, సినిమా ప్రమోషన్ల కోసం వినూత్నంగా ముందుకు వెళ్తున్నారు.

తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో, జాన్వీ కొన్ని ఫొటోలు, వీడియోలతో కూడిన ఒక ఆల్బమ్‌ను పోస్ట్ చేశారు. ఇందులో ఒక ఏనుగుతో నవ్వుతూ ఫోజులివ్వడం, శాస్త్రీయ నృత్య భంగిమలతో ఆకట్టుకోవడం వంటివి ఉన్నాయి. తన సహనటుడు సిద్ధార్థ్ మల్హోత్రాతో కలిసి దిగిన ఫొటోను, తలలో అందమైన గజ్రా పెట్టుకున్న స్టిల్‌ను కూడా పంచుకున్నారు. కొన్ని చిత్రాల్లో సుందరి పాత్ర గెటప్‌లో నమస్కరిస్తూ, మరికొన్నింటిలో సరదాగా నాలుక బయటపెట్టి చిలిపిగా కనిపించారు. చివరగా, తన ఐప్యాడ్ చూస్తూ సేద తీరుతున్న ఫొటో కూడా ఈ పోస్టులో ఉంది. "సుందరికి ఇష్టమైన కొన్ని విషయాలివే ఇప్పుడు థియేటర్లలో" అని జాన్వీ ఈ పోస్టుకు క్యాప్షన్ జోడించారు. ఇదిలా ఉండగా, 'పరమ్ సుందరి' ప్రమోషన్ల కోసం ఇటీవల 'సూపర్ డ్యాన్సర్ చాప్టర్ 5' అనే డ్యాన్స్ షోకు జాన్వీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె తన తల్లి, దివంగత నటి శ్రీదేవిని గుర్తుచేసుకున్నారు. 1991లో వచ్చిన 'లమ్హే' చిత్రంలో శ్రీదేవి చేసిన 'రేజ్ డ్యాన్స్'లో ఎంతటి ఆవేశం, అంతర్గత సంఘర్షణ దాగి ఉన్నాయో ఆమె వివరించారు. ప్రస్తుతం జాన్వీ షేర్ చేసిన పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**



బీహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోడీపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలకు బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నాడు సుభాష్ సెంటర్ వద్ద రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. వెంటనే భారత ప్రధాని నరేంద్ర మోడీకి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు డోగుపర్తి సుభాష్, దావనురి వెంకటేశం,మండల ప్రధాన కార్యదర్శులు జంగిలి సత్యనారాయణ, బెజ్జంకి శివకుమార్, సైదులు మండల ఉపాధ్యక్షులు కంభంపాటి శివరంజన్, బట్టే రమేష్ మండల కార్యదర్శి రేపాక లింగస్వామి, బిజెపి నాయకులు పండ్ల రమేష్, పెండెం శీను, చిన్న పాక స్వామి, బాత్క సైదులు, వీరమల్ల గణేష్, వీరమల్ల వీరేష్, వీరమల్ల నరసింహా, సుధీర్, సుర్వి శేఖర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గుట్టలో చిరుత పులి సంచరిస్తున్నట్టు అనుమానాలు





**చేర్యాల అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలం చుంచనకోట గ్రామ అటవీ పరిధి గుట్టలలో చిరుత పులి లేదా అయినా సంచరిస్తున్నట్లుగా అటవీశాఖ అధికారులు అనుమానాలు వ్యక్తం చేయడం జరిగింది. ఆదివారం ఉదయం గ్రామానికి చెందిన యాట ఆగయ్య వ్యవసాయ పొలం వద్ద ఒక లేగ దూడను ఏదో ఒక జంతు చంపి తిన్నట్లుగా ఆనవాళ్లు కనిపించినాయి, ఈ విషయాన్ని వెంటనే అటవీ శాఖ అధికారులకు తెలుపగా, సంఘటన స్థలానికి అటవీ శాఖ రేంజ్ అధికారి రాములు విచ్చేసి, లేక చూడను కొరికి తిని పారిపోయి ఉన్న జంతువు యొక్క పాదాల గుర్తుల ఆనవాళ్లను చూసి చిరుతపులి లేక అయినా నా ఏదో ఒక జంతువు సంచరిస్తున్నట్లు అనుమానం వ్యక్తం అవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా అధికారి రాములు మాట్లాడుతూ వ్యవసాయ పొలాల వద్ద పాడిపశువులను రాత్రిపూట ఉంచకుండా, ఊరు దగ్గరలో ఉండేలా చూసుకోగలరని, గొర్ల మేకల కాపరి వారు తదితర వ్యవసాయ కూలీలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం






**దుబ్బాక, అక్షిత ప్రతినిధి :**

బిజెపి రాయపోల్ మండల శాఖ ఆధ్వర్యంలో పార్టీ మాజీ మండల అధ్యక్షులు వెంకట్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీహార్ లో జరిగిన రాహుల్ గాంధీ యాత్రలో ఈ దేశ ప్రధాని నరేంద్ర మోడీ మీద అలాగే వారి అమ్మ మీద రాహుల్ గాంధీ చేసిన వాక్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. దేశ ప్రధాని మీద ప్రతిపక్ష నాయకుడు అనాలోచితంగా వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని నరేంద్ర మోడీని రాజకీయంగా ఎదుర్కొనే శక్తి లేక మానసికంగా దెబ్బతీసే కుట్రలకు కాంగ్రెస్ తెరలేపిందన అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ఆలోచన మార్చుకపోతే దేశ ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నీల స్వామి, అంతనగర్ గణేష్, మాజీ మండల అధ్యక్షుడు రాజగౌడ్, మండల సీనియర్ నాయకులు చిన్న గోని వెంకట్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ రాజా గౌడ్,రాజిరెడ్డి,బీరప్ప, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు నామస్వామి, బూత్ అధ్యక్షులు కొండారెడ్డి రమేష్, సాయల్ల కుమార్, నితిన్,యువ నాయకులు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ రహదారిపై గుంతలను పూడ్చివేయించిన తల్లాడ పోలీసులు

**సత్తుపల్లి, అక్షిత న్యూస్ :**



తల్లాడ పట్టణ కేంద్రంలో స్థానిక రింగ్ రోడ్డు సెంటర్ నందు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు భారీ గుంతలు ఏర్పడడం వల్ల వాహనదారులు మరియు రోడ్డు మీద తిరిగే ప్రజలు కూడా చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఆదివారం రోజు రాష్ట్రీయ రహదారిపై ఏర్పడిన ఆ గుంతలను తల్లాడ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎన్.వెంకట్ కృష్ణ ఆధ్వర్యంలో పట్టణంలోని స్వచ్ఛంద సంస్థల ,రైతుల సహకారంతో గ్రావెల్స్ తో గుంతలను పూడ్చి వేయడం జరిగింది. నిరంతరం కొన్ని వేల సంఖ్యలో భారీ వాహనాలు తల్లాడ రింగ్ రోడ్డు ప్రాంతం నుంచి వెళుతూ ఉంటాయి. కాబట్టి వాహనదారులు ఎలాంటి ఇబ్బంది పడకుండా,ఎలాంటి ప్రమాదాలు జరగకుండా గుంతలు పూడ్చి వేయడం జరిగింది. ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని ఇలాంటి మంచి పని చేసిన తల్లాడ పోలీస్ శాఖ వారికి తల్లాడ మండల ప్రజానీకం తరపునుంచి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.




## పంచాయతీలకు నిధులు లేక

# చేతులెత్తేసిన అధికారులు




**సత్తుపల్లి, అక్షిత న్యూస్ :**

తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ స్వరాజ్యం స్థానిక పాలనలో కీలకపాత్ర పోషిస్తున్న గ్రామ పంచాయతీలు తీవ్రమైన నిధుల కొరతతో, ఎన్నో సమస్యలతో సతమతం అవుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 12,769 గ్రామపంచాయతీ లలో పనిచేస్తున్న పంచాయితీ కార్యదర్శులు ప్రభుత్వ నిధులు లేక ప్రజలకు కనీస సేవలు అందించడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ముఖ్యంగా సత్తుపల్లి మండలం సిద్ధారం గ్రామ పంచాయతీలో పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. గ్రామపంచాయతీలో పన్నుల రూపంలో వార్షికాదాయం ఆధారంగా రావలసిన ఆదాయం అయితే సకాలంలో రావడం లేదు, ప్రభుత్వం నుంచి పంచాయతీకి నిధులు సకాలంలో అందడం లేదు. గ్రామ పారిశుద్ధ్యం తాగునీటి సరఫరా వీధి దీపాల నిర్వహణ రోడ్లు వంటి ప్రాథమిక అవసరాలు కూడా డబ్బులు లేకపోవడంతో పంచాయతీల కార్యకలాపాలు దాదాపు నిలిచిపోయాయి.మరోపక్క సీజనల్ వ్యాధులు విష జ్వరాలు మలేరియా టైఫాయిడ్ డెంగ్యూ వంటి వ్యాధులు సోకి గ్రామాల్లో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు.గ్రామ కార్యదర్శుల ఆవేదన వర్ణనాతీతం, రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామ పంచాయతీకి ఒక కార్యదర్శి ఉన్నారు. వీరు గ్రామ గ్రామపంచాయతీ అభివృద్ధికి కీలకమైన వారు కానీ ప్రస్తుతం నిధుల లేమితో ప్రజల నుంచి వస్తున్న వివిధ సమస్యల పరిష్కారానికి ఏమీ చేయలేక వీరు తీవ్ర మానసిక ఒత్తిడికి గురౌతున్నారు. రోజువారీ ఖర్చులు కూడా తమ జేబులో నుంచి డబ్బులు ఖర్చు చేయవలసిన పరిస్థితి నెలకొంది అని అంటున్నారు.తమ నెల జీతం నుంచి డబ్బులు వెచ్చించి,అప్పులు చేసి పంచాయతీలో పనులు చేయించడం వల్ల సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. పంచాయితీ కార్యకలాపాలు దాదాపుగా స్థంబించిపోయాయి అంటూ కార్యదర్శి ఆవేదన వ్యక్తం చేశారు.బ్లీచింగ్ పౌడర్ చల్లాలి అన్నా ఈగలు దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి అన్నా ఏది చేయాలన్నా నిధుల కొరత కారణంగా ప్రజలకు ఏమీ చేయలేక,ఏమి చెప్పాలో అర్థం కాక ఎలాంటి అభివృద్ధి చేయాలన్నా ప్రభుత్వ నిధులు లేక పనులు జరగటం లేదు అని గ్రామ పంచాయతీ కార్యదర్శులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామ పంచాయతీలో కనీస సౌకర్యాలు కూడా కల్పించడానికి అధికారులు ముందుకు రాకపోవడంతో ప్రజలు కూడా అధికారుల పట్ల అసంతృప్తిగా ఉన్నారు. ముఖ్యంగా రోడ్లు డ్రైనేజీలు వీధి దీపాల మరమ్మత్తులు త్రాగునీటి వసతి పారిశుద్ధ్యం వంటి పనులు కోరుకుంటున్నారు. గ్రామీణ అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే గ్రామపంచాయతీ లోకి నిధులు సకాలంలో అందకపోతే,ఆ ప్రభావం నేరుగా ప్రజల పైనే ఉంటుంది. ప్రభుత్వం ఈ సమస్యలు తక్షణమే పరిష్కరించి పంచాయతీలకు అవసరమైన బడ్జెట్ ను కేటాయించాలని తద్వారా గ్రామంలో అభివృద్ధి పనులు జరగాలని ప్రజలు ఆశిస్తున్నారు.

## సేవా భావం, ఐకమత్యం పెంపొందించేవి పండుగలు నెక్కొండ ఎస్సై మహేందర్

**నర్సంపేట అక్షిత ప్రతినిధి:**





నెక్కొండ మండల కేంద్రంలోని మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా, ఈ ఆదివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నెక్కొండ ఎస్సై మహేందర్ హాజరయ్యారు.గణపతి మండపం వద్ద జరిగిన ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఎస్సై మహేందర్ ప్రారంభించి, వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పండుగలు కేవలం ఆనందాన్ని మాత్రమే కాకుండా, సమాజంలో సేవా భావాన్ని, ఐకమత్యాన్ని కూడా పెంపొందిస్తాయని అన్నారు. మున్నూరు కాపు పటేల్స్ సంఘం నిర్వహించిన ఈ మహా అన్నదానం ఎంతో మంది ఆకలి తీర్చిందని, ఇది గొప్ప కార్యక్రమమని ఆయన అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు పటేల్స్ సంఘం అధ్యక్షులు బైరు నర్సయ్య, ఉపాధ్యక్షులు బైరు విజేందర్, పోశాల వెంకన్న, కోశాధికారి ఎడ్ల వెంకన్న, కార్యదర్శులు ఎడ్ల రాజు, ఖైరు రజనికాంత్, గోలి రంజిత్ పాల్గొన్నారు. వీరితో పాటు, సలహాదారులు బండి శివకుమార్, సూదనపు ఉపేందర్, దేవులపల్లి సుధాకర్, బైరు సతీష్, గౌరవ సలహాదారులు ఖైరు కుమారస్వామి, బొల్లం బుచ్చిరాములు, ఉత్సవాల బాధ్యులు బైరు వెంకట్, బైరు సురేష్, సభ్యులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లోపే నిరుద్యోగ నోటిఫికేషన్ వేయాలని సిపిఎం డిమాండ్

**గరిడేపల్లి అక్షిత ప్రతినిధి**



గరిడేపల్లి ఈరోజు సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం కీతవారిగూడెం గ్రామంలో సుందరి భిక్షమయ్య భవన్లో జరిగినది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి ఎస్ కె యాకు మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లోపే నిరుద్యోగ నోటిఫికేషన్ వేయాలని యాకూబ్ డిమాండ్ చేశారు నిధులు నియామకాల పేరుతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని కానీ గత టిఆర్ఎస్ ప్రభుత్వం యువతకు ఉద్యోగాల విషయంలో ఉపాధి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని అన్నారు ఇచ్చిన నోటిఫికేషన్ కూడా పేపర్ లీకేజీలు పరీక్షలు వాయిదా వేయటం కోర్టు వివాదాలు సృష్టించేలా ఉండడంతో నిరుద్యోగులు తీవ్ర ఆందోళనకు గురి అయ్యారని అన్నారు ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం మేము అధికారంలోకి వస్తే నిరుద్యోగ క్యాలెండర్ ఆవిష్కరణ చేసి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇంతవరకు యూత్ డిక్లరేషన్ ఇవ్వలేదని అన్నారు నిరుద్యోగులంతా కాంగ్రెస్ పార్టీని అధికారులకు తీసుకొచ్చారని గుర్తు చేశారు గత ప్రభుత్వం మాదిరిగానే నోటిఫికేషన్ల విషయంలో ఉదాసీనత సరైన కాదని అన్నారు ప్రభుత్వ రైతులు పొందుతున్న ప్రైవేట్ కంపెనీలో యువతకు ఉద్యోగాలు ఇస్తామని చెప్పి దీన్ని విస్మరించారని ఆకుపన్నారు వెంటనే ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ హెల్త్ డిపార్ట్మెంట్లో ఉన్న ఆర్ఎన్బి ప్రభుత్వంలో ఖాళీ ఉన్న అన్నిటిని కూడా బర్తీ చేయాలని డిమాండ్ చేశారు వితంతు పెన్షన్లు కూడా వృద్ధాప్య పెన్షన్లు 17 నెలల నుండి కొత్త పెన్షన్లు ఇంతవరకు ఈయకపోవడం బాధాకరమని అన్నారు గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇవ్వలేదు మీరు 17 నెలలు మూడు సంవత్సరాలుగా భర్తను కోల్పోయిన మహిళలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే కొత్త పెన్షన్లు శాంక్షన్ చేయాలని డిమాండ్ చేశారు కమ్యూనిస్టులు ఎప్పుడు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తారని అన్నారు ఈ కార్యక్రమం అంబటి భిక్షం అధ్యక్షతన జరిగినది ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య మండల కమిటీ సభ్యులు బి అర్జున్ మండవ సైదులు దోసపాటి భిక్షం బీ శ్రీనివాస్ జుట్టు కొండ కలమ్మ ఏనాల సోమయ్య పాల్గొన్నారు

## నెక్కొండలో గణపతి ఉత్సవాలు మహా అన్నదానం నిర్వహించిన శ్రీకృష్ణ యాదవ కమిటీ



**ముఖ్య అతిథులుగా కొమ్ము మానస రమేష్, గంద్రకోట భవాని నరేందర్ యాదవ్**

**నర్సంపేట, అక్షిత ప్రతినిధి**

నెక్కొండ మండల కేంద్రంలోని హనుమాన్ బజార్లో శ్రీకృష్ణ యాదవ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న గణపతి నవరాత్రి ఉత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ప్రత్యేక పూజలు, భారీ అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, న్యాయవాది కొమ్ము మానస రమేష్, మరియు గంద్రకోట భవాని నరేందర్ యాదవ్ పాల్గొని వారు గణపతికి ప్రత్యేక పూజలు చేసి, తమ చేతుల మీదుగా భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై ప్రసాదాలు స్వీకరించారు.

ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరంలాగే ఈసారి కూడా భక్తుల సహకారంతో గణపతి నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మహా అన్నదాన కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన వారందరికీ వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వివిధ పార్టీ నాయకులు, కార్యకర్తలు,భక్తులు, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సాయి సిద్దార్థ పాఠశాల విద్యా గణపతి శోబయాత్ర



**కొండమల్లేపల్లి,అక్షిత ప్రతినిధి:**

కొండమల్లేపల్లి మండలంలోని సాయి సిద్ధార్థ స్కూల్లో కొలువై న విద్య గణపతి నిమజ్జనం కార్యక్రమం ఘనంగా శోభయాత్ర సాగింది. విద్యార్థులు మార్చనా రహదారి చేస్తూ ప్రజలను ఆకట్టుకున్నారు. కోలాటాలతో నృత్యం చేస్తూ వినాయక శోభయాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవహార పంచాయతీ ప్రభాకర్ రెడ్డి డైరెక్షన్స్ శ్రీనివాసరెడ్డి రాజశేఖర్ రావు ఉపాధ్యాయులు రాజు, రమేష్, కిరణ్, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:**

వచ్చే నెలలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఎస్టీ సెల్ తిరుమలగిరి మండల శాఖ అధ్యక్షులు గూగులోతు ప్రేమ్ ప్రసాద్ అన్నారు అది వారం తిరుమలగిరిలో విలేకరులతో మాట్లాడుతూ తిరుమలగిరి మండలం తో పాటు నియోజక వర్గ0 లోనీ తొమ్మిది మండలాల్లో వచ్చే నెలలో జరగనున్న సంస్థల ఎన్నికల్లో తుంగతుర్తిగడ్డపై మూడు రంగుల జెండా ఎగురవేయడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందని అన్నారు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేశారని అన్నారు తుంగతుర్తి నియోజకవర్గంలో

ఎమ్మెల్యే మందుల సామేల్ గిరిజన తండాలతోపాటు అన్ని గ్రామాలకు రోడ్ల తో పాటు గ్రామీణ ప్రాంతాల్లో సిసి రోడ్లను మంజూరు చేసిన ఘనత ఎమ్మెల్యేకి దక్కిందని అని చెప్పారు గత పది సంవత్సరాల్లో బి ఆర్ ఎస్ పార్టీ చేయని అభివృద్ధి కార్యక్రమాలను అనతి కాలంలోనే ఎమ్మెల్యే మందుల సామేల్ చేశారని ఆయన చెప్పారు.

# దుర్గంధం, గుంతల రోడ్లతో
# గ్రేటర్ తంటాలు







## ప్రాణాలు పోతున్న పట్టించుకోని పాలకులు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

గ్రేటర్ వరంగల్ మున్సిపాలి కార్పొరేషన్ కూత వేటు దూరంలో ఉన్న మండి బజార్ పోచం మైదాన్ కాశిబుగ్గ గోపాల స్వామి గుడి ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా స్తంభించింది. వర్షాలు వస్తే తప్ప డ్రైనేజీలు కదలని పరిస్థితి తీవ్ర దుర్గంధంతో బాటసారులను వాహనదారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న పారిశుధ్య నిర్వహణ.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం లేదు నగరం చుట్టూ ఓపెన్ డ్రైనేజీ సిస్టం ఉన్నది. స్మార్ట్ సిటీ గ్రేటర్ సిటీ అని చెబుతున్నప్పటికీ ఆ స్థాయి అభివృద్ధికి వరంగల్ నగరం నోచుకోలేదు. నగరం చుట్టూ ఉన్నటువంటి డ్రైనేజీ వ్యవస్థ ప్రధాన రహదారుల వెంట ఉండే మోరీల్లో హోటల్ వ్యర్థాలు అపార్ట్మెంట్ల వ్యర్థాలు అన్నీ కూడా కదలకుండా అలాగే నిలకడగా ఉంటాయి. రోజు శుభ్రం చేయవలసిన పారిశుధ్య సిబ్బంది కొన్నిచోట్ల మాత్రమే డ్రైనేజీ శుభ్రం చేసి ప్రత్యేక సందర్భాల్లో మాత్రమే ప్రధాన రహదారుల వెంబడి ఉండేటువంటి పెద్ద మోరీలను పట్టించుకుంటారు. మిగతా సమయాల్లో నెలల తరబడి నగర వ్యర్థాలు తిష్ట వేసుకుని ఉంటాయి.

పోచం మైదాన్ వరంగల్ చౌరస్తా కాశిబుగ్గ సమ్మయ్య నగర్ కాకతీయ కెనాల్ లేబర్ కాలనీ ఫోర్త్ రోడ్డు వంటి ప్రాంతాల్లో రోడ్ల మధ్యలోనే గుంతలు ఏర్పడి రోడ్లన్నీ గుంతల మయంగా మారినాయి. పోచం మైదానము నుంచి దేశాయిపేట పైడిపల్లికి వెళ్ళు దారిలో రోడ్డు మధ్యలో గుంటలు ఏర్పడి కల్వర్టుల వద్ద ప్రమాదాలు ఏర్పడి ప్రాణాపాయాలు కలిగే పరిస్థితులు మెండుగా ఉన్నాయి. గతంలో అనేకమంది ప్రాణాలు గాలిలో కలిశాయి. వాటి నుంచి పాటలు నేర్చుకుని నగరపాలక సంస్థ ఇప్పటివరకు కూడా దిద్దుబాటు చర్యలు చేపట్టలేదు. రోడ్లపై గుంతలు మంచినీటి లీకేజీలు దుర్గంధంతో నిండిన డ్రైనేజీలతో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లోని పలు డివిజన్లో ప్రజలు ప్రధాన రహదారుల వంటి పోచం మైదాన్ మండి బజార్ కాశిబుగ్గ గోపాలస్వామి గుడి పురుషురంగసాయిపేట కరీమాబాద్ ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చిన్న వర్షం వస్తే డ్రైనేజీ నీరంతా ముందుగా ఇండ్లలోకి చేరి ప్రజలను అనారోగ్యాల బారిన పడేలా చేస్తూ నగరపాలక సంస్థ చేయాల్సిన సేవలు పూర్తిస్థాయిలో అందించకపోవడం పట్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

# అక్రమంగా తరలిస్తున్న నల్ల బెల్లం పట్టివేత

**కొండమల్లేపల్లి, అక్షిత ప్రతినిధి:**



అక్రమంగా తరలిస్తున్న నల్ల బెల్లం పటికను పట్టుకున్నట్లు దేవరకొండ ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. నల్గొండ జిల్లా ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ పోలీసుల సమాచారం మేరకు ఆదివారం తెల్లవారుజామున కొండమల్లేపల్లి మండల పరిధిలోని చెన్నారం స్టేజ్ వద్ద దేవరకొండఎక్సైజ్ పోలీసులు వాహనాలతనిఖీ నిర్వహించ గా అదే సమయంలో వస్తున్న డీసీఎం వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా కర్ణాటక రాష్ట్రం బీదర్ నుండి కొండమల్లేపల్లి మండలం అంగోత్ తండాకి డీసీఎం వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 6000 కిలోల నల్ల బెల్లం,100 కేజీల పట్టిక పట్టుకొని విచారించగా

కొండమల్లేపల్లి మండలానికి చెందిన ఆంగోతు రమేష్, ఆంగోత్ తరుణ్ వీరిద్దరూ గత కొంతకాలంగా నియోజకవర్గ వ్యాప్తంగా నల్ల బెల్లం వ్యాపారం నిర్వహిస్తు న్నట్లు, వీరికి డ్రైవర్ తో పాటు మరొకరు సహకరిస్తున్నట్లు, సహకరించిన వారిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లాకు చెందినకాళహస్తి చంద్రపాల్ అనే వ్యక్తిని అరెస్టు చేసి, వారి వద్ద నుండి 6000 కిలోల నల్ల బెల్లం,100 కేజీల పటిక, డీసీఎం, ఒక మొబైల్ ఫోన్స్ స్వాధీనం చేసుకొని పరారీలో ఉన్న ముగ్గురిని అరెస్టు చేయుటకు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# నాగిరెడ్డిపల్లిలో వినాయక మండపం వద్ద అన్నదానం

**యాదాద్రి భువనగిరి అక్షిత న్యూస్ :**



గణపతి నవరాత్రులు పురస్కరించుకొని మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో స్నేహ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద ఆదివారం రాళ్ల బండి విష్ణు చారి విజయల కుమారులు రాళ్ల బండి రాము చారి దంపతులు, రాళ్ల బండి వెంకటేష్ చారి దంపతులు, రాళ్ల బండి జగన్ దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో భక్తులు యూత్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు అన్నదానం చేసిన కుటుంబం సభ్యులకు శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో స్నేహ యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కాలనీలో ఎక్కడి సమస్యలు అక్కడే

**సత్తుపల్లి,అక్షిత న్యూస్ :**



సిపిఎం సత్తుపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సత్తుపల్లి పట్టణ ప్రాంతంలోని అంబేద్కర్ నగర్ వివిధ ప్రాంతాల్లో సర్వే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు, సిపిఎం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు మాట్లాడుతూ డ్రైనేజీ అసంపూర్తిగా నిర్మించటం వల్ల డ్రైనేజీ సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అని అదేవిధంగా ఇళ్ళ పరిసరాల్లో మురుగునీరు చేరి దోమలు, ఈగలు, ఎలుకలు పందులు తిరుగుతున్నాయి అని కొన్ని ప్రాంతాల్లో అసలు డ్రైనేజ్ లేని పరిస్థితులు ఉన్నాయి అని అన్నారు.అంతేకాకుండా అర్హులైన పేదలకు ఇల్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని అన్నారు. వర్షాకాలం ప్రారంభమై అంబేద్కర్ నగర్ ప్రాంతంలో దోమల మందు పిచికారి చేయాలని అదేవిధంగా సీజనల్ వ్యాధులు రాకుండా మెడికల్ క్యాంపులు నిర్వహించాలని అన్నారు, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా మా సమస్యలు పరిష్కరించట్లేదని ప్రజలు సిపిఎం బృందం దృష్టికి తీసుకువచ్చారు.అధికారులు తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించాలని లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రావుల రాజబాబు, మహిళా సంఘం నాయకులు పాకల పాటి ఝాన్సీ, పుష్పవల్లి స్థానికులు రామలక్ష్మి, వంశీ, చల్లపల్లి వెంకటేశ్వరరావు మదన్మోహన్ జ్యోతి, అన్నపూర్ణాదేవి, పద్మ మరియమ్మ, సుజాత రమాదేవి ,రూప, శ్రీదేవి విజయలక్ష్మితదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం మహాదానం



**సూర్యాపేట టౌన్, ఆగస్టు 31, అక్షిత న్యూస్:**

అన్నదానం మహాదానమని మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని మామిళ్ళగడ్డ రెడ్డి హాస్టల్ వద్ద గల గణపతి మండపం నందు ఎన్ ఎస్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భక్తి శ్రద్ధలతో వినాయకుడిని పూజించాలని, ప్రశాంతంగా నవరాత్రుల అనంతరం నిమజ్జనం చేయాలన్నారు. అంతకుముందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 26 వ వార్డు మాజీ కౌన్సిలర్ నిమ్మల స్రవంతి, నల్లపాటి అప్పారావు, నిమ్మల మౌనీష్, పొలగాని గోపి తదితరులు పాల్గొన్నారు.

# అడ్డ గూడూరు తహశీల్దార్ కార్యాలయం ముందు నేడు జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

## సీపీఎం అడ్డగుడూర్ మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్

**అడ్డగూడూరు, అక్షిత ప్రతినిధి**

అడ్డగుడూర్ మండల తహసీల్దార్ కార్యాలయం ముందు సోమవారం జరిగే సీపీఎం మహా ధర్నా ను జయప్రదం చేయాలని సీపీఎం అడ్డగుడూర్ మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా బుర్రు అనిల్ కుమార్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అవుతున్న కూడా ఎప్పటి వరకు ఎక్కడెసిన గొంగడి అక్కడే అన్నట్టు మాటలు కోటలు దాటున్నాయి కానీ పని మాత్రం గడప దాటడం లేదని అన్నారు. మండలంలోని అనేక సమస్యలతో సతమతమవుతుందన్ని మండల కేంద్రానికి రావడానికి లింక్ రోడ్డు అధ్వాన్నంగా ఉన్నాయని అదే విధంగా గ్రామాల్లో సర్పంచ్ లేక అభివృద్ధి లో గ్రామాలు నలిగిపోతున్నాయి అన్ని అన్నారు. గ్రామాల మధ్యలో ఉన్న చిన్న చిన్న వానలకు కాల్వట్లు పొంగి పోయి రాకపోకలు నిలిచిపోతున్నాయన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అభివృద్ధి జరిగే విధంగా చర్యలు తీసుకోవాలి అన్నారు. సోమవారం తాసిల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రాకేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

## మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ ఆదివాసి మహిళా నూతన కమిటీల ఎన్నిక

## మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు గొప్ప వీరయ్య.

**ములుగు, అక్షిత బ్యూరో:**



ఆదివాసి మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు గొప్ప వీరయ్య అన్నారు. ఆదివారం ఏటూరునాగారం మండల కేంద్రంలో మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ ములుగు జిల్లా అధ్యక్షుడు ఈసం రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు గొప్ప వీరయ్య ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆదివాసి మహిళలు ఆదివాసి గిరిజన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, షెడ్యూల్ ప్రాంతాల్లో ఆదివాసి గిరిజన చట్టాల అమలు కోసం జరిగే పోరాటంలో ఆదివాసి మహిళలు తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఆదివాసి మహిళలకు అన్ని రంగాలలో అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసి గిరిజన చట్టాలు 1/59, 1/70, పెసా చట్టాలను ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, నూతన మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ ఏటూరునాగారం మండల మహిళ కమిటీ, ములుగు జిల్లా మహిళ నూతన కమిటీలను ఎన్నుకున్నారు. మన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ ఆదివాసి ఏటూరు నాగారం మహిళ మండల కమిటీ అధ్యక్షులుగా పెనుక నాగమణి, ఉపాధ్యక్షులుగా పూనెం నిర్మల, ప్రధాన కార్యదర్శిగా ఈసం స్వరూప, కోశాధికారిగా పొలం సునీత, కార్యదర్శులుగా ఇరప సుజాత, గుంటి సరోజన, గుమ్మడి స్వాతి, పలక మమత, ఈక ధనలక్ష్మి, బత్తుల సమ్మక్క, బూర్క చంద్రకళ, ల ను, మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ ఆదివాసి మహిళ జిల్లా కమిటీ అధ్యక్షులుగా పలక గంగా, జిల్లా ఉపాధ్యక్షులుగా అరుణ, జిల్లాప్రధాన కార్యదర్శిగా కొప్పుల సరిత, కోశాధికారిగా మలకం రాధిక, కార్యదర్శులు ఈక మహాలక్ష్మి, తోలేం సౌమ్య, ఈసం స్వాతి, రేగ మానస, కురసం నరసక్క, వాసం అన్నపూర్ణ, మలకం రవళి,లను నూతనంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మన్య సీమ రాష్ట్ర నాయకులు, ఈసం యాదయ్య, జిల్లా నాయకులు అన్నెబోయిన సమ్మయ్య, మన్య సీమ మంగపేట మండలం అధ్యక్షుడు తాటి నాగరాజు, పున్నెం రాములు, తోలేం నరసింహారావు, జార సాంబశివరావు, దొడ్డ విష్ణుమూర్తి, ఈసం సారయ్య, ఈసం మహేష్, ఈసం శోభన్, తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల,డిసిసి అధ్యక్షులు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



ఖమ్మం జిల్లాపాలేరు నియోజకవర్గం నేలకొండపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు లబ్ధిదారులతో మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ పాదయాత్ర సందర్భంగా ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తరువాత బీసీ బిల్లు పెడతామని చెప్పార న్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ ద్వారా బీసీ బిల్లు తీసుకొచ్చినప్పటికి బీజేపీ ప్రభుత్వం సహకరించట్లేదని ఆయన విమర్శించారు.శాసనసభ లో ఆనాడు ఉన్న కొన్ని చట్టాలను సవరణ చేసి 42 శాతం బీసీ బిల్లు ఆమోదింపజేయడం హర్షణీయం అని ఆయన తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలనుప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన అన్నారు.

# స్థానిక సంస్థలలో 50 శాతం సీలింగు ను ఎత్తివేయడాన్ని స్వాగతిస్తున్నాం.

## బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వరికుప్పల మధు

**చౌటుప్పల్,అక్షిత ప్రతినిధి:**



సామాజిక రిజర్వేషన్లపై విధించిన 50 శాతం సీలింగును ఎత్తివేస్తూ అసెంబ్లీలో పంచాయతీ రాజ్ చట్ట సవరణ బిల్లును ఆమోదించడం అభినందనీయమని బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వరికుప్పల మధు పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచుతూ తెలంగాణ అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం చట్టం చేయడాన్ని స్వాగతిస్తున్నాము.బీసీ రిజర్వేషన్లను పెంచుతూ అసెంబ్లీలో చట్టం చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,పీసీసీ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,బీసీ మంత్రులు పొన్నం ప్రభాకర్,కొండ సురేఖ వాకటి శ్రీహరి,ఆది శ్రీనివాసుకు ధన్యవాదాలు తెలుపుతూ

బీసీ రిజర్వేషన్ల 42 శాతం పెంచుతూ చట్టం చేయడానికి అసెంబ్లీలో చర్చలో పాల్గొని మద్దతు తెలియజేసిన బీఆర్ఎస్ బిజెపి సిపిఐ ఎంఐఎం పార్టీలకు కృతజ్ఞతలు తెలిపారు.బీసీ రిజర్వేషన్లపై కేంద్రం ప్రభుత్వం సహకరించి ఉంటే బీసీ లకు ఎప్పుడో న్యాయం జరిగేదనీ

అసెంబ్లీలో చేసిన బీసీ రిజర్వేషన్ల చట్టానికి రాష్ట్ర గవర్నర్ ఆమోదిస్తారని విశ్వసిస్తున్నాం అన్నారు.బీసీ రిజర్వేషన్ల పెంపు చట్టానికి యావత్ తెలంగాణ సమాజం సహకరించాలి.బీసీ రిజర్వేషన్లపై దయచేసి ఎవరు కోర్టుకు వెళ్లొద్దు,న్యాయస్థానాలను అడ్డం పెట్టుకొని బీసీల నోటికాడ ముద్దను గుంజుకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నా

బీసీ రిజర్వేషన్లకు ఇప్పటికైనా ముగింపు పలకాలనీ బీసీల విషయంలో రాజకీయాలు చేసి, న్యాయస్థానాలను అడ్డం పెట్టుకుని బీసీ రిజర్వేషన్ల అంశాన్ని రావణ కాష్టం ల కావడానికి కారకులెవరో గుర్తించి వారిని బీసీ ద్రోహులుగా ప్రకటిస్తామని అసెంబ్లీలో చేసిన చట్టాన్ని ఆమోదించాలని త్వరలో బీసీ సమాజం తరఫున బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనన్న ఆధ్వర్యంలో రాష్ట్ర గవర్నర్ గారిని కలిసి విజ్ఞప్తి చేస్తాం అని బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వరికుప్పల మధు తెలిపారు.

## పెన్షనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

**అధ్యక్షులుగా గంగుల రాంరెడ్డి**

**ప్రధాన కార్యదర్శి అంజయ్య**

**అసోసియేషన్ అధ్యక్షులు బి గోవర్ధన చారి**

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**



రామన్నపేట మండల కేంద్రంలో ఆదివారం నూతన మండల పెన్షనర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా గంగుల రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జి అంజయ్య, కోశాధికారి టి సూర్యనారాయణ ,అసోసియేషన్ అధ్యక్షులు బి గోవర్ధన చారి, ఉపాధ్యక్షులు కె సుదర్శన్, సిహెచ్ పుష్పకళ, జాయింట్ సెక్రెటరీ సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ బిక్షపతి, పబ్లిసిటీ సెక్రెటరీ మల్లికార్జున్ యాదవ్, జిల్లా కౌన్సిలర్లు మన్సూర్ అలీ, బొడ్డు శంకరయ్య లు ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారి భీష్మ రెడ్డి, మల్లయ్య,గోపాల్, జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి మోహన్ రెడ్డి హాజరై.. వారి సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**నాగారం అక్షిత న్యూస్ :**



మండల పరిధిలోని పస్తాల గ్రామానికి చెందిన కండే నాగార్జున తండ్రి కండే అంజయ్య ఇటీవల అనారోగ్యంతో మతి చెందాడు. ఈ సందర్భంగా కండే నాగార్జున 2009 10 టెన్త్ క్లాస్ స్నేహితులు ఆదివారం మతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామార్శించి రూ.30,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి భవన్‌లో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

**నార్కట్ పల్లి,అక్షిత న్యూస్:-**



స్థానిక మండల కేంద్రంలో గణేష్ నవరాత్రులలో భాగంగా శ్రీ లక్ష్మీ గణపతి హోమం చేసిన అనంతరం అన్నదానం కార్యక్రమాని నిర్వహించడం జరిగింది యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నాగం వర్షిత్ రెడ్డి ని బ్రాహ్మణులతో ఆశీర్వచనం ఇచ్చి సన్మానించడం జరిగింది అలాగే వర్షిత్ రెడ్డి ఆర్యవైశ్యులందరికీ గణేష్ నవరాత్రి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహా సభ మండల అధ్యక్షులు బిల్లకంటి శ్రీకాంత్ , మండల కార్యదర్శి పసునూరి పాండురంగయ్య, శ్రీనివాస్ ,ఇడుకుల్ల సంపత్ , స్వాతి , పాల్వాయి భాస్కరరావు,రంగ సీతయ్య, రంగా శేఖర్, బిజ్జాల గోవర్ధన్ బిజెపి నాయకులు , కర్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ బిల్లు పట్ల బిసి జేఏసీ హర్షం



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు పరుస్తూ అసెంబ్లీ తీర్మానం చేయడం పట్ల బిసి జేఏసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక బీసీ భవన్ లో జరిగిన సమావేశంలో బీసీ జేఏసీ కో కన్వీనర్లు దాసరాజు జయరాజు, చేగొండి మురళీ యాదవ్ లు మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో బీసీల రిజర్వేషన్ పెంపు చారిత్రాత్మకమైనదన్నారు. దేశ, రాష్ట జనాభాలో 60శాతం వున్న బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు పర్చే విషయంలో ఇప్పటి వరకు నాన్చుడు ధోరణితో వ్యవరించారని చెప్పారు. అసెంబ్లీ తీర్మానం చేసిన బిల్లును వెంటనే గవర్నర్ ఆమోదించి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేయాలని కోరారు. ఒకవేళ గవర్నర్ బీసీల 42శాతం బిల్లును ఆమోదించకపోతే తెలంగాణా రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ రిజర్వేషన్ 42 అమలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు ఈశ్వరాచారి, పెరిక వెంకటేశ్వర్లు, దశరథ్ నాయక్, పాల్గొన్నారు.

## విఘ్నాలు తొలగించి ప్రజలంతా సంతోషంగా ఉండాలి

**భక్తి శ్రద్ధలతో గణపతి పూజలు**

**ఆట పాటలతో సందడి**

**హిమపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చెన్నోజు నర్సింహాచారి**



**మన్సురాబాద్, అక్షిత న్యూస్ :**

గణేష్ చతుర్థిని పురస్కరించుకొని భక్తి శ్రద్ధలతో పూజలు, ఆట పాటలతో సందడి నెలకొంది.మన్సురాబాద్ డివిజన్, హిమపురికాలనీలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చెన్నోజు నర్సింహాచారి ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. నవరాత్రి ఉత్సావాల్లో భాగంగా 4 వ రోజు కాలనీవాసులు, భక్తులు గణేశుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు రవి కిరణ్ మాట్లాడుతూ... గణేష్ నవరాత్రి ఉత్సవాలు వచ్చాయంటే మా కాలనీలో సందడి వాతావరణం నెలకొంటుందని... కాలనీ వాసులందరం కలిసి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుతామని అన్నారు. ఆ గణేష్ మహారాజ్ ను భక్తి శ్రద్ధలతో పూజిస్తే విఘ్నాలు అన్ని తొలగిపోతాయని... ఆ భగవంతుడి ఆశీస్సులతో కాలనీవాసులు, ప్రజలంతా సంతోషంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు సంతోష్, బద్రీనాథ్, ముఖ్య సలహాదారులు గోపి కృష్ణారెడ్డి, కంచర్ల సత్యనారాయణ రెడ్డి, విగ్రహ దాత శివ పార్వతి- ఫణి కుమార్ దంపతులు, అసోసియేట్ ప్రెసిడెంట్ జగదీశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షులు సునీల్ కుమార్, జడిగం రాములు, తిరుమలాచార్య, సాదు వెంకన్న, సత్యం, రవిచంద్ర, సిహెచ్ మధుసూదన్ రెడ్డి, రమేష్ రెడ్డి, బాలు చారి, రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, జయరామ్, అన్న ప్రసాద దాత సతీష్ బ్రదర్స్, బాలరాజు, పండు, సన్నీ, హిమపురి కాలనీ మహిళలు, బాలబాలికలు పాల్గొన్నారు

# నిస్వార్థ సేవకు ఘన సన్మానం

**ఘనంగా కస్తాల సత్యనారాయణ ఉద్యోగ విరమణ వేడుక**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**







షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ తెలంగాణ గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ ఉద్యోగ విరమణ కార్యక్రమం ఖమ్మం జిల్లా ఐడిఓసి కార్యాలయంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం తొలి పలుకులు తెలంగాణ హాస్టల్ వెల్ఫేర్ ఫోరం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ ఉద్యోగ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు మాజీ ఎమ్మెల్యే (మధిర) కొండబాల కోటేశ్వరరావు పి శ్రీనివాసరెడ్డి అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు ఇతర అధికారులు అదేవిధంగా టీఈజేఏసీ టిజిఓ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. నిరుపేద రైతు కుటుంబంలో జన్మించిన కస్తాల సత్యనారాయణ 1991 సెప్టెంబర్ 7న వాజేడు గ్రామంలో గ్రూప్ 2 వార్డెన్ గా ఉద్యోగ నియామకం జరిగింది ఉద్యోగ ప్రస్థానంలో అనేక పదోన్నతులు పొంది డిడి సోషల్ వెల్ఫేర్ గా పదవి విరమణ చేశారు విధి నిర్వహణలో అత్యంత క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ఉత్తమ అధికారిగా పేరు తెచ్చుకున్న కస్తాల సత్యనారాయణ జిల్లా అధికారుల చేత మనన్లు పొందారు తన ఉద్యోగ జీవితంలో వివిధ హోదాలలో అధికార బాధ్యతలు స్వీకరించి నిబద్ధత గల ప్రభుత్వాధికారిగా ప్రజలతో మమేకమై తోటి ఉద్యోగస్తులతో అభిమానంతో వ్యవహరిస్తూ సోషల్ వెల్ఫేర్ శాఖను ప్రజలకు చేరువచేయుటలో కీలకపాత్ర పోషించారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించటానికి అహర్నిశలు కృషి చేశారని అభినందించారు. సంఘాన్ని విజయవంతంగా ముందుకు నడిపించారని అభినందించారు రైతు కుటుంబం నుంచి వచ్చిన సత్యనారాయణ వ్యవసాయం పట్ల కుటుంబ బంధాలకు ఎక్కువగా విలువలు ఇచ్చే వారిని అభినందించారు.

అడిషనల్ కలెక్టర్ పి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కస్తాల సత్యనారాయణ జిల్లా అధికారిగా విశేషమైన సేవలు అందించారని విద్యార్థులకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దటంలో ఘననీయమైన పాత్ర వహించారని భవిష్యత్తులో ఇదే సేవా గుణాన్ని కొనసాగించాలని చెప్పారు. ఈ కార్యక్రమాన్నిదేశించి కస్తాల సత్యనారాయణ గారు మాట్లాడుతూ విధి నిర్వహణలో తమకు సహకరించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కి అడిషనల్ కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజకి షెడ్యూల్ క్యాస్ట్ జిల్లా కార్యాలయ సిబ్బందికి వసతి గృహ సంక్షేమ అధికారులకు తమ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. తన ఉద్యోగ విధి నిర్వహణలో తన కుటుంబ సభ్యుల యొక్క సహకారం మరువలేనిదని అర్ధాంగి వసంత ని తమ కుమారులను కోడళ్లను తమ అన్న వదినలను బావ కొండబాల కోటేశ్వరరావు సహకారం వారి బావమరిది సహకారం ఎప్పటికీ గుర్తుంచుకుంటానని కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీజీవో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సంఘం వెంకట పుల్లయ్య మహేష్ టీఎన్జీవో ఖమ్మం జిల్లా కార్యదర్శి కొనిదేన శ్రీనివాసరావు రాష్ట్ర బాధ్యులు జయపాల్ అసోసియేట్ ప్రెసిడెంట్ దుర్గాప్రసాద్ కస్తాల వెంకటేశ్వరరావు టీజీవో జిల్లా ట్రెజరర్ కొండపల్లి శేష ప్రసాద్ టీజీవో అసోసియేట్ ప్రెసిడెంట్ వాసిరెడ్డి శ్రీనివాస్ టి సి ఓ హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయకుమార్ టీజీవో అసోసియేటర్ ప్రెసిడెంట్ భానోతు దస్రు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు అమర్నేని రామారావు ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధిపతి రవిబాబు బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ గుడికందుల జ్యోతి ట్రైబల్ వెల్ఫేర్ జిల్లా ఆఫీసర్ విజయలక్ష్మి సిపిఓ శ్రీనివాసరావు జిల్లా ఖజానా ఉపసంచాలకులు వెంటపల్లి సత్యనారాయణ డిఎం సివిల్ సప్లై అధికారిని శ్రీలత జిల్లా కనపర్తి వెంకటేశ్వర్లు మైనార్టీ డిపార్ట్మెంట్ ఆర్సిఓ అరుణ కుమారి కలెక్టరేట్ ఏవో కారుమంచి శ్రీనివాసరావు రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి టిజిఓ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి జి ఉషాశ్రీ కార్యదర్శి పి సుధారాణి రాష్ట్ర పంచాయతీరాజ్ మినిస్ట్రీయల్ సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు వెంకటపతి రాజు ప్రస్తుత జిల్లా అధ్యక్షులు రాజేష్ తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బిక్కు నాయక్ డ్రైవర్ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు హెచ్ఎం అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వీరస్వామి పి ఆర్ టి ఓ జిల్లా అధ్యక్షులు కట్ట శేఖర్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి వెంగళరావు తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సుబ్బయ్య స్టేట్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పుల్లయ్య ఆల్ పెన్షనర్ యూనియన్ జిల్లా బాధ్యులు యుగంధర్ పి ఆర్ టి యు పెన్షనర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మధు వైవి జి జి ఎల్ ఏ జిల్లా అధ్యక్షురాలు ప్రమీల రాణి కార్యదర్శి నాగేశ్వరరావు రాష్ట్ర అధ్యక్షులు నయం పాషా జిల్లా బాధ్యతలు గణేష్ శంకర్ తెలంగాణ జూనియర్ లెక్చరర్ లెక్చరర్స్ అసోసియేషన్-711 మోదుగు వెంకటేశ్వర్లు జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ 475 జిల్లా కృష్ణార్జునరావ్

జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెల రవీంద్ర ప్రసాద్ డి ఎల్ పి ఓ రాంబాబు సూరంపల్లి రాంబాబు రమేష్ డాక్టర్ హరీష్ మంజుల శారద అరుణకుమారి బాలాజీ వెంకటేశ్వర్లు శ్రీనివాసరావు తాజుద్దీన్ నాగేంద్ర కుమారి, వెక్కిరాల శ్రీనివాస్ నెల్లూరీ నాగేశ్వరరావు కంభం తిరుపతిరావు విజయ కోమలి వెంకటరెడ్డి అస్లాం రాకేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ అధికారులు నాన్ గెజిటెడ్ అధికారులు హాస్టల్ వెల్ఫేర్ సిబ్బంది విద్యార్థి సంఘ నాయకులు మీడియా మిత్రులు కుటుంబ సభ్యులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## విఘ్నాలు తొలగించి ప్రజలంతా సంతోషంగా ఉండాలి

**భక్తి శ్రద్ధలతో గణపతి పూజలు**

**ఆట పాటలతో సందడి**

**హిమపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చెన్నోజు నర్సింహాచారి**

**మన్సురాబాద్, అక్షిత న్యూస్ :**





గణేష్ చతుర్థిని పురస్కరించుకొని భక్తి శ్రద్ధలతో పూజలు, ఆట పాటలతో సందడి నెలకొంది. మన్సురాబాద్ డివిజన్, హిమపురికాలనీలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చెన్నోజు నర్సింహాచారి ( రవి కిరణ్ ) ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. నవరాత్రి ఉత్సావాల్లో భాగంగా 4 వ రోజు కాలనీవాసులు, భక్తులు గణేశుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు రవి కిరణ్ మాట్లాడుతూ... గణేష్ నవరాత్రి ఉత్సవాలు వచ్చాయంటే మా కాలనీలో సందడి వాతావరణం నెలకొంటుందని... కాలనీ వాసులందరం కలిసి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుతామని అన్నారు. ఆ గణేష్ మహారాజ్ ను భక్తి శ్రద్ధలతో పూజిస్తే విఘ్నాలు అన్ని తొలగిపోతాయని... ఆ భగవంతుడి ఆశీస్సులతో కాలనీవాసులు, ప్రజలంతా సంతోషంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు సంతోష్, బద్రీనాథ్, ముఖ్య సలహాదారులు గోపి కృష్ణారెడ్డి, కంచర్ల సత్యనారాయణ రెడ్డి, విగ్రహ దాత శివ పార్వతి- ఫణి కుమార్ దంపతులు, అసోసియేట్ ప్రెసిడెంట్ జగదీశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షులు సునీల్ కుమార్, జడిగం రాములు, తిరుమలాచార్య, సాదు వెంకన్న, సత్యం, రవిచంద్ర, సిహెచ్ మధుసూదన్ రెడ్డి, రమేష్ రెడ్డి, బాలు చారి, రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, జయరామ్, అన్న ప్రసాద దాత సతీష్ బ్రదర్స్, బాలరాజు, పండు, సన్నీ, హిమపురి కాలనీ మహిళలు, బాలబాలికలు పాల్గొన్నారు

## ఘనంగా సగ్గుర్తి ప్రకాష్ పదవి విరమణ వేడుక

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



ఆయుష్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు టిఎన్జీవోఎస్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు పెద్దలు సగ్గుర్తి ప్రకాష్ ఉద్యోగ విరమణ కార్యక్రమం టిఎన్జీవో ఫంక్షన్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టీజీవో రాష్ట్ర అధ్యక్షులు మరియు టి ఈ జెఎసి రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ ప్రకాష్ గారు మెడికల్ డిపార్ట్మెంట్లో ప్రత్యేకమైన ఆయుర్వేద ఫోరం ఏర్పాటు చేసి ఆయుష్ పౌరాణికి రాష్ట్ర అధ్యక్షుడిగా మన ఖమ్మం జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించడం మన జిల్లాకే గర్వకారణం వారి సేవలు టీఎన్జీఎస్ యూనియన్ కి ఎనలేని వని కొనియాడారు. ప్రకాష్ దంపతులను ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోఎస్ రాష్ట్ర కార్యదర్శి జైపాల్ విజయ్ కుమార్ టిఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటపల్లి శ్రీనివాసరావు కార్యదర్శి కొనిదెన శ్రీనివాస్ రావు అసోసియేట్ అధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్ ఉపాధ్యక్షులు ఎర్ర రమేష్ సహాయ కార్యదర్శి పెద్దినేని రాధాకృష్ణ టౌన్ అధ్యక్షులు ప్రభాకర చారి జిల్లా ప్రచార కార్యదర్శి ఎర్రమళ్ళ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన డిఎస్పీ కే.శివరాంరెడ్డి



**నార్కట్ పల్లి, అక్షిత ప్రతినిధి:-**

స్థానిక పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఎస్ఐ దగ్గుల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి గణపతికి ఆదివారం రోజు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయనను ఎస్ఐ క్రాంతి కుమార్ నల్లగొండ డీఎస్పీ కే.శివరాంరెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గణేష్ మండపాల నిర్వాహకులు నిమజ్జన కార్యక్రమాల సమయంలో పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. భక్తులు అందరూ పండుగను ప్రశాంతమైన వాతావరణంలో, భద్రతతో జరుపుకోవాలన,ఎటువంటి డిజేలకు అనుమతిలేదని అన్నారు. ఈ పూజ కార్యక్రమంలో సిఐ నాగరాజు, ఎస్ఐ దగ్గుల క్రాంతి కుమార్,గిరి , రమేష్ తదితరులు పాల్గొన్నారు

## కుమ్మర సంఘం మండల కమీటి ఎన్నిక



**నార్కట్ పల్లి ,అక్షిత ప్రతినిధి:-**

స్థానిక మండల కేంద్రంలో కుమ్మర మండల సంఘం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ప్రభుత్వం నుండి మన హక్కులను సాధించుట కొరకు, ఐక్యత కొరకు సంఘం పటిష్టత చాలా అవసరమని కుమ్మర సంఘం రాష్ట్ర కార్యదర్శి రాధారపు భిక్షం అన్నారు. అనంతరం మండల, పట్టణ శాఖ ఎన్నికలు నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు రాధారపు దేవయ్య, ప్రధాన కార్యదర్శిగా మిడిదొడ్డి నాగరాజు మరియు పదిమంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. తదుపరి మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షులుగా నిమ్మనగోటి వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా మాసంపల్లి సైదులు మరియు 15 మంది కమిటీ సభ్యులు ఎన్నుకోబడినారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధరి వెంకటేశ్వర్లు, జిల్లా గౌరవ సలహాదారులు నిమ్మన గోటి లింగయ్య, జిల్లా నాయకులు తాడూరు చంద్రం, కంభంపాటి సతీష్, రాధారపు రమేష్, బొడ్డుపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
సోమవారం | 01 | సెప్టెంబర్ | 2025 | పేజీలు: 08





# రహదారి కబ్జా పట్టించుకోరెవరు!

## అర్జీలు సరే.. పరిష్కారమేది !!... చెట్లను నరికి... కబ్జా చేసి !!!

నాగారం, అక్షిత న్యూస్ : కబ్జాకు కాదేది కనర్హం. చెరువులు, కుంటలే కాదు... రహదారులను వదలడం లేదు. పర్యావరణాన్ని పరిరక్షేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెట్లను నాటుతుంటే... ఇక్కడ ఉన్న చెట్లను నరికి... అడ్డు తొలగించేందుకు కాల్చివేసి కబ్జా చేశారు. రెండు ఊర్లకు ఉపయుక్తంగా ప్రయాణికులు, బాటసారులకు వీలుగా ఉండే చోట రోడ్‌ను ఆక్రమించడం వివాదానికి తెర లేచింది. అధికారులకు ఫిర్యాదులు ..మిగతా 2లో

## బోనస్ చెల్లించాకే ఓట్లు అడగాలి

### రైతులను వంచించిన కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

### పెద్ది సుదర్శన్ రెడ్డి



నర్సంపేట, అక్షిత ప్రతినిధి : రైతులకు బోనస్ చెల్లించిన తర్వాతే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగాలని నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. రైతుల ను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెప్పాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఖానాపురం మండల కేంద్రంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నర్సంపేట నియోజకవర్గంలో 11,600 మంది రైతులకు గాను రూ. 26.60 కోట్ల బోనస్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా చెల్లించలేదని ..మిగతా 2లో



# పచ్చని జీవన శైలికి సైక్లింగ్ ఉపయుక్తం

## సైక్లింగ్ ఆరోగ్యానికి మేలు



### సండేస్ అండ్ సైక్లింగ్ విస్తృతం చేయాలి

### గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

హైదరాబాద్ అక్షిత ప్రతినిధి : జాతీయ క్రీడా దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం గచ్చిబౌలి స్టేడియం వద్ద జరిగిన ఫిట్ ఇండియా-సండేస్ ఆన్ సైకిల్ కార్యక్రమానికి ..మిగతా 2లో



# చెట్ల పొదల్లో నవజాత శిశువు



మునగాల, అక్షిత న్యూస్ : మాతృత్వం మంటగలసింది. కన్న తల్లి కసాయి తనానికి ఒడిగట్టింది. పురిటి నొప్పుల చల్లారకముందే .. పుట్టిన బిడ్డను బురద గుట్టలో పడేయడం హృదయ విదారక సంఘటన. చిన్నారిని చూసినోళ్ల హృదయాలను కలచి వేసింది. వివరాల్లోకి వెళితే...సూర్యాపేట జిల్లా మునగాల మండలం తిమ్మారెడ్డిగూడెం గ్రామ పరిధిలో విషాదకరమైన సంఘటన చోటు చేసుకుంది. అప్పుడే పుట్టిన మగ శిశువును కన్న తల్లి కనికరం లేకుండా మాతృత్వాన్ని మరచి చెట్ల పొదల్లో వదిలేసి వెళ్లిపోయింది ..ఈ సంఘటన ఆదివారం నాడు మధ్యాహ్నం సమయంలో వడ్డెర కాలనీలో ఓ ఇంటి వద్ద చెట్ల పొదల్లో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు అప్పుడే పుట్టిన పసికందును ..మిగతా 2లో

# మీడియా చట్టాలతో జర్నలిస్టులకు రక్షణ

## మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి



హైదరాబాద్ అక్షిత ప్రతినిధి : ఇంగ్లీష్, తెలుగు భాషల్లో ఇతర భాషల పదాలను రిపోర్టింగ్ లో వాడుతున్నామో అదే విధంగా ఉర్దూ భాషలో చేసే రిపోర్టింగ్ లో కూడా వాడాలని, దీనికి అవసరమైన సహాయాన్ని మీడియా అకాడమి అందిస్తుందని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఉర్దూ జర్నలిస్టులకు మరో దఫా తరగతులను త్వరలోనే ..మిగతా 2లో

## చెట్ల పొదల్లో నవజాత శిశువు

**మొదటి పేజీ తరువాయి...**

వదిలేసి వెళ్లారు. ఇరుగు పొరుగువారు శిశువు ఏడుపు విని వెంటనే శిశువు దగ్గరకు వెళ్లి చూడగా శిశువు బురద మట్టిలో ఉండడాన్ని గమనించిన స్థానికులు వెంటనే ఆర్ఎంపి సహాయంతో ప్రథమ చికిత్సను అందించారు. ఇలాంటి సంఘటనలు మరలా జరగకుండా ప్రభుత్వ అధికారులు తగు చర్యలు చేపట్టాలని స్థానికులు తమ ఆవేదన వ్యక్తం చేశారు.

## బోనస్ చెల్లించాకే ఓట్లు అడగాలి

**మొదటి పేజీ తరువాయి...**

ఆరోపించారు. రైతులు పండించిన వడ్లకు బోనస్ ఇవ్వకుండా, అధికార పార్టీ నాయకులు తమ స్వలాభం కోసం మాత్రమే పనిచేస్తున్నారని ఆయన విమర్శించారు. రైతులు యూరియా కోసం పడుతున్న ఇబ్బందులపై పెద్ది సుదర్శన్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. ప్రభుత్వం చేతగానితనంతో రైతులు రోజువారి కూలీ పనులను వదిలిపెట్టి యూరియా కోసం క్యూలలో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. స్కూళ్లకు వెళ్లే పిల్లలను సైతం తెల్లవారుజామునే యూరియా లైన్లలో నిలబెట్టడం సిగ్గుచేటని పేర్కొన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి యూరియా కొరతపై అధికారులతో కనీసం సమీక్షా సమావేశం కూడా నిర్వహించకపోవడంపై ఆయన విమర్శించారు. ఇది నర్సంపేట నియోజకవర్గ రైతులను అవమానించినట్లేనని అన్నారు. రైతులు చెప్పులను వరుసలో పెట్టినట్లుగానే, ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ పార్టీ నాయకులకు వాటితోనే బుద్ధి చెప్పాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీపీ, మాజీ వైస్ ఎంపీపీ, మాజీ ఎంపీటీసీలు, మండల పార్టీ నాయకులు, క్లస్టర్ బాధ్యులు, మాజీ సర్పంచులు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మీడియా చట్టాలతో జర్నలిస్టులకు రక్షణ



**మొదటి పేజీ తరువాయి...**

మీడియా అకాడమి నిర్వహిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఆదివారంనాడు నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమీ భవనంలో ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టులకు రెండు రోజులపాటు శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉర్దూ జర్నలిస్టులు మీడియా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మీడియా చట్టాలు జర్నలిస్టులకు ఏ విధంగా రక్షణ కల్పిస్తాయి, జర్నలిస్టులకు ఉన్న సౌకర్యాలు, వాటి వినియోగంపై ఆయన వివరించారు. శిక్షణా తరగతులలో మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫేసర్ డాక్టర్ మహ్మద్ అలీ సర్వారీ ఇన్విస్టిగేషన్ జర్నలిజం, గతం, వర్తమానం, భవిష్యత్తు – మీడియా ధోరణులు, మీడియాలో వస్తున్న మార్పులు, సోషల్ మీడియా, యూట్యూబ్ లో వస్తున్న వార్తలపై సంక్లిప్తంగా వివరించారు. ఎతేమాద్ ఉర్దూ దిన పత్రిక న్యూస్ ఎడిటర్ షజీయుల్లా ఫీరాసత్ మీడియా ట్రాన్స్ లేషన్, టెక్నిక్స్, వార్తా కథనాలు %–% ప్రత్యేక కథనాలు ఎలా రాయాలో తెలియజేశారు. గవాహ్ పత్రిక ఆన్లైన్ ఎడిటర్ సయ్యద్ ఖాలేద్ షహబాజ్ రిపోర్టింగ్ స్కిల్స్ గురించి ఉర్దూ జర్నలిస్టులకు వివరించారు.

సీనియర్ ఉర్దూ జర్నలిస్ట్ మాజీద్ ఫెమినిజమ్, చైల్డ్ రైట్స్, జర్నలిస్టులకు ట్రైనింగ్ ఆవశ్యకతలో చేయాల్సిన రిపోర్టింగ్, చేయకూడని రిపోర్టింగ్ తప్పులపై క్లుప్తంగా వివరించారు. ఈ శిక్షణా తరగతులలో పాల్గొన్న ఉర్దూ జర్నలిస్టులకు తెలంగాణ మీడియా అకాడమి నుండి సర్టిఫికేట్లు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# పచ్చని జీవనశైలికి సైక్లింగ్ ఉపయుక్తం

**మొదటి పేజీ తరువాయి...**

రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి సైక్లింగ్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పర్యావరణహితానికి, పచ్చని జీవనశైలికి సైక్లింగ్ ఎంతో దోహదం చేస్తుందని, ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమైన సైక్లింగ్ ను తెలంగాణలో విస్తృతంగా ముందుకు తీసుకెళ్లాలని ఆయన అన్నారు. భారత ప్రభుత్వం విస్తృతంగా చేపట్టిన సండేస్ ఆన్ సైక్లింగ్ అనే కార్యక్రమాన్ని జాతీయ ఫిట్నెస్ ఉద్యమంలా తెలంగాణలో నిర్వహించాలని " ఫిట్నెస్ కి డోస్ –అరగంట రోజ్ అన్న నినాదాన్ని విద్యార్థుల్లో యువకుల్లో ఉద్యోగులు స్వచ్ఛంద సంస్థలు వివిధ వర్గాల ప్రజల్లో అవగాహన కలిగించే కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సూచించారు.

క్రీడా కార్యక్రమాల్లో అందరూ పాల్గొనడం వల్ల సామాజిక బంధాలను బలపరుస్తాయని ఆయన అన్నారు. క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, తెలంగాణ క్రీడా శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ జాతీయ క్రీడా దినోత్సవం తొమ్మిది రోజుల పాటు ఘనంగా నిర్వహించి దేశంలోనే ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలబడిందని అన్నారు.

పసి వయసు పిల్లల నుండి పండు ముసలి వరకు తెలంగాణ క్రీడా శాఖ నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం హర్షనీయమని అన్నారు.తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ,సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన ప్రోత్సాహంతో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ నిర్వహించే కార్యక్రమాలకు దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుతున్నాయని,




సైక్లింగ్ క్రీడను మరింతగా ప్రోత్సహించే కార్యక్రమాలు విస్తృత స్థాయిలో చేపడతామని అన్నారు.

**స్పోర్ట్స్ పల్స్ ప్రారంభం**

తెలంగాణ క్రీడాకారులు సాధించిన విజయాలను, స్పోర్ట్స్ అథారిటీ కార్యక్రమాలను, సంక్షిప్తంగా సమాజానికి తెలియజేసి భావి క్రీడాకారులకు స్ఫూర్తి కలిగించే విధంగా రూపొందించిన నెలవారి సంచిక స్పోర్ట్స్ పల్స్ (క్రీడా నాడి)బులెటిన్ ను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆవిష్కరించారు.

**అనూహ్యస్పందన**

ఫిట్ ఇండియా సండేస్ ఆన్ సైక్లింగ్ లో భాగంగా ఈరోజు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ గారు జెండా ఊపి ప్రారంభించిన సైకిల్ ర్యాలీ గచ్చిబౌలి స్టేడియం మెయిన్ గేటు నుండి ప్రారంభమై ట్రిబుల్ ఐటీ జంక్షన్, గచ్చిబౌలి ఫ్లైఓవర్ పిస్తా హౌస్ ఐక్య షోరూం ఇనోరబిట్ నుండి కేబుల్ బ్రిడ్జి నుండి మాదాపూర్ వైపు అటు నుంచి భారతీయ విద్యా భవన్ టీ హబ్ డల్లాస్ సెంటర్ రోడ్డు నుండి బయో డైవర్సిటీ రోడ్డు మీదుగా గచ్చిబౌలి స్టేడియానికి చేరుకుంది.

ఇందులో పాల్గొన్న దాదాపు 1,000 మంది సైక్లిస్టులకు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ తరఫున సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమానికి సైకిలిస్టుల నుండి మంచి స్పందన లభించింది.

సీనియర్ సిటిజన్స్ తో పాటు విద్యార్థులు యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్. సోనీ బాలాదేవి

తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి మల్లారెడ్డి ఐజీ (క్రీడలు ) రమేష్ డిసిపి వినీత్ గచ్చిబౌలి స్టేడియం అడ్మినిస్ట్రేటర్ కన్నం మధు వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు సైక్లిస్ట్ సంఘాల ప్రతినిధులు స్పోర్ట్స్ అథారిటీ అధికారులు పాల్గొన్నారు

# రహదారి కబ్జా పట్టించుకోరెవరు!

**మొదటి పేజీ తరువాయి...**

వెల్లువెత్తినా.. సమస్యకు పరిష్కారం లేదు. వివరాల్లోకి వెళ్తే...నాగారం మండల పరిధిలోని లక్ష్మాపురం పస్తాల ఎక్స్ రోడ్ నందు ఆర్అండ్ బి, పంచాయతీరాజ్ రోడ్లు ఆక్రమణ గురై, రోడ్ల వెంట ఉన్న చెట్లు నరికి కాల్చివేసిన సంఘటనను, లక్ష్మాపురం, పస్తాల రెండు గ్రామాల ప్రజలు రోడ్లను ఆక్రమించిన, నరికి కాల్చివేసిన వారిని అడుగగా రెండు గ్రామాల ప్రజలను బండ బూతులు తిట్టి భయభ్రాంతులకు గురి చేసిన చిత్తలూరి పద్మ, రాములు పై రెండు గ్రామాల ప్రజలు సంబంధిత మండల అధికారులకు ఈ విషయం చెప్పినా పట్టించుకోవడం లేదని, మండల జర్నలిస్టులను సంప్రదించగా రోడ్ల ఆక్రమణ, చెట్లను నరికి కాల్చివేసిన సంఘటనను, వాస్తవ పరిస్థితిని, ప్రయాణికుల ప్రాంగణాన్ని సగం వరకు మూసివేసి, ప్రయాణికుల ప్రాంగణం ముందు రాకపోకల ప్రయాణికుల కొరకు అదే ఎక్స్ రోడ్డులో ప్రతి శనివారం జరిగే కూరగాయల అంగడికి వచ్చి అమ్ముకునే వ్యాపారస్తులను రోడ్డు వెంట కూడా కూర్చొనివ్వడం లేదని, కూరగాయల సంతకు వచ్చే ప్రజల దాహాన్ని తీర్చుట కొరకు మంచినీటి సౌకర్యం కొరకు లక్ష్మాపురం గ్రామానికి చెందిన కొప్పుల ప్రవీణ్ కుమార్ రెడ్డి స్వచ్ఛందంగా తన సొంత ఖర్చులతో మంచినీటి ట్యాంకును నిర్మాణం చేపిస్తానని రెండు దఫాలుగా కట్టుబడి కొరకు పునాది తీసిన ఎడల దానిని పైవ్యక్తులు పూడ్చి వేశారు, ఎక్స్ రోడ్ లక్ష్మాపురం రెవిన్యూ, లక్ష్మాపురం గ్రామపంచాయతీ పరిధిలోనిది, లక్ష్మాపురం గ్రామపంచాయతీ ఉపాధి హామీ కూలీలు రోడ్ల వెంట మొక్కలు నాటుతుండగా వారిని నాటనివ్వని వ్యక్తిపై పత్రిక ముఖంగా రెండు దఫాలుగా ఇక్కడి పరిస్థితిని మొత్తం ప్రచురించి, సంబంధిత అధికారులతో మాట్లాడి వారికి పత్రికా ప్రకటనను సంబంధిత అధికారులకు వాట్సాప్ చేసిన రిపోర్టర్లతో, అటు ప్రజలతో, ఇరేగ్యులర్గా ఆర్అండ్ బి డిఈఈ, పంచాయతీరాజ్ డిఈఈ సమాధానం చెప్పగా ఇట్టి విషయాన్ని గ్రీవెన్స్ డే లో జిల్లా కలెక్టర్ ని సంప్రదించి వినతిపత్రం సమర్పించటం జరిగింది. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి సంబంధిత అధికారులకు నోటీసులు పంపితే, ఫీల్డ్ కు వచ్చి పంచనామ చేయకుండా రోడ్లను ఆక్రమించి, చెట్లను నరికి కాల్చివేసిన వారిపై చర్యలు తీసుకోకుండా, ఈ సమస్య మనకెందుకులే, వీరితో మనకెందుకు గొడవలు, అనే ఆలోచనతో తూతూ మంత్రంగా నిందితులతో ఫోనులో మాట్లాడి, నిందితులు చెప్పిన విషయాన్ని అదే నిజంగా మళ్లీ జిల్లా కలెక్టర్ కు రిటన్ గా రాసి పంపడం జరిగింది. మేము ఎన్నిసార్లు సమస్యలు తెలియజేసిన అధికారులు కేవలం మాటలు మాత్రమే చెబుతున్నారు కానీ వారిపై మాత్రం చర్యలు తీసుకొనలేవడం లేదని ప్రజలుకోరుతున్నారు. రోడ్ల ఆక్రమణను అరికట్టక పోతే, రోడ్ల వెంట చెట్లను సంరక్షించకపోతే, ఇక ఆక్రమణదారులకు అడ్డుకట్టే ఉండదని ప్రజలు



అంటున్నారు. ఆర్అండ్ బి శాఖ, పంచాయతీరాజ్ శాఖలు సంబంధిత రెవిన్యూ శాఖకు, పై సంబంధిత విషయాన్ని లిఖితపూర్వకంగా రిపోర్టు చేసిన ఎడల, అట్టి రోడ్డు బౌండర్ హద్దులను రెవిన్యూ శాఖ అధికారులు చూపిస్తారు. అట్టి విషయాన్ని సంబంధిత శాఖలు రెవిన్యూ డిపార్ట్మెంట్ ఇచ్చిన పంచనామా రిపోర్టును స్థానిక పోలీస్ స్టేషన్ లో ఇవ్వాల్సి ఉంది. అప్పుడు ప్రభుత్వం ఆస్తులు దుర్వినియోగం కాకుండా ఉండి ప్రభుత్వానికి చెందినవి ప్రజలకు ఉపయోగపడేటట్లుగా ఉంటుందని విశ్లేషకుల అభిప్రాయం. కనుక ఇదంతా మాకెందుకులే అని రీతిలో ఆర్అండ్ బి, పంచాయతీరాజ్ శాఖల అధికారులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని ప్రజలు తెలియజేస్తున్నారు. ఇట్టి విషయాన్ని పైఅధికారులకు తప్పుడు సమాచారాన్ని అందిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. కావున ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి సంబంధిత అధికారులపై తగు చర్య తీసుకొని, ఆర్అండ్ బి, పంచాయతీరాజ్ రోడ్ల ఆక్రమణలను కాపాడి, రోడ్ల వెంట ఉన్న చెట్లను నరికి కాల్చివేసిన వ్యక్తిపై చట్టరీత్యా తగు చర్య తీసుకొనగలరని ప్రజలు కోరుతున్నారు.

## వరంగల్ కమిషనరేట్ పరిధిలో కొలువు దీరిన

# 6683 గణేష్ విగ్రహాలు

### వరంగల్ సీపీ

**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 6683 గణపతి ప్రతిమలు పూజలందుకుంటున్నాయని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. గణపతి నవరాత్రులను పురస్కరించుకోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రశాంతవంతమైన వాతవరణంలో గణపతి నవరాత్రులు కోనసాగుతున్నాయని. వినాయక చవితి పండుగ కొద్ది రోజుల ముందు నుండే వరంగల్ పోలీసుల ప్రజల గణపతి మండపాలన నిర్వహణపై నిర్వహకులతో పాటు ప్రజలు అవగాహన కల్పించడంతో గతంలో ఎప్పుడు లేని విధంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 6683 విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో సెంట్రల్ జోన్ పరిధిలో 2675 విగ్రహాలను నెలకోల్పడగా, ఈస్ట్‌జోన్ పరిధిలో 2043 విగ్రహాలు, లాగే వెస్ట్ జోన్ పరిధిలో 1945 విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగింది. గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరంలో 50%శాతం అధికంగా గణేష్ మండళ్ళు ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యంగా ప్రజలు, మండప నిర్వహకులు సైతం




పోలీసుల పిలుపునందుకోని 6526 విగ్రహాలకు సంబంధించిన పూర్తి వివరాలను పోలీస్ ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవడం విశేషం. విగ్రహాల సంఖ్య పెరిగిన సంబందిత స్టేషన్ పోలీస్ అధికారులు, సిబ్బంది మాత్రం మరింత ఉత్సహంతో తమ పరిధిలోని ప్రతి గణపతి నవరాత్రి మండళ్ళను సందర్శించడం పాటు, నిర్వహకులు ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాట్లపై పోలీసులు క్షేత్ర స్థాయిలో పరిశీలించడంతో పాటు నిర్వహకులకు పలు సూచనలు చేయడంతో పాటు. ఏర్పాటు చేసిన గణపతి విగ్రహాల ప్రదేశం వివరాలను ఖచ్చితం తెలుసుకోనేందుకుగాను స్థానిక పోలీసులు స్టేషన్ పరిధిలో విగ్రహాల వివరాలను జియో ట్యాగింగ్ చేయడం జరిగింది. ఈ ఏడాది మొత్తం 6354పైగా విగ్రహాలను జియో ట్యాగింగ్ చేయడం జరిగింది. దీని ద్వారా స్థానిక పోలీస్ అధికారులు పెట్రొలింగ్ సిబ్బంది సైతం పగలు, రాత్రి సమయాల్లో గణపతి మండపాలను సందర్శించడంతో పాటు ఈ మండపాలలో ఏర్పాటు చేసిన పాయింట్ బుక్‌ల్లో పెట్రో సిబ్బంది సంతకాలు చేయడం ద్వారా మండప నిర్వహకులను సైతం అప్రత్తం చేయడం జరుగుతోంది. అలాగే ప్రధానం ప్రతి స్టేషన్ అధికారి తమ పరిధిలో నెలకొల్పబడిన గణేష్ విగ్రహాలను సందర్శించడంతో పాటు, నిర్వహకులను ఎప్పటికుప్పుడు తగిని రీతిలో సూచనలు చేస్తున్నారు. ఇదే రీతిలో త్వరలో నిర్వహించబడే నిరజ్జనం కార్యక్రమానికి సైతం మండప నిర్వహకులు, ప్రజలు సైతం పోలీసుల సూచనలను పాటిస్తూ నిమజ్జన కార్యాక్రమాన్ని విజయవంతం చేయగలరని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

## ఇండియన్ ఎన్విరాన్ మెంట్ సోషల్ ఫోరం

### జిల్లా అధ్యక్షుడిగా జిట్టగోని వెంకటేశం



**మునుగోడు,అక్షిత ప్రతినిధి:** ఇండియన్ ఎన్విరాన్ మెంట్ సోషల్ ఫోరం పర్యావరణ ఉద్యమసంస్థ నలగొండ జిల్లా అధ్యక్షుడిగా జిట్టగోని వెంకటేశం ను ఆదివారం ఇండియన్ ఎన్విరాన్ మెంట్ సోషల్ ఫోరం జీడిమెట్ల రవీందర్ రాష్ట్ర అధ్యక్షులు సలహాతోప్రధాన కార్యదర్శి డాక్టర్ తోట నరసింహ చారి మునుగోడు నియోజకవర్గ కేంద్రంలోనియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతూ సమాజ అభివృద్ధి కోసం సామాజిక సేవలను చేసే విధంగా కొనసాగాలని ఆయన సూచన చేశారు .ఈ సందర్భంగా జిట్టాగోని వెంకటేశం నియామకానికి సహకరించినవారికి ధన్యవాదాలు తెలిపారు వారి వెంట ఐతరాజు సత్యం తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ యూత్ అసోసియేషన్ వినాయక కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం

**అడ్డగూడూరు, అక్షిత ప్రతినిధి :** అడ్డగూడూరు మండలం చిర్రగూడూరు గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా లైన్స్ యూత్ అసోసియేషన్ వినాయక కమిటీ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వినాయక





మండపం దగ్గర కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ప్రారంభిచారు. ఈ అన్నదాన కార్యక్రమానికి చిర్రగూడూరు గ్రామ పెద్దలు,ప్రజలు, యువకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కూటి కంటి రమేష్, ఖమ్మంపాటి ఉపేందర్, చిత్తలూరు లింగయ్య, మందుల సోమయ్య,చౌగాని యాదగిరి, సోం సాయిలు, కృష్ణ, రాము, రాజశేఖర్, అనిల్, శేఖర్, నరసింహ, రఘువర్ధన్, సోం శేఖర్, సూర్యవంశీ, చింటూ శ్రీకాంత్ సూర్య ప్రసన్న, శివకుమార్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## క్రిమినల్ ట్రైబ్ చట్టం రద్దు చేసిన సందర్భంగా ఎరుకల సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ



**అడ్డగూడూరు, అక్షిత ప్రతినిధి :** అడ్డగూడూరు మండల కేంద్రంలో మండల ఎరుకల సంఘం అధ్యక్షుడు మానుపాటి అంజయ్య ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. 1952 ఆగస్టు 31న క్రిమినల్ ట్రైబ్ అనే చట్టం రద్దు చేయబడిన దినాన్ని పురస్కరించుకొని, ఎరుకల తెగ బానిస కాదని విరోచితమైన విజ్ఞానం చరిత ఎరకల సమాజానికి ఉందని జెండా ఆవిష్కరించడం జరిగిందని అన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులు సుల్తాన్ రామస్వామి, రాష్ట్ర మహిళా కమిటీ సభ్యురాలు సుల్తాన్ విజయలక్ష్మి, మండల కమిటీ గౌరవ అధ్యక్షులు సుల్తాన్ యాదగిరి, మండల ఉపాధ్యక్షులు బెల్లంకొండ స్వామి, మండల సహాయ కార్యదర్శి బెల్లంకొండ యాదయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు రస్తపురం నరసింహ, కమిటీ సభ్యులు మానుపాటి వెంకన్న, భిక్షం, పరమేష్, మచ్చ గిరి, యాదగిరి,వెంకన్న, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లిలో అన్నదానం ప్రారంభించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల

**ఖమ్మం/అక్షిత బ్యూరో :** నేలకొండపల్లి శ్రీరామ్ గోల్డ్ ఫైనాన్స్ వీధిలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా 1500 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిం చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు



బొడ్డు బొందయ్య బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెర్రిపోతుల సత్యనారాయణ మాజీ మార్కెట్ చైర్మన్ శాఖమూరి రమేష్ పాలేరు నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షుడు బచ్చలకూరి నాగరాజు కొడాలి గోవింద రావు ఖమ్మం జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు బోయిన వేణు యూత్ సభ్యులు జెర్రిపోతుల అంజని నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడవల్లి నాగరాజు వంగవీటి నాగేశ్వరరావు బోయినపల్లి శీను సోమన బోయిన సాయి నవీన్ రాయపూడి రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక



## అరుణ చిత్రపటానికి నివాళులు



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ పట్టణంలో మెయిన్ బజార్ కు చెందిన మిట్టపల్లి త్రినాథ్ సతీమణి అరుణ ఇటీవల మృతి చెందారు. ఆదివారం వారి నివాసం వద్ద ఏర్పాటు చేసిన దశదినకర్మలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు పాల్గొన్నారు. అరుణ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి పూలమాలతో నివాళి అర్పించారు. అనంతరం మిట్టపల్లి త్రినాథ్ కుటుంబ సభ్యులను పరమర్శించారు. భాస్కర్ రావు వెంట తిరందాస్ విష్ణు, త్రినాథ్ కుటుంబ సభ్యులు, తదితరులు ఉన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై బిజెపి శిఖండి పాత్ర

**:సిపిఐ నేత దండు**




**సత్తుపల్లి, అక్షిత న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల విషయంలో బిజెపి పార్టీ శిఖండి పాత్ర పోషిస్తూ వెనుకబడిన తరగతుల వారికి జనాభా ప్రాతిపదికన రాజ్యాంగ బద్దంగా దక్కాల్సిన బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడుతుందని ఇదే పద్ధతి కొనసాగితే తెలంగాణలో బిజెపికి ఘోరీ కట్టడం ఖాయమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ హెచ్చరించారు.సత్తుపల్లి నియోజకవర్గంలో త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా పార్టీ శ్రేణులతో సమావేశాలు నిర్వహిస్తున్న క్రమంలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు ఇవ్వడానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముందుకు వచ్చి అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్ కు పంపడం, మరలా అసెంబ్లీలో తీర్మానం చేసిన అనంతరం ప్రభుత్వ జీవో విడుదల చేయడం శుభపరిణామని బీసీ రిజర్వేషన్ల పట్ల కాంగ్రెస్ పార్టీ చిత్త శుద్ధితో పని చేస్తున్నందుకు సిపిఐ పార్టీ ధన్యవాదాలు తెలుపుతుంది అని,కాంగ్రెస్ పార్టీ కి తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీల పట్ల ఉన్న ప్రేమ దీనిని బట్టి అర్ధమవుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ బీసీలకు న్యాయం చేయాలని ఒకపక్క ప్రయత్నం చేస్తుంటే కేంద్రంలో అధికారం లో ఉన్న బిజెపి పార్టీ శిఖండి పాత్ర పోషిస్తూ గవర్నర్ ను సైతం అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేస్తుందని ఇప్పటికైనా కుట్రలు కుతంత్రాలు మానుకొని వెనుకబడిన వర్గాల వారికి న్యాయంగా ,రాజ్యాంగ బద్దంగా జనాభా ప్రాతిపదికన రావాల్సిన బీసీ రిజర్వేషన్ల వాటా విషయంలో బిజెపి పార్టీ, ప్రధాని నరేంద్ర మోడీ తన పద్ధతి మార్చుకొని గవర్నర్ చేత ఆమోదింపచేసి పార్లమెంటులో బిల్లు పాస్ చేయించి రాష్ట్రపతి చేత ఆమోద ముద్ర వేయించడం ద్వారా బీసీలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా దేశంలో కుల గణన చేపట్టి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ప్రకటించాలని తద్వారా బీసీ ఎస్సీ ఎస్టీలకు న్యాయం చేయాలని దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు..

## నేరేడుచర్ల భవన నిర్మాణ కార్మిక సంఘం

# నూతన కమిటి ఎన్నిక

**అధ్యక్షుడుగా యారవ శ్రీనివాస్.**

**ప్రధాన కార్యదర్శిగా షేక్ సత్తార్.**

**కోశాధికారిగా గుంజ రవీందర్ ఏకగ్రీవ ఎన్నిక.**



**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.** నేరేడుచర్ల భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు అనుబంధం) నూతన మండల అధ్యక్షుడిగా యారవ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా షేక్ సత్తార్, కోశాధికారిగా గుంజా రవీందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం అధ్యక్షుడు యారవ శ్రీనివాస్ అధ్యక్షతన పూర్తి కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షుడిగా పారేపల్లి శేఖర్ రావు,ముఖ్య సలహాదారులుగా షేక్ చిన్న ఖాజా వలి,నకిరేకంటి కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా షేక్ షరీఫ్,తుడుం అజయ్ కుమార్,సహాయ కార్యదర్శులుగా షేక్ సైదా,పఠాన్ కరీముల్లా,గుంజ బిక్షం,సహాయ కోశాధికారిగా నీలా రామ్మూర్తి, ఆర్గనైజర్ గా బొమ్మ మట్టయ్య, సహాయ ఆర్గనైజర్ గా చింతల ఈశ్వరయ్య,కమిటీ సభ్యులుగా పటాన్ నాగుల్ మీరా,ఇంజమూరి వెంకన్న,సట్టు నాగరాజు,షేక్ రహీమ్ తుల్లా,షేక్ జానీ,మక్కల నాగమ్మ,జంపాల శ్రీనివాస్, నన్నేపంగ నరేష్,వేముల శివ,కుర్రి శ్రీనులను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.

ఈ సందర్భంగా అధ్యక్షుడు యారవ శ్రీనివాస్ మాట్లాడుతూ... భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులందరూ భవన నిర్మాణ రంగాన్ని నమ్ముకొని జీవిస్తున్న కార్మికుల పెండింగ్ క్లైమ్లను తక్షణమే పరిష్కరించాలన్నారు.55 సంవత్సరాలు దాటిన భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్ ఇవ్వాలని,పనిముట్ల కొనుగోలుకు ఆర్థిక సహాయం అందించాలన్నారు. వెల్ఫేర్ బోర్డు ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా సంక్షేమ పథకాలను అందించాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు నిత్యం కృషి చేస్తానన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీకి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్,భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.



## వేములపల్లిలో రాహుల్ దిష్టిబొమ్మ దగ్ధం

**కాంగ్రెస్ కుట్ర రాజకీయాలు మానుకోవాలి**



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** బిజెపి వేములపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో పార్టీ మండల అధ్యక్షులు పెదమాం భరత్ ఆధ్వర్యంలో ఆదివారం రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ బీహార్ లో జరిగిన రాహుల్ గాంధీ యాత్రలో ఈ దేశ ప్రధాని నరేంద్ర మోడీ మీద అలాగే వారి అమ్మ మీద రాహుల్ గాంధీ చేసిన వాక్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. దేశ ప్రధాని మీద ప్రతిపక్ష నాయకుడు అనాలోచితంగా వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని నరేంద్ర మోడీని రాజకీయంగా ఎదుర్కొనే శక్తి లేక మానసికంగా దెబ్బతీసే కుట్రలకు కాంగ్రెస్ తెరలేపిందని రాష్ట్రపతి ద్రౌపది మూర్ముపై గతంలో సోనియాగాంధీ అవమానపరిచేలా మాట్లాడారని రాజకీయంగా ఎదుర్కొనే శక్తి లేని కాంగ్రెస్ కుట్ర రాజకీయాలకు పాల్పడుతుందని ఆరోపించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ఆలోచన మార్చుక పోతే దేశ ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ చిర్ర సాంబమూర్తి కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు చల్లమల్ల సీతారాంరెడ్డి, జవ్వాజి సత్యనారాయణ, పెదమాం వెంకన్న మండల నాయకులు బోల్లేదు లవయ్య జెర్రిపోతుల శోభన్ బాబు, చక్కని ఉపేం దర్, మజ్జిగపు రాంరెడ్డి ఎరుపుల వెంకటయ్య, ఈట మహేష్, అనిల్ కుమార్, కందాటి రమేష్ రెడ్డి, నరేష్, మహేష్ శివ, కార్తీక్, మధు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాహుల్ గాంధీ కి లేఖలు



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం నగరం లో అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు లోక సభ ప్రతిపక్ష నాయకుడు సీనియర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ కి పోస్ట్ కార్డ్ పై మన తెలంగాణ ఉద్యమ కారులకు గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలైనా ప్రతి తెలంగాణ ఉద్యమ కారుడికి 250 గజాల స్థలాన్ని గృహ నిర్మాణం కోసం 10 లక్షల రూపాయలు నగదు పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని తమ మానిఫెస్టో లో పొందుపరచారు. ఈ హామీలను అమలుచేయాలని రాసి పోస్ట్ బాక్స్ లో వేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డా. కేవి కృష్ణారావు ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య అర్వపల్లి విద్యాసాగర్ పగడాల నరేందర్ బచ్చల పద్మచారి షేక్ నాగులు మీరా సయ్యద్ బురాన్ బాలిని భాస్కర్ రెడ్డి భూక్యా శ్రీనివాస్ నాయక్ బాథావత్ రాంబాబు గోపయ్య గౌడ్ దొడ్డ శ్రీనివాస్ రెడ్డి అజ్మీరా వీరన్న యాకూబ్ పెళ్ళూరు విజయ్ కుమార్ అల్లిక సంతోష్ యాదవ్ రెడ్డబోయిన వరలక్ష్మి కొరివి ధనలక్ష్మి నారపొంగు సైదులు కడియాల వెంకటి లంజపెల్లి బాబు నాగేశ్వరరావు కామని అనంత లక్ష్మి ధనలక్ష్మి స్వరూప కమలమ్మ ఆకారపు కృష్ణవేణి యాకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# 11 గుంటల భూ వివాదంలో వ్యక్తి మృతి

**మరో మహిళ పరిస్థితి విషయం**

**గొడ్డలితో నరికి చంపిన దయాధులు**

**అడ్డు వచ్చిన వారినీ వదలని వైనం**

**ఆస్తుల కోసం తగ్గుతున్న మానవ సంబంధాలు**

**గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు**

**గ్రామంలో కొనసాగుతున్న పోలీస్ పికెటింగ్**





**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :** దండుమైలారంలో ఆదివారం దారుణ హత్య చోటు చేసుకుంది. 11 గంటల భూ వివాదంలో ఒక వ్యక్తి మృతి. మరో మహిళ ప్రాణాపాయ స్థితిలో కొట్టు మిట్టాడుతుంది. పలువురికి గొడ్డలి గాయాలతో ఆసుపత్రులు పాలయ్యారు. దాంతో దండు మైలారంలో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. ఇరు వర్గాల ఒకరిపై ఒకరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసుకున్నారు. దాంతో గ్రామంలో ఉధృత పరిస్థితులు నెలకొన్నాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశారు. మరోవైపు హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని, వారికి ప్రోత్సహించిన వారిపై సైతం హత్య కేసు నమోదు చేయాలని గ్రామస్తులు మూకుమ్మడిగా డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు కథనం మేరకు వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

దండుమైలారం గ్రామానికి చెందిన గుదేటి జంగయ్య అనే వ్యక్తికి సర్వేనెంబర్ 156, 158, 159లో 18 ఎకరాల 12 భూమి కలదు. ఈయనకు గుదేటి నరసింహ, గుదేటి మల్లయ్య, గుదేటి యాదయ్య, గుదేటి జంగయ్య అనే నలుగురు కొడుకులున్నారు. ఒక్కో భాగానికి నాలుగు ఎకరాల 23 గుంటల భూమి రావాల్సి ఉంది. గుదేటి మల్లయ్య, గుదేటి జంగయ్య అనే కొడుకులకు 11 గంటల భూమి తక్కువగా వచ్చింది. గుదేటి నరసింహ, గుదేటి యాదయ్య అనే ఇద్దరు కొడుకులకు అదనంగా 11 గుంటల భూమి ఉంది. ఈ విషయమై గత రెండు, మూడు సంవత్సరాలుగా దాయాదుల గొడవ కొనసాగుతోంది. ఇటీవల ఇరువురు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కూడా చేసుకున్నారు.

కాగా గుదేటి మల్లయ్య, గుదేటి జంగయ్య కుమారులు ఈ భూమి విషయమై నరసింహ, యాదయ్య వారసులను అడుగుతూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో ఇరువురు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసుకున్న తరుణంలో మా భూమి పైకి ఎవరు వెళ్లకుండా 145 సెక్షన్ అమల్లో ఉంది. కాగా ఆదివారం గుదేటి నరసింహ, గుడి యాదయ్య వారసులు సదరు వివాదాస్పదమైన భూమిలోకి వెళ్ళి నాట్లు వేస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న గుదేటి మల్లయ్య, గుదేటి జంగయ్య వారసులు బాలరాజు, ధనరాజు, వెంకటరాజు, పావని, మంజుల అడ్డుకునేందుకు అక్కడకు వెళ్లారు. దాంతో ఒక్కసారిగా గుదేటి నరసింహ, గుదేటి యాదయ్య వారసులైన గులేటి బాలరాజు, శ్రీశైలం, యాదయ్య, లింగస్వామి, ప్రసాద్, పద్మ, అర్చన, దేవకమ్మ, పారిజాతలు కలిసి ఒక్కసారిగా గుదేటి బాలరాజుపై గొడ్డలతో నరికారు. విచక్షణ రహితంగా నరికి చంపారు. బాలరాజుపై జరుగుతున్న దాడిని అడ్డుకోబోయిన బాలరాజు తమ్ముని భార్య మంజులను సైతం వదల లేదు. ఆమెపై కూడా గొడ్డలితో దాడులు చేశారు.

ఈ దాడిలో గుదేటి బాలరాజు అక్కడికక్కడే తీవ్ర గాయాలతో పడిపోయాడు. అడ్డుపోయిన వెంకటరాజు, పావనిపై సైతం గొడ్డలి, ఇతర మారణాయుధాలతో దాడులకు పూనుకున్నారు. దాంతో వారు తీవ్ర గాయాలయల పాలయ్యారు. రక్తపు మడుగుల్లో పడిపోయిన బాలరాజును ఇబ్రహీంపట్నం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. గాయాల పాలైన వారు సైతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా మంజుల పరిస్థితి విషమంగా ఉండడంతో ఇబ్రహీంపట్నం ప్రైవేటు ఆసుపత్రి నుంచి నగరంలోని మరో ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మంజుల పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో పైన పేర్కొన్న నరసింహ, మల్లయ్య వారసులపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతుని సోదరులు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉన్నట్లు ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు తెలిపారు. ఇదిలా ఉంటే మల్లయ్య, జంగయ్య వారసులు సైతం తమపై దాడులు చేసినట్లు ఈ దాడిలో శ్రీశైలం, బాలరాజు, లింగస్వామి, యాదయ్య, పారిజాతలకు సైతం తీవ్ర గాలైనట్లు తెలుస్తోంది. వారు కూడా ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్నారు. మృతదేహాన్ని ఉస్మానియాకు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

**పోలీస్ పికెటింగ్..**

గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు సారధ్యంలో పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశారు. ఇటు ఈ దాడిలో తీవ్రంగా గాయాలపాలై చికిత్స పొందుతున్న ఆసుపత్రుల వద్ద సైతం పోలీస్ టికెట్ కొనసాగుతోంది. మరోవైపు మంజుల ఆరోగ్య పరిస్థితి సైతం ఆందోళనకరంగా ఉన్నట్లు పుకారు సికార్లు చేస్తున్నడంతో మరింత పోలీసు బందోబస్తును పెంచారు. ఎప్పటికప్పుడు ఇరు వర్గాలకు సంబంధించిన నాయకులతో చర్చలు జరుపుతూ శాంతియుత వాతావరణ కల్పించేందుకు ఏసీపీ ప్రయత్నాలు చేస్తున్నారు.

# వైదేహి టౌన్ షిప్‌లో గణేష్ ఉత్సవాలు



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ పట్టణంలో రవీంద్ర నగర్ కాలనీలో వైదేహి టౌన్ షిప్ లో గణేష్ నవరాత్రోత్సవాల్లో భాగంగా ప్రతిష్టించిన గణనాథుడి విగ్రహం వద్ద మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు పూజ నిర్వహించారు. అనంతరం సదరు టౌన్ షిప్ కమిటీ వారు నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో భాస్కర్ రావు పాల్గొన్నారు. భాస్కర్ రావు వెంట టీఎస్ ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహా రెడ్డి, వింజం శ్రీధర్, శ్రీనివాస్, జిన్నె శ్రీనివాస్ రెడ్డి, వింజం రాజేంద్రప్రసాద్, టౌన్షిప్ గణేష్ నవరాత్రుల కమిటీ సభ్యులు, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

# వివిధ పార్టీల నుండి బి ఆర్ ఎస్ పార్టీ లో భారీగా చేరికలు..




**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** మసీదుబండ బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో గోపినగర్ రమేశ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నాయకులు మారబోయిన రవి యాదవ్ సమక్షంలో భారీ ఎత్తున చేరికలు జరిగాయి.ఈ భారీ చేరికల అనంతరం మారబోయిన రవి యాదవ్ చేరిన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రమంతా కాంగ్రెస్ పార్టీ పాలన కంటే బి ఆర్ ఎస్ పార్టీ పాలన బాగుంది అని కితాబు ఇచ్చినారు. అందుకే ప్రతిపక్షం లో ఉన్న పార్టీ కీ ఇంతలా ఆదరణ లభించడం కేసీఆర్ పాలనా దక్షత కీ నిదర్శనం అని తెలిపారు. బి ఆర్ ఎస్ పార్టీ కేసీఆర్ నాయకత్వం ఎల్లప్పుడు తోడుగా ఉంటుంది . మీరు నమ్మి ఓటేసిన నాయకులు మిమ్మల్ని వదిలేసి పోయిన మీరు అధైర్య పడాల్సిన అవసరం లేదు అని, మీకు శేరిలింగంపల్లిలో నేను అండగా నిలుస్తా అని, మాకు మీకు కెసిఆర్ , బి ఆర్ ఎస్ పార్టీ తోడుగా ఉంటుంది. పార్టీలు మారిన నాయకులతో మీరు లేకుంటా మమ్మల్ని నమ్మి మా వెంట వచ్చినందుకు మీకు ఎప్పుడు ఈ మారబోయిన రవి యాదవ్ తోడుగా ఉంటానని మాటిస్తున్నాను అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక ధన్యవాదములు. ఈ కార్యక్రమంలో కే ఎన్ రాములు,మల్లేష్ ముదిరాజ్, గడ్డం శ్రీనివాస్, శ్రీకాంత్ యాదవ్, శ్రీశైలం యాదవ్,వెంకట్ రెడ్డి,సాయి నందన్ ముదిరాజ్,ప్రభాకర్ గౌడ్, కొండకల శ్రీనివాస్, గంగాధర్ గౌడ్, నవీన్ గౌడ్, మున్నా,పవన్, స్వామినాధన్,స్వామి, రమేష్, శ్రీను రవి, సందీప్, రాజు, హరిబాబు, మాధవ, సాయినాథ్, అభిషేక్, శ్రవణ్, పునీత్, శ్రీనివాస్, రాహుల్,విమల, సురేష్, శ్రీనివాస్,సతీష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# దాదా హాజత్ ఉర్సు



**ఉత్సవాలకు సర్వం సిద్ధం**

**సింగూర్ లో 5 నుంచి 7 వరకు ఉత్సవాలు**

**ఏర్పాట్లు పూర్తి**

**పీఠాధిపతి మహ్మద్ అబిద్ హుస్సేన్ సత్తరుల్ ఖాద్రీ సహేబ్**



**పుల్కల్, అక్షిత ప్రతినిధి :** పుల్కల్ మండల పరిధిలోని సింగూర్ గ్రామంలో ఈనెల 5 నుంచి 7 వరకు దాదా హాజత్ 80వ ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు దర్గా పీఠాధిపతి మహ్మద్ అబిద్ హుస్సేన్ సత్తరుల్ ఖాద్రీ సహేబ్ ఒక ప్రకటనలో తెలిపారు. గత 80వ సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఉత్సవాలు కుల, మతాలతకు అతీతంగా వేలాది మంది భక్తులు హాజరౌతారు. ఉత్సవంలో ఎటు వంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. దర్గాను రంగురంగుల దీపాలతో అందంగా అలంకరిస్తారు. ఎంతో పవిత్రత కల్గిన గంధం, చాదర్ ఇంటి నుండి తీసుకొని దర్గాలోకి తీసికెళ్లి కీలక ఘట్టాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారు. 06వ తేదిన వాలీబాల్ పోటీలు నిర్వహిస్తారు. సాయంత్రం నాతే మై ఫీల్ సమ, అన్నదాన కార్య క్రమం ఉంటుదన్నారు. ముఖ్య అతిథులు అన్నసాగర్ పీఠాధిపతి హజ్రత్ సుఫీ షా మహ్మద్ ఖలీల్ హుస్సేన్ ఉర్ఫ్ జహీద్ హుస్సేన్ సత్తరుల్ ఖాద్రీ పాల్గొంటారని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మట్టిని తొలగించి నీటిని నింపారు



మొయినాబాద్, అక్షిత న్యూస్ : మొయినాబాద్ మున్సిపాలిటీ అజీజ్ నగర్ గ్రామంలో నెలరోజుల క్రితం మట్టి ఉన్నదాన్ని తీసివేసి అక్కడ నీళ్లు నిలబడేలా చేశారు. మున్సిపల్ అధికారులు కనీసం నీళ్లు పోవడానికి అయినా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడానికి అయినా అధికారులు స్పందించడం లేదు. దీనివలన అక్కడ నీళ్లు నిలబడి దోమలు ఎక్కువగా వాలి పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలు అనారోగ్యాలకు గురికాకముందే చర్యలు తీసుకోవాలని అక్కడి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు వినతి మొరపెట్టుకున్న పుట్టించుకోవడం లేదు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పరిశీలన



రామన్నపేట అక్షిత ప్రతినిధి మండలంలోని వెల్లంకి గ్రామంలో ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశానుసారం మాజీ ఎంపిటిసి తిమ్మాపురం మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలోఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. గ్రామంలో 52 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా 38 ఇండ్లు నిర్మాణ దశలో (బిస్మెంట్, పిల్లర్లు పూర్తయినవి) ఉన్నాయి. కమిటీ సభ్యులు నిర్మాణ దశలో ఉన్నఇ ఇండ్లను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయించి నందుకు స్థానిక ఎమ్మెల్యే వీరేశంకు, సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇల్లు కట్టుకోవడానికి, ఎమ్మెల్యే వేముల వీరేశం పార్టీలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తుంటే ప్రతిపక్షాలు మాత్రం ఇండ్ల నిర్మాణం జరగట్లేదని దుష్ప్రచారం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలు ప్రభుత్వం పైన బురదజల్లే ప్రయత్నం ఆపివేయాలని కమిటీ సభ్యులు ప్రతిపక్షాలకు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిటిపాముల పెద్దులు , కార్యదర్శి నిమ్మల మధు,మాజీ ఎంపిటిసి శేఖర్ గౌడ్, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు గంజి చక్రపాణి, కనతాల భాస్కర్ రెడ్డి, నకిరేకంటి ఎల్లయ్య, రుద్ర వెంకటేష్, సాగర్ల సైదులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయోమయంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ

# దరఖాస్తుదారులు

**ఎటు తేల్చని ప్రభుత్వం రాజకీయాలె కారణమా,**

**పారదర్శక నియామకాలు, చేపడుతారా అనే అనుమానాలు ఉత్పన్నం**

వరంగల్, అక్షిత బ్యూరో: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నుండి జూలై 20వ తేదీన 33 జిల్లాలకు సంబంధించి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ లు సభ్యులు అలాగే జువైనల్ జస్టిస్ బోర్డ్ సభ్యుల నియమకానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నుంచి నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా గతంలో నియమించబడ్డ కమిటీలు వాటి కాళ్ల పరిమితి పూర్తయి ఏడాది దాటింది. దానికి అనుగుణంగా నోటిఫికేషన్ విడుదల చేసిన ప్రభుత్వం ఆగస్టు 8 వరకు దరఖాస్తులు చేసుకు నేందుకు అవకాశం కల్పించింది.

దీనికిగాను 33 జిల్లాలకు సంబంధించిన చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఐదుగురు సభ్యులు ఇద్దరు జేజేవీ మెంబర్లను కలుపుకొని జిల్లాకు ఏడుగురు చొప్పున 33 జిల్లాలకు కమిటీలను నియమిం చేందుకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే విధంగా నోటిఫికేషన్ లో వివరాలు పొందుపరి చారు. ఆఫ్లైన్లో దరఖాస్తులు స్వీకరించబడవని ఆఫ్లైన్లో వచ్చిన దరఖాస్తులను పరిగణలోకి తీసుకోరని నోటిఫికేషన్ లో పేర్కొన్నారు. నోటిఫికేషన్ లో ఇచ్చిన విధంగా దరఖాస్తుదారులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొని 23 రోజులు గడిచినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏ విధమైన సమాచారం సభ్యులకు అందించడం లేదు. దాదాపుగా రాష్ట్రవ్యాప్తంగా 2000 పైగా దరఖాస్తులు వచ్చినట్లు నామమాత్రపు సమాచారం ఇస్తున్నారు. కానీ దరఖాస్తులు చేసుకున్నది రెండు వేల మంద లేదా ప్రతి సభ్యుడు ఐదు జిల్లాలకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉన్నది ద్వారా దరఖాస్తులు అన్ని కలిపి లెక్క చెబుతున్నారా అనే విషయం దరఖాస్తుదారులకు అర్థం కావడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా దరఖాస్తు చేసుకున్న బాలల మహిళల హక్కుల పట్ల పనిచేస్తున్న సంఘ సేవకులు సొసైయాలజీ, సోషల్ వర్క్,లా, టీచింగ్ ఫీల్డ్ లో అనుభవం ఉన్న అర్హత ఉన్న వారికి దరఖాస్తు చేసుకునే అవకాశం ఉన్నట్లు నోటిఫికేషన్ లో పేర్కొన్నారు. కానీ దరఖాస్తులు చేసుకొని ఎన్ని రోజులు గడుస్తున్నా ఏ విధమైన నిర్ణయాలు తీసుకోకపోవడం పట్ల గతంలో తెరాస ప్రభుత్వం వారికి అనుకూలంగా ఉన్న వారిని ఎస్పిపిసిఆర్, అలాగే జిల్లాల్లో తమకు నచ్చిన వారిని కమిటీల్లో నియమించుకున్నట్లే ప్రస్తుత ప్రభుత్వంలో కూడా తమకు నచ్చిన వారిని నియమించుకునేందుకు రాజకీయాలు చేస్తున్నట్లు పేరు చెప్పడానికి ఇష్టం లేని కార్యాలయ సిబ్బంది తెలుపుతున్నారు. గతంలో పనిచేసిన వారిపట్ల ప్రస్తుత ప్రభుత్వం అనుకూలంగా లేకపోవడం గత ప్రభుత్వంలో ఎన్నుకోబడ్డ కమిటీలు ఆ ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్నవారిని నియమించుకోవడం పట్ల ఇప్పుడు తీసుకున్న దరఖాస్తుల్లో తమకు నచ్చిన వారు ఉన్నారా లేదా కొన్ని పదవులు తమ ప్రభుత్వానికి పని చేసిన వారికి ఇచ్చేందుకు అవసరమైతే మరల దరఖాస్తులు తీసుకునేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నట్లు ఆ శాఖ మంత్రివర్యులు ములుగు ఎమ్మెల్యే సీతక్క దృష్టికి తీసుకు వెళ్లినట్లు సమాచారం.

గతంలో మాదిరిగా కాకుండా అనుభవము క్షేత్రస్థాయిలో బాలల పట్ల మహిళల పట్ల పూర్తిస్థాయి అవగాహన కలిగి మానవతా దృక్పథంతో వారికి సేవలందించే సభ్యులనే చేర్చుకోవాలని దరఖాస్తుదారులు మంత్రి కి ప్రభుత్వ ఉన్నతాధికారులకు వివిధ హోదాల్లో ఉన్న ఆ శాఖ పెద్దల దృష్టికి తీసుకు వెళ్లినట్లు దరఖాస్తుదారులు తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం రాజకీయాలకు సంబంధంలేని నిష్ణాతులైన అర్హత గల సభ్యులనే చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, జువైనల్ జస్టిస్ బోర్డ్, జె, జె, బి, యాక్ట్ ప్రకారం రాజకీయాలకు నేరారూపణలు ఉన్న వారికి గతంలో పనిచేసిన వారికి ఇంకా కాలయాపన చేయకుండా వెంటనే నోటిఫికేషన్లు పేర్కొన్న విధంగా నియమకాలు చేపట్టి పరీక్షలు నిర్వహించి మౌఖిక ఇంటర్వ్యూ నిర్వహించాలని దరఖాస్తులు చేసుకున్న సభ్యులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. గత ప్రభుత్వం మాదిరిగా రాజకీయ అండదండలతో కమిటీలను నియమిస్తే గత ప్రభుత్వంలో జరిగిన కమిటీల ద్వారా జరిగిన అనేక సమస్యలు మరల ఉత్పన్నమవుతాయని రాజకీయాలకు సంబంధం ఉన్న వారిని నియమించుకుంటే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అనుభవజ్ఞులైన వారిని చైల్డ్ వెల్ఫేర్ కమిటీలో నియమించుకొని బాధితులకు న్యాయం చేసే విధంగా చూడాలని దరఖాస్తుదారులు కోరుతున్నారు.

# పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలి

**4 వ రోజుకు చేరిన పాదయాత్ర**

**మాజీ జెడ్పిటిసి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి**

తిప్పర్తి, అక్షిత న్యూస్ అర్హులైన నిరుపేదలు, దళితులకు ఇండ్ల స్థలాలు ఇండ్లు ఇవ్వాలని, తిప్పర్తిలో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి చేసి అర్హులైన పేదలకు ఇవ్వాలని తిప్పర్తి మాజీ జడ్పిటిసి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సీపీఎం తిప్పర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా సమస్యలపై అధ్యయన పాదయాత్ర నాలుగో రోజు తిప్పర్తికి చేరుకుంది. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తిప్పర్తిలో గతంలో దళితులకు ఇండ్ల స్థలాలు ఇవ్వడం జరిగిందని ఇచ్చిన స్థలానికి దారి లేక అక్కడ ఉండే వసతులు లేక ఎవరు వెళ్లకపో వడంతో మళ్లీ ప్రభుత్వమే తీసుకుందని వెంటనే నిరుపేదలైన దళితులకు అర్హులైన పేదవారికి ఇండ్లు ఇండ్ల స్థలాలు అన్ని వసతులు ఉన్న చోట ఇవ్వాలని తిప్పర్తిలో నిర్మాణంలో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పూర్తి చేసి అరులైన వారికి ఇవ్వాల ని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలకు మండల కేంద్రంలో బాత్రూములు లేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సులబ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని అదేవిధంగా గ్రామంలో మురికి నీరు, కుంటల నుంచి వచ్చే నీరు సరైన మోరీలు కాలువలు లేక రోడ్ల మీదకి వస్తున్నాయని వెంటనే నూకలవారి గూడెం నుంచి వచ్చే వరద నీరు కోసం సబ్ స్టేషన్ ప్రాంతంలో బ్రిడ్జిని ఏర్పాటు చేసి ఆ నీరును తిప్పలమ్మగూడెం చెరువులోకి పోయే విధంగా చేయాలని అన్నారు. గ్రామాలలో సిసి రోడ్లు లేని ప్రాంతంలో సిసి రోడ్లు వేయాలని మురికి కాలువలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ అధ్యయన పాదయాత్ర సందర్భంగా వచ్చిన సమస్యలపై సెప్టెంబర్ ఒకటో తేదీన తిప్పర్తి మండల ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా ఉంటుందని ధర్నాకు మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాయం పాదయాత్ర బృందం సభ్యులు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి మండల కార్యదర్శి మన్నెం బిక్షం నాయకులు గండమళ్ళ రాములు దొంగరి వెంకన్న భీమగాని గణేష్ అకటి లింగయ్య, జంజిరాల సైదులు, పోకల శశిధర్, జంజరాల ఉమా, మంత్రాల మంగమ్మ, మైనం శివ ప్రసాద్, శరత్, ఝాన్సీ నవీన్ రాజేష్ అచ్యుత్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత జీవితం.. ప్రజాసేవకు అంకితమవ్వాలి

### నిస్వార్థ సేవకు ఘన సన్మానం

### ఘనంగా కస్తాల సత్యనారాయణ ఉద్యోగ విరమణ వేడుక



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ తెలంగాణ గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ ఉద్యోగ విరమణ కార్యక్రమం ఖమ్మం జిల్లా ఐడిఓసి కార్యాలయంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమం తొలి పలుకులు తెలంగాణ హాస్టల్ వెల్ఫేర్ ఫోరం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ ఉద్యోగ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు మాజీ ఎమ్మెల్యే (మధిర) కొండబాల కోటేశ్వరరావు పి శ్రీనివాసరెడ్డి అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు ఇతర అధికారులు అదేవిధంగా టీఈజేఏసీ టిజిఓ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్య క్రమాన్ని నిర్వహించారు. నిరుపేద రైతు కుటుం బంలో జన్మించిన కస్తాల సత్యనారాయణ 1991 సెప్టెంబర్ 7న వాజేడు గ్రామంలో గ్రూప్ 2 వార్డెన్ గా ఉద్యోగ నియామకం జరిగింది ఉద్యోగ ప్రస్థానంలో అనేక పదోన్నతులు పొంది డిడి సోషల్ వెల్ఫేర్ గా పదవి విరమణ చేశారు విధి నిర్వహణలో అత్యంత క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ఉత్తమ అధికారిగా పేరు తెచ్చుకున్న కస్తాల సత్యనారాయణ జిల్లా అధికారుల చేత మనన్లు పొందారు తన ఉద్యోగ జీవితంలో వివిధ హోదాలలో అధికార బాధ్యతలు స్వీకరించి నిబద్ధత గల ప్రభుత్వాధికారిగా ప్రజలతో మమేకమై తోటి ఉద్యోగస్తులతో అభిమానంతో వ్యవహరిస్తూ సోషల్ వెల్ఫేర్ శాఖను ప్రజలకు చేరువచేయుటలో కీలకపాత్ర పోషించారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించటానికి అహర్నిశలు కృషి చేశారని అభినందించారు. సంఘాన్ని విజయవంతంగా ముందుకు నడిపించారని అభినందించారు రైతు కుటుంబం నుంచి వచ్చిన సత్యనారాయణ వ్యవసాయం పట్ల కుటుంబ బంధాలకు ఎక్కువగా విలువలు ఇచ్చే వారిని అభినందించారు.

అడిషనల్ కలెక్టర్ పి శ్రీనివాసరెడ్డి మాట్లా డుతూ కస్తాల సత్యనారాయణ జిల్లా అధికారిగా విశేషమైన సేవలు అందించారని విద్యార్థులకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దటంలో ఘననీయమైన పాత్ర వహించారని భవిష్యత్తులో ఇదే సేవా గుణాన్ని కొనసాగించాలని చెప్పారు. ఈ కార్యక్రమాన్నిదేశించి కస్తాల సత్యనారాయణ మాట్లాడుతూ విధి నిర్వహణలో తమకు సహకరించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి అడిషనల్ కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజకి షెడ్యూల్ క్యాస్ట్ జిల్లా కార్యాలయ సిబ్బందికి వసతి గృహ సంక్షేమ అధికారులకు తమ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. తన ఉద్యోగ విధి నిర్వహణలో తన కుటుంబ సభ్యుల యొక్క సహకారం మరువలేనిదని అర్ధాంగి వసంతని తమ కుమారులను కోడళ్లను తమ అన్న వదినలను బావ కొండబాల కోటేశ్వరరావు సహకారం వారి బావమరిది సహకారం ఎప్పటికీ గుర్తుంచుకుం టానని కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో టీజీవో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సంఘం వెంకట పుల్లయ్య మహేష్ టీఎన్జీవో ఖమ్మం జిల్లా కార్యదర్శి కొనిదేన శ్రీనివాసరావు రాష్ట్ర బాధ్యులు జయపాల్ అసోసి యేట్ ప్రెసిడెంట్ దుర్గాప్రసాద్ కస్తాల వెంకటేశ్వరరావు టీజీవో జిల్లా ట్రెజరర్ కొండపల్లి శేషు ప్రసాద్ టీజీవో అసోసియేట్ ప్రెసిడెంట్ వాసిరెడ్డి శ్రీనివాస్ టి సి ఓ హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయకుమార్ టీజీవో అసోసియేటర్ ప్రెసిడెంట్ భానోతు దస్రు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు అమర్నేని రామారావు ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధిపతి రవిబాబు బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ గుడికందుల జ్యోతి ట్రైబల్ వెల్ఫేర్ జిల్లా ఆఫీసర్ విజయలక్ష్మి సిపిఓ శ్రీనివాసరావు జిల్లా ఖజానా ఉపసంచాలకులు వెంటపల్లి సత్యనారాయణ డిఎం సివిల్ సప్లై అధికారిని శ్రీలత జిల్లా కనపర్తి వెంకటేశ్వర్లు మైనార్టీ డిపార్ట్మెంట్ ఆర్సిఓ అరుణ కుమారి కలెక్టరేట్ ఏవో కారుమంచి శ్రీనివాసరావు రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి టిజిఓ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి జి ఉషాశ్రీ కార్యదర్శి పి సుధారాణి రాష్ట్ర పంచాయతీరాజ్ మినిస్ట్రీయల్ సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు వెంకటపతి రాజు ప్రస్తుత జిల్లా అధ్యక్షులు రాజేష్ తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బిక్కు నాయక్ డ్రైవర్ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు హెచ్ఎం అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వీరస్వామి పి ఆర్ టి ఓ జిల్లా అధ్యక్షులు కట్ట శేఖర్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి వెంగళరావు తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సుబ్బయ్య స్టేట్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పుల్లయ్య ఆల్ పెన్షనర్ యూనియన్ జిల్లా బాధ్యులు యుగంధర్ పి ఆర్ టి యు పెన్షనర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మధు వైవి జి జి ఎల్ ఏ జిల్లా అధ్యక్షురాలు ప్రమీల రాణి కార్యదర్శి నాగేశ్వరరావు రాష్ట్ర అధ్యక్షులు నయం పాషా జిల్లా బాధ్యతలు గణేష్ శంకర్ తెలంగాణ జూనియర్ లెక్చరర్ లెక్చరర్స్ అసోసియేషన్-711 మోదుగు వెంకటేశ్వర్లు జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ 475 జిల్లా కృష్ణార్జునరావ్ జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెల రవీంద్ర ప్రసాద్ డి ఎల్ పి ఓ రాంబాబు సూరంపల్లి రాంబాబు రమేష్ డాక్టర్ హరీష్ మంజుల శారద అరుణకుమారి బాలాజీ వెంకటేశ్వర్లు శ్రీనివాసరావు తాజుద్దీన్ నాగేంద్ర కుమారి, వెక్కిరాల శ్రీనివాస్ నెల్లూరీ నాగేశ్వరరావు కంభం తిరుపతిరావు,విజయ కోమలి వెంకటరెడ్డి అస్లాం రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో గెజిటెడ్ అధికారులు నాన్ గెజిటెడ్ అధికారులు హాస్టల్ వెల్ఫేర్ సిబ్బంది విద్యార్థి సంఘ

నాయకులు మీడియా మిత్రులు కుటుంబ సభ్యులు అభిమానులు

తదితరులు పాల్గొన్నారు

## అస్మత్ పాషాను పరామర్శించిన కాంగ్రెస్ నేతలు



**మొయినాబాద్, అక్షిత న్యూస్ :** హైదరాబాద్ లోని జర్మన్టెన్ హాస్పిటల్ లో రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న షాబాద్ మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అస్మత్ పాషాను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్యులకు త్వరగా కోలుకునేలా వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు నాగర్ కుంట రవీందర్ రెడ్డి, మాధవ రెడ్డి పాల్గొన్నారు.

## అమ్మోరు తోట కాలనీలో అన్నదాన కార్యక్రమం

### గుండె ప్రసన్న రాఘవేందర్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహణ

### ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు

### భగవంతుని ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలి



**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :** ప్రజలందరూ దైవ సన్మార్గంలో నడిచినట్లయితే శాంతి ముక్తి మార్గం లభిస్తుందని గుండె ప్రసన్న రాఘవేందర్ అన్నారు. యాచారం మండలం నందివనపర్తి గ్రామం అమ్మోరు తోట కాలనీ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలుగా కాలనీలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు చాలా ఘనంగా నిర్వహిస్తుంటారు. నవరాత్రుల ఉత్సవాల భాగంగా ప్రతిష్టించిన గణనాథుడి మండపం వద్ద గుండె ప్రసన్న రాఘవేందర్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం అన్నదానం చేశారు. గుండె ప్రసన్న రాఘవేందర్ అన్నదాన కార్యక్రమం పూజా కార్యక్రమానికి హాజరైన మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, మూడేడ్ల వెంకటరెడ్డికి శాలుతో కాలనీ వాసులు సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాలలో అన్నదానం గొప్పదని తెలిపారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని అదేవిధంగా ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో సంతోషంగా పండుగ జరుపుకోవాలని పేర్కొన్నారు. యువత కూడా ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకో వడం సంతోషంగా ఉందన్నారు. కులమతాలకతీ తంగా వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతో పాటు సేవా దృక్పథం అలవడుతుందని, గ్రామాలలో స్నేహ పూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో జరుపుకుంటూ లోక కళ్యాణార్థం, క్షేమం కోసం పూజలు, అన్నదానాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నెర్ర శ్రీశైలం,షాహిద్, భూపతి రామకృష్ణ, పెరుమల్ల విక్రమ్, వంశీ,శెట్టిమళ్ళ శ్రీకాంత్,శ్రీనాథ్,పంబాల మధుకర్,శివాజీ,తెలగమళ్ళ రాజేందర్,ప్రశాంత్, కర్ణాకర్, శివ,అఖిల్(మిట్టు), గుండె మధు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## బీహార్లో కాంగ్రెస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

### బిజెపి రాష్ట్ర నాయకురాలు నేను సులోచన

**కోదాడ అక్షిత ప్రతినిధి** ప్రధాన మంత్రి నరేంద్ర మోడి తల్లి గురించి బీహార్ లో కాంగ్రెస్ నాయకులు చేసిన అనుచితమైన వ్యాఖ్యలు అవమాన కారమైన పదాలను తీవ్రంగా ఖండిస్తు న్నామని బిజెపి రాష్ట్ర నాయకురాలు నూనె సులోచన అన్నారు రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు పిలుపు మేరకు అదేవిధంగా రాష్ట్ర మహిళ అధ్యక్షులు శిల్పా రెడ్డి నాయకత్వంలో ఈ రోజు నిరసన



కార్యక్రమం నిర్వహిస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం ముందుగా నే నిరసన కార్యక్రమాలు నిర్వహించ కుండా బిజెపి రాష్ట్ర నాయకురాలు నూనె సులోచన బి జె ఎంఎం నాయకురాలు యం.దేవి డి .లక్ష్మీబీ ఎస్. ఆర్.కృష్ణవేణి లను ముందస్తుగా అరెస్ట్ చేయడం దుర్మార్గమని వారన్నారు ముందస్తు అరెస్టుకు నిరసనగా నూనె సులోచన మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణ పాఠం తప్పదని ఆమె అన్నారు

# యాద్గారుపల్లిలో గణేష్‌కు పూజలు

### పట్టణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం, తలకొప్పుల



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ మండలం యాద్గారుపల్లి గ్రామంలో పలు వినాయక చవితి మండపాల గణేష్ ను ఆదివారం దర్శించుకొని పూజా కార్యక్రమంలో మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాయం ఉపేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా భక్తి శ్రద్ధలతో పండుగ గ్రామంలో జరుపుకోవటం చాలా ఆనందంగా ఉందని వినాయకుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరు బాగుండాలన్నారు. కార్యక్రమంలో, యూత్ ఐకాన్ చెరుకూరి కోటేశ్వర రావు , మాజీ ఎంపీటీసీ అప్పన్నబోయిన వెంకటమ్మ వెంకటయ్య గారు ,గార్లపాటి రమేష్ రెడ్డి, దేవరకొండ నాగయ్య ఆర్మీ, మాజీ వార్డు మెంబర్ ఇరగదిండ్ల యాదగిరి , దేవరకొండ చంద్రమౌళి , జిట్టబోయిన వెంకన్న, గ్రామ కార్యకర్తలు కుంచం బక్కయ్య , సలికంటి నరేష్, చిమట ఆంజనేయులు , ఎడ్ల సురేష్ , కారంపూడి రవి, బంటు రామచంద్రూ ,పొదిల బలరామ్ , కొండేటి సోమరాజు, వస్కుల గోపి, వస్కుల శేఖర్ , వస్కుల నాగేష్ , ఏడుకొండలు , పోతుగంటి శ్రీకాంత్, ఇరగదిండ్ల రవి పాల్గొన్నారు.

## అన్ని దానాల కంటే అన్నదానం గొప్పది



**కోదాడ అక్షిత ప్రతినిధి** అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని గోపిరెడ్డి నగర్ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు అన్నారు. పట్టణంలోని స్థానిక గోపిరెడ్డి నగర్ లో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద వినాయక కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహా అన్నదాన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోదాడ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, ఎర్రవరం బాల ఉగ్ర నరసింహ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ నల్లజాల జగన్నాథం, మాజీ వార్డ్ కౌన్సిలర్ కోలా లక్ష్మీ ప్రసన్న కోటిరెడ్డి లు పాల్గొని దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ సభ్యులతో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ వినాయక మండపాల వద్ద అన్నదానం చేయడం పుణ్య కార్యమని ఇలాంటి అన్నదాన కార్యక్రమాలలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అన్నదాన వితరణ స్వీకరించి భగవంతుని ప్రేమకు, కృపకు పాత్రులు కావాలని తెలిపారు. అన్నదాన కార్యక్రమానికి పెద్ద ఎత్తున దాతలు ముందుకు వచ్చి కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ వినాయక నవరాత్రులు ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనకు తావు లేకుండా జరుపుకోవాలని అన్నారు. అనంతరం ముఖ్య అతిథులను కమిటీ సభ్యులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు రెడ్డి మల్ల వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు రావెళ్ళ కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి బాడిషా రామారావు కమిటీ సభ్యులు ఎర్రసాని మహేష్ రెడ్డి, పెదిరెడ్డి రవీందర్ రెడ్డి, అంబురి వెంకటరెడ్డి, వాచేపల్లి వెంకటేశ్వరరెడ్డి ,గడ్డం వెంకటరెడ్డి, గాయం బ్రహ్మానందరెడ్డి ,పింగళి వెంకటేశ్వర్ రెడ్డి, ఎర్రసాని వెంకటరెడ్డి నాగేశ్వరరావు చిట్టూరి శ్రీనివాసరావు పరిపూర్ణచారి, ,మహిళా భక్తులు, భక్తులు, పెద్ద ఎత్తన పాల్గొన్నారు

# తప్పుల తడకగా ఓపి రిజిస్టర్

### మెడికల్ ఆఫీసర్ విధులకు డుమ్మా ?

### స్టాఫ్ నర్స్ పై కలెక్టర్ ఆగ్రహం



**చేర్యాల/మద్దూరు, అక్షిత న్యూస్ :** పేదలకు మెరుగైన వైద్య సేవలందించే వైద్య సిబ్బంది ఓపి రిజిస్టర్ తప్పుల తడకగా ఉంది. విధులకు డుమ్మా లు కొడుతూ రిజిస్టర్లలో యదేచ్ఛగా సంతకాలు చేస్తు చేస్తుంద్రు. నువ్వు ఒక రోజు నేనొక రోజంటూ విధులు నిర్వర్తిస్తూ పట్టణాల్లో స్వంత క్లినిక్, ఆసుపత్రుల్లో వైద్య సేవలు అందిస్తూ రెండు చేతులా సంపాదించే పరిస్థితి. కలెక్టర్ కె. హైమావతి ఆకస్మిక తనిఖీతో గుట్టు రట్టయింది. తనిఖీ సమయంలో విధి నిర్వహణలో ఉన్న స్టాఫ్ నర్స్ పై కలెక్టర్ మండిపడ్డారు. మండలంలోని లద్నూరు గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించి ఆదివారం రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్టాఫ్ నర్సు సవిత, అటెండర్ మాత్రమే విధుల్లో ఉన్నారు. మెడికల్ ఆఫీసర్లు మహేందర్, అర్జున్ రాజు, అప్తమాలజిస్ట్ భాస్కర్ రెడ్డిల ఓపి రిజిస్టర్ ను తనిఖీ చేశారు. ఓపి రిజిస్టర్ తేదీలు వారిగా లేనందున ఫార్మసీ రిజిస్టర్, మెడికల్ ఆఫీసర్ ఓపి రిజిస్టర్ మ్యాచ్ కావట్లేదని అసలు డాక్టర్ లు క్రమం తప్పకుండా విధులకు వస్తున్నారా లేదా ?..అని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మెడికల్ ఆఫీసర్ రాసే ఓపి రిజిస్టర్ ఎవ్వరికీ అర్థం కాకుండా రాస్తే ఏం ఉద్యోగం చేస్తున్నట్లు?..డిఎం అండ్ ఎచ్ఓకీ రిజిస్టర్ లు చూపించి కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రోగులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి లోనే వైద్యం చేయించుకోవాలని సూచించారు. పిఎచ్ సి మేజర్ మైనర్ రిపేర్లు పనులను పరిశీలించారు.

స్లాబ్ పైన నీరు నిల్వ లేకుండా చెయ్యాలని ప్లంబింగ్ ఇతరత్ర పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఎక్కువకాలం ఉండాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. అనంతరం మద్దూరుమండల ఏంపిడిఓ కార్యాలయం లో మండలం లోను మరియు గ్రామాల్లో పబ్లిష్ చేసిన ఓటరు జాబితా

పైన అభ్యంతరాలు స్వీకరణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఇప్పటి వరకు 40 కి పైగా

అభ్యంతరాలు వచ్చాయని వాటిని తెలంగాణ స్టేట్ ఎలక్షన్ కమిషన్ పోర్టల్ లో అప్లోడ్ చేసే విధానాన్ని పరిశీలించారు.

# బీసీ సంక్షేమ సంఘం మండల కమిటీల నియామకం



**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండల కేంద్రంలో మండల ఇంచార్జీ చెన్నూరి రవి, మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ ల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ హాజరై నూతన కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని వరంగల్ జిల్లాలో మండలాల వారీగా నూతన కమిటీల నియామకంలో భాగంగా నర్సంపేట నియోజకవర్గం లోని చెన్నారావుపేట మండల కమిటీని ఎన్నుకుకోవడం జరిగిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా కూడా అన్ని మండలాల్లో బీసీల బలోపేతం కోసం ఉత్సాహంగా పని చేసే వారికి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు.

జిల్లా ఉపాధ్యక్షుడిగా చెన్నూరి రవి, జిల్లా కార్యదర్శిగా కౌడగాని రాజీరు, నర్సంపేట డివిజన్ యూత్ అధ్యక్షునిగా చెట్టబోయిన రఘు లతో పాటు చెన్నారావుపేట మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల నూతన అధ్యక్షుడిగా బర్ల యాకయ్య, ఉపాధ్యక్షులుగా పులి రమేష్, ముత్యం చేరాలు, ప్రధాన కార్యదర్శిగా చామంతుల రమేష్, కార్యదర్శిగా గొర్రె నవీన్, మండల కార్మిక సంఘం అధ్యక్షునిగా బండి వెంకటేశ్వర్లు, మండల యూత్ అధ్యక్షునిగా బోనగిరి శరత్, ఉపాధ్యక్షుడిగా ఎగితి రాము, ప్రధాన కార్యదర్శి గా దాసరి రాము లను ఎన్నుకుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సంగెం రమేష్, బీసీ జిల్లా నాయకులు మరుపల వీరస్వామి, చెన్నారావుపేట గ్రామ మహిళా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముంజ లక్ష్మి, కారుపోతు శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సలిసివే వరల్డ్ బుక్ ఆఫ్ అటెంప్ట్ 2025 అవార్డు అందుకున్న కొర్ర కిషన్ నాయక్




**దేవరకొండ / అక్షిత ప్రతినిధి :** సమాజంలో సమాచార హక్కు చట్టంపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం మరింత పెరిగిందని సమాచార హక్కు చట్టం రక్షణ సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ అన్నారు.హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కళాభవన్లో విఘ్నేశ్వర ఆర్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ఎక్సలిసివే వరల్డ్ బుక్ ఆఫ్ అటెంప్ట్ -2025 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైదరాబాద్ అడిషనల్ డీసీపీ తేజావత్ రామదాసు సినీ హీరోలు సినీ ప్రముఖులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా నల్లగొండ జిల్లా డిండి మండలం కొత్త తండా కు చెందిన సమాచార హక్కు చట్టం రక్షణ సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ చేసిన సేవలను గుర్తించి బ్రహ్మాండ సినిమా హీరో చేతుల మీదుగా ఎక్సలిసివే వరల్డ్ బుక్ ఆఫ్ అటెంప్ట్ -2025 అవార్డును అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్.టి.ఐ సమాచార హక్కు చట్టం పై ప్రజలలో అవగాహన కల్పిస్తూ ప్రజల కోసమే రూపొందించబడిన ఆర్టిఐ పై ప్రజలలో మరింత మేలుకొలుపును పెంపొందించే దిశగా ముందుకు వెళుతున్న క్రమంలో ఇలాంటి అవార్డు ను అందించడం శుభ తరుణమని అన్నారు.అవార్డు అందుకోవడంతో పాటు మరింత బాధ్యత పెరిగిందని ప్రజలు ప్రభుత్వం రూపొందించిన చట్టాలను వినియోగించుకోవాలని ప్రతి ఒక్కరికి చట్టంలో ప్రశ్నించే అధికారం ఉందని ప్రజలు ప్రభుత్వ అధికారులు పనితీరులోనీ ప్రజల స్వంతమైన చట్టపరమైన అంశాలను ప్రజలు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.రానున్న రోజులలో సమాచార హక్కు చట్టంపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజలలో అవగాహన కొరకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయబోతున్నామని ప్రజలు సమాజం పట్ల బాధ్యత కలిగిన యువకులు ముందుకు రావాలని ఆయన తెలిపారు.